ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
గుంటూరు

fb.com/vaartha Digital

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

29-8-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 208 పేజీలు: 12 వెల: 6.50

నోబెల్ కోసం ట్రంప్ స్వయంగా లాబీయింగ్!
కీవ్‌పై 598 డ్రోన్లతో విరుచుకుపడ్డ రష్యా 9



## రాష్ట్రానికి 10,350 మె.ట యూరియా దిగుమతి

### రైతాంగానికి శుభవార్త తెలిపిన మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ, ఆగస్ట్ 28, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర రైతాంగానికి వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మరోక శుభవార్త తెలిపారు. రాష్ట్రానికి 10,350 మెట్రిక్ టన్నుల యూరియా గంగవరం పోర్టుకు చేరుకుంటున్నదని మంత్రి అచ్చెన్న తెలిపారు. యూరియా సరఫరా విషయంపై కేంద్ర వ్యవసాయ ఎరువుల రసాయనిక మంత్రితో మాట్లాడటంతో యుద్ధప్రతిపాదికన రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థనకు సత్వరమే సానుకూలంగా స్పందించి రాబోయే సెప్టెంబర్ నెల 6 వ తేదీనాడు రావలసిన యూరియా సరుకును వారం ముందుగానే రాష్ట్రానికి సరఫరా చేసినందుకు కేంద్రానికి మంత్రి అచ్చెన్న ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో త్వరితగతిన యూరియా రాష్ట్రానికి చేరుకుంటుందని అన్నారు. ఇండియన్ పొటాష్ లిమిటెడ్ (ఐపియల్) కంపెనీ ద్వారా ఈ ఎరువులను గంగవరం పోర్టులో దిగుమతి చేసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో వివిధప్రాంతాల్లోని వ్యవసాయ పంటల సాగుపరిస్థితి, వాటిదశలను బట్టి యూరియా అవసరాలను శాస్త్రీయంగా బేరీజు చేసుకుంటూ, ప్రణాళిక బద్ధంగా అత్యంత అవసరం ఉన్న ప్రాంతాలకు, తక్షణ పంట అవసరాలకు అనుగుణంగా మాత్రమే ,వ్యవసాయ అధికారుల పూర్తి పర్యవేక్షణలో రైతులకు యూరియాను సరఫరా చేయాలని వ్యవసాయ శాఖ కమీషనర్ డిల్లీ రావుకు మంత్రి ఆదేశించారు. సెప్టెంబర్‌నెల మొదటి వారంలో కాకినాడ పోర్ట్‌కు సుమారు మరొక 25000 మెట్రిక్ టన్నుల యూరియాకు తక్కువ కాకుండా సరఫరాకు కేంద్రం హామీ ఇచ్చిందని మంత్రి తెలిపారు. రైతులు యూరియా సరఫరా విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఈ ఖరీఫ్ సీజన్‌కి యూరియా పుష్కలంగా లభిస్తుందని హామీ ఇచ్చారు, రైతులు వారి పంట తక్షణ అవసరాలకు మాత్రమే యూరియాను కొనుగోలు చేయాలని, వచ్చే రబీ సీజన్‌కు ముందుస్తు కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని రైతులను మంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర >>2



గురువారం ఎన్టీఆర్ జిల్లాలోని కాసరబాద్ రోడ్డులో క్యాజ్‌వేపై ప్రవహిస్తున్న నల్లవాగు

# తెరిపిలేని జడివాన

### ప్రకాశం బ్యారేజ్ వద్ద కొనసాగుతున్న వరద ఉధృతి, మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

### పలు ప్రాంతాలకు రాకపోకలు బంద్


### వణికిపోతున్న మన్యం, కోనసీమ జిల్లాలు

### విరిగిపడుతున్న కొండ చరియలతో జనం బెంబేలు

**విజయవాడ,ఆగస్టు28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో గత రెండురోజులుగా మోస్తారు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఉమ్మడి కృష్ణా జిల్లాలో బుధవారం తెల్లవారుజాము నుంచి భారీ వర్షం కురిసింది. దీంతో పలు చోట్ల పంట పొలాల్లో నీరు నిలిచి ఉంది. గురువారం ఉదయం వరకు పలు ప్రాంతాల్లో వానలు కురిసాయి. దీంతో ఎన్టీఆర్ జిల్లాలో కృష్ణకు ఉప నదులైన మున్నేరు. పాలేరు, కీసర పొంగి ప్రవాహిసిస్తున్నాయి. >>2



గురువారం ప్రకాశం బ్యారేజ్ వద్ద వరద ఉధృతి దృశ్యం



## ట్రంప్ సుంకాలకు భారత్ కౌంటర్

### అమెరికా తిరోగమన విధానాలపై 40 దేశాల్లో ప్రచారం

### ఎగుమతులు పెంచేందుకు ప్రత్యేక చర్యలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన 50 శాతం సుంకాలు నిన్నటి నుంచి అమల్లోకి వచ్చిన వేళ భారత్ కౌంటర్ ప్రణాళికలు రూపొందిస్తోంది. ఈ అదనపు టారిఫ్‌లు, జరిమానాలతో తక్షణం ప్రభావితమయ్యే రంగాలను రక్షించుకునేందుకు మోదీ సర్కార్ చర్యలు చేపట్టింది. ఇప్పటికే జీఎస్టీలోస ంస్కరణలు తెచ్చి పన్నుల రంగాన్ని కొంతమేర సరళీకృతంచేసి కేవలం రెండు శ్లాబులు మాత్రమే అమలులోకి తెస్తోంది. అలాగే భారత్ జౌళి వస్తువులు, దుస్తులు, జెమ్స్, ఆభరణాలు వంటి ఎగుమతులపై 40 దేశాల్లో ప్రత్యేక ప్రోగ్రామ్‌లు నిర్వహించ బోతున్నట్టు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఇంగ్లాండ్, రష్యా, బెల్జియం, >>2



గురువారం జమ్మూలో భారీ వర్షాలకు తావి వంతెన సమీపంలో కొట్టుకుపోయిన రోడ్డు

## కరిగిపోతున్న ఉత్తరాది

### హిమాచల్, జమ్మూకాశ్మీర్, ఉత్తరాఖండ్, యుపి రాష్ట్రాల్లో వరద విలయం

**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** ఉత్తరభారతదేశాన్ని వరదలు వర్షాలు వణికించేస్తున్నాయి. జమ్ముకాశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలకు ఈ వరదల భయం మరింతగా ఉంది. కొండచరియలు విరిగిపడుతుండటంతో ఎక్కడికక్కడ ట్రాఫిక్ నిలిచిపోతుండటంతోపాటు పురాతన ఇళ్లకూలి నివాసితులు కూడా చనిపోతున్నారు. రావి, బియాస్ నదులు భీకరరూపకం చూపిస్తున్నాయి. నిర్దేశిత నీటిమట్టాలను అధిగమించి మరీ ప్రవహిస్తుండటంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. మ్ముకాశ్మీర్‌లోని వైష్ణో దేవియాత్ర మార్గంలో >>2

# అర్హులందరికి ఫ్యామిలీ కార్డులు

### త్వరలో జనాభా విధానం, స్కీంల రీడిజైన్

### కుటుంబాల సంక్షేమమే ప్రధాన లక్ష్యం

### ఆధార్ కార్డు తరహాలో ఫ్యామిలీ కార్డు వినియోగం: సిఎం చంద్రబాబు



గురువారం సమీక్షలో సిఎం చంద్రబాబు

**విజయవాడ, ఆగస్టు 28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రతీ కుటుంబ సంక్షేమం, కనీస అవసరాలు తెలుసుకునేలా క్షేత్రస్థాయిలో సమాచార వ్యవస్థను పటిష్ట పరచాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో ఫ్యామ్లీ బెనిఫిట్ మానిటరింగ్ వ్యవస్థపై సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.." రాష్ట్రంలో అన్ని సంక్షేమ పథకాలను సంతృప్తి స్థాయిలో అందించాలి. అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించాలి. ప్రతి కుటుంబానికి ఒక ఫ్యామిలీ స్కోరు కేటాయించాలి. ఆయా కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోన్న ప్రయోజనాలపై పారదర్శకంగా ఉండాలి. దీని కోసం ఫ్యామిలీ కార్డును తీసుకురండి. ప్రతి కుటుంబానికి ఆ ఫ్యామిలీ కార్డు అందించాలి. ప్రభుత్వ పథకాలను ఆ ఫ్యామిలీ కార్డులో పొందుపర్చడంతో పాటు..పూర్తివివరాలు ఆ కార్డులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. అంతేకాకుండా... కుటుంబంలో ఎంత మంది ఉంటే.. వారందరికీ ఆ కార్డును ఇస్తే.. ఆధార్ కార్డు తరహాలో వారి అవసరాలకు ఉపయోగించుకుంటారు. ఆ కుటుంబాలను ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయాలి." అని సీఎం సూచించారు. క్షేత్ర స్థాయిలో వివిధ అంశాలకు సంబంధించిన సమాచారం ప్రభుత్వం వద్ద పూర్తి స్థాయిలో ఉండాలి. ప్రతి శాఖకు సంబంధించిన సమాచారాన్ని క్రోడీకరించుకోవాలి.. వాటిని అనుసంధానం చేసుకోవాలి. అప్పుడే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలం. పదే పదే డేటా గురించి, డేటా అనుసంధానం గురించి మాట్లాడ్డానికి బలమైన కారణం ఉంది. క్షేత్ర స్థాయికి సంబంధించిన పక్కా సమాచారం ప్రభుత్వం వద్ద ఉంటే.. దానికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవచ్చు. ఇప్పుడు సోషల్ రీఇంజినీరింగ్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది. బీసీ, ఎస్సీల్లో ఉన్న కొన్ని కులాలు చాలా వెనుకబడి ఉన్నాయి. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వారికి లబ్ది అందడం లేదు. ఓసీల్లో కూడా ఇంకా ఆర్థికంగా వెనుకబడి వారున్నారు. వారి అవసరాలను గుర్తించాలి. అలాంటి వారిని గుర్తించాలన్నా... వారి వెనుకబాటుతనాన్ని రూపుమాపాలన్నా.. సమాచారం అవసరం. రాజకీయంగా పార్టీ యంత్రాంగం నుంచి నేను చేయాల్సింది చేస్తున్నాను. వారిని ఆర్థికంగా, సామాజికంగా ఆదుకోవాలంటే ప్రభుత్వ యంత్రాంగం సమర్థవంతంగా పని చేయాలి. దాని కోసమే సమాచారాన్ని అనుసంధానించే అంశం మీద ఫోకస్ పెట్టాలని చెబుతున్నాను." అని చంద్రబాబు వెల్లడించారు.

ప్రజలే ఆస్తి. వారి ద్వారానే రాష్ట్రాభివృద్ధి, దేశాభివృద్ధి. జనాభా పెరిగితే... సంపద పెరిగే రోజులు వచ్చాయి. ఇది కొనసాగాలంటే.. చక్కటి కుటుంబ వ్యవస్థ ఉండాలి. కలిసి ఉంటే కలదు సుఖం అనే మన సంస్కృతిని మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. కానీ ప్రభుత్వ పథకాల కోసం కుటుంబాలు విడిపోయే పరిస్థితి కొన్ని చోట్ల కనిపిస్తోంది. అలా జరగడం బాధాకరం. ప్రతి కుటుంబ సంతోషాన్ని కోరుకుంటున్న ప్రభుత్వమిది. పథకాల కోసం కుటుంబాలు విచ్ఛిన్నమయ్యే పరిస్థితిని తప్పించాలని భావిస్తున్నాం. ఉమ్మడి కుటుంబాలు ఉంటే.. పథకాలు రావనే ఆందోళన లేకుండా ఉండేందుకు అవసరమైతే ప్రభుత్వ సంక్షేమ పథకాలను రీడిజైన్ చేస్తాం. లబ్దిదారులకు మరింత మేలు చేకూర్చ డంతో పాటు.. కుటుంబాలు విడిపోకుండా చూస్తాం." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీఎస్ విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు రూ.4.9 కోట్ల ప్రోత్సాహకాలు

**విజయవాడ,ఆగస్టు28,ప్రభాతవార్తప్రతినిధి:** గత వైసీపీ ప్రభుత్వం బకాయిలు పెట్టిన రూ. 4.9కోట్ల క్రీడాప్రోత్సాహకాలను కూటమి ప్రభుత్వం విడుదల చేసి ఏపీలోని క్రీడాకారులకు తీపికబురు చెప్పిందని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జాతీయ క్రీడాదినోత్సవం సందర్భంగా రూ.4కోట్ల 9లక్షల 2వేలు బకాయిలను విడుదల చేయడం సంతోషదాయకమని పేర్కొన్నారు. దీనివల్ల ఏపీలో 43మంది అంతర్జాతీయ క్రీడాకారులకు లబ్ధి చేకూరిందని, తద్వారా వారు క్రీడల్లో మరింత రాణిచ్చేందుకు ఈ ప్రోత్సాహకాలు ఉపయోగపడతాయని వివరించారు. క్రీడలు, క్రీడాకారుల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకుందని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా క్రీడాకారులందరూ సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాప్రోత్సాహకాలు విడుదల చేసిన సీఎం >>2



సచివాలయంలో గురువారం జరిగిన పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

## రూ.53,922 కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపిబి ఆమోదం

### ఏరోస్పేస్, ఐటి, ఇంధనం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో భారీ పెట్టుబడులు: సిఎం చంద్రబాబు

### 83,437 మందికి ఉద్యోగావకాశాలు

### నవంబరు 15లోగా ఎంఎస్ఎంఇ పార్కుల ఏర్పాటు

**విజయవాడ, ఆగస్టు 28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పెట్టుబడులు పెడుతున్న పారిశ్రామిక ప్రాజెక్టులు ఫాస్ట్‌ట్రాక్‌లో పూర్తి కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. స్పీడ్‌ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంలో త్వరగా అనుమతులిస్తున్నామన్నారు. అదే తరహాలో ప్రాజెక్టుల గ్రౌండింగ్ కూడా అంతే వేగంగా జరిగేలా చూడాలని సీఎం ఆదేశించారు. సచివాలయంలో గురువారం సీఎం అధ్యక్షతన 10వ పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశమైంది. రూ. 53922 కోట్ల మేర పెట్టుబడులు పెట్టే 30 ప్రాజెక్టులకు సీఎం ఆధ్వర్యంలోని ఎస్ఐపీబీ ఆమోదించింది. ఈ ప్రాజెక్టుల ద్వారా 83,437 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో ఏర్పాటు అవుతున్న ప్రాజెక్టుల పురోగతిపై ఇక నుంచి ప్రతీ నెలా సమీక్షస్తానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుల్లో స్థితిగతులపై క్షేత్రస్థాయిలో మంత్రులు కూడా పరిశీలించాలని సీఎం స్పష్టం చేశారు. ఇప్పటి వరకూ అనుమతులిచ్చిన ప్రాజెక్టుల వివరాలను, ఉత్పత్తి ప్రారంభించేందుకు ఎంత సమయం పట్టిందన్న అంశాలను విశ్లేషించాలని సీఎం సూచించారు. ఏ ప్రాజెక్టు అయినా ఆలస్యం అవుతుంటే సంబంధిత సంస్థల ప్రతినిధులతో మాట్లాడి పనులు వేగంగా పూర్తి చేసేలా చూడాలన్నారు. రాష్ట్రంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని అమలు చేస్తున్నామని.. అధికారులు కూడా అదే వేగంతో పనిచేయాలని సూచించారు. మహీంద్రా ఈవీ వాహనాల ఉత్పత్తి ప్లాంట్‌ను ఏపీలో ఏర్పాటు చేసేలా తానే స్వయంగా సంప్రదిస్తున్నానని.. >>2

## రూ.1,129 కోట్లతో విలేజ్ హెల్త్ క్లినిక్‌లు



### యేడాదిలోగా భవన నిర్మాణం.. కేంద్రం నుంచి 80 % మేర సాయం

### శ్రీకాకుళం జిల్లాలో అత్యధికంగా 284 భవనాలు: మంత్రి సత్యకుమార్

**విజయవాడ,ఆగస్టు28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రజారోగ్యానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుంది. ఈ క్రమంలో 4,472 గ్రామాల్లో విలేజ్ హెల్త్ క్లినిక్ లకు భారీ వ్యయంతో సొంత భవనాల్ని నిర్మించాలని నిర్ణయించింది. ఈ నిర్మాణాల కోసం రూ.1129 కోట్లు వ్యయం చేయనుంది. 26 జిల్లాల్లో 10, 032 విలేజ్ హెల్త్ క్లినిక్ లు వైద్య సేవల్ని అందిస్తున్నాయి. వీటిలో 1,086 విలేజ్ హెల్త్ క్లినిక్ లు( ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లు) ప్రభుత్వ భవనాల్లో ఉన్నాయి. మిగిలిన వాటిలో ఎక్కువ భాగం అద్దె భవనాల్లో నడుస్తున్నందున ప్రజలకు వైద్య సేవలందించే క్రమంలో పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయి పరిస్థితులపై ఉన్నతస్థాయి అధికారులతో సమీక్షించిన వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ రూ.1129 కోట్ల వ్యయంతో 4,472 గ్రామాల్లో హెల్త్ క్లినిక్ లకు సొంత భవనాలు నిర్మించడానికి ఆమోదం తెలిపారు. ఇందులో భాగంగా గత ప్రభుత్వం నిర్మాణ పనుల్ని చేపట్టి నిధుల విడుదలలో ఆలస్యం కారణంగా అసంపూర్తిగా మిగిలిపోయిన 2,309 భవనాల నిర్మాణాలను పూర్తి చేస్తారు. దీంతో పాటు మరో 2,163 నూతన భవన నిర్మాణ పనుల్ని పిఎంఅభిం(696 భవనాలు), 15వ ఆర్థిక సంఘం నిధులతో(1467 భవనాలు) చేపడతారు. హెల్త్ క్లినిక్ లకు సొంత భవనాల ప్రాధాన్యత దృష్ట్యా ఈ నిర్మాణ పనుల్ని ఏడాదిలోపు పూర్తి చేయాలని, ఈమేరకు నిర్మాణ పనుల్ని చేపట్టనున్న పంచాయితీరాజ్ శాఖతో నిరంతరం సమన్వయం చేసుకోవాలని మంత్రి సూచించారు. మొత్తం 8,946 విలేజ్ హెల్త్ క్లినిక్ లకు సొంత భవనాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా గత ప్రభుత్వం 3,105 భవనాల్ని మాత్రమే నిర్మించింది. ఎన్ఆర్ ఇజియస్,ఎన్ హెచ్ఎం నిధులతో మరో 2,309 భవన నిర్మాణ పనులు ప్రారంభించి అర్థాంతరంగా నిలిపివేసింది. ఇలా చేపట్టిన >>2

## ఉల్లి రైతులకు నష్టం రానివ్వం

### -సిఎం చంద్రబాబు

**విజయవాడ ఆగస్టు 28,ప్రభాతవార్తప్రతినిధి:** ఇబ్బందుల్లో ఉన్న ఉల్లి రైతును ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. రైతుల నుంచి ఉల్లిని తక్షణమే కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. గురువారం నుంచే క్వింటాకు రూ.1200 చెల్లించి ఉల్లిని కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్ర సచివాలయంలో రైతుల నుంచి ఉల్లికొనుగోళ్లపై గురువారం >>2

### తెలుగు రాష్ట్రాల రైల్వే ఆసుపత్రుల్లో

## సిబిఐ దాడులు

### అదుపులో ఇద్దరు రైల్వే ఉద్యోగులు.. మరో వ్యక్తి

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 28,ప్రభాతవార్త:** కేంద్ర అవినీతి నిరోధక సంస్థ సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్(సిబిఐ) తెలుగు రాష్ట్రాలతో ప్రమేయం ఉన్న ముగ్గురు వ్యక్తులను అదుపులో తీసుకుని విజయవాడలోని సిబిఐ కోర్టులో హాజరు పరిచింది. విశాఖపట్నం సిబిఐ ఏసిబికి విశ్వసనీయ వర్గాల ద్వారా అందించిన సమాచారం మేరకు సిబిఐ ప్రత్యేక బృందం విజయవాడ డివిజనల్ ఆసుపత్రిలో ఆఫీస్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న హస్మత్ అలీ, దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్‌లో సీనియర్ పాసింజర్ ట్రైన్ మేనేజర్(గార్డు)గా పనిచేస్తున్న శివనాగ ప్రసాద్‌లతో పాటు మరో ప్రైవేటు వ్యక్తిని అదుపులోకి తీసుకుంది. తనను మెడికల్ డీ-క్యాటగిరైజ్ చేసేందుకు లక్ష రూపాయలు, ముందుగా కుదుర్చుకున్న ఒప్పందంప్రకారం ముందుగా రూ.90వేలు నగదు, మరో రూ.10వేలను ఫోన్‌పే ద్వారా పంపాడు. ఈ సమయంలో నింధితులతోపాటు ఇద్దరుకూడా ఆర్థోడాక్టర్ శ్రీనివాస సత్యనారాయణతో సికింద్రాబాద్‌లోని రైల్వేసెంట్రల్ ఆసుపత్రి రూం. నెం.7లో విచారించారు. మెడికల్ >>2

29-08pg2exHMNWJQE 2nd_29-08pg2exHMNWJQE.qxd 8/28/2025 11:56 PM Page 1





అమృత్‌సర్‌లో గురువారం భారీ వరదలు పోటెత్తడంతో లోతట్టు ప్రాంత ప్రజలను తరలిస్తున్న సహాయక సిబ్బంది.

## రూ.1,129 కోట్లతో
# విలేజ్ హెల్త్ క్లినిక్‌లు

>> 5,414 భవన నిర్మాణాలకు ఒక్కోదానికి రూ.8.75 లక్షలు చొప్పున కేంద్రమిచ్చే ఎన్ఆర్ ఇజియస్ నిధులను వాడారు. 201920 నాటి రేట్ల ప్రకారం ఒక్కో భవనం నిర్మాణానికి రూ.20.80 లక్షలుగా అప్పట్లో నిర్ధారించారు. ఎన్ఆర్ ఇజియస్ నిధులకు అదనంగా ఒక్కో భవన నిర్మాణానికి ఎన్‌హెచ్ఎం పథకం కింద రూ. 12.05 లక్షలను కేటాయించగా ఇందులో కేంద్రం 60 శాతం వాటాను అందించింది. అయినా నిర్మాణ పనులు ఆలస్యమయ్యాయి. గ్రామ స్థాయిలో ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించే ఉద్దేశంతో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల స్థాపనకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా మున్నెన్నడూ లేనివిధంగా ప్రతి గ్రామంలో హెల్త్ క్లినిక్‌ల నిర్మాణం ప్రారంభం చేశారు. ఈ మేరకు రాష్ట్రంలో హెల్త్ క్లినిక్ లకు సొంత భవనాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం భారీగా సాయమందించిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు.

గత ప్రభుత్వంలో చేపట్టిన నిర్మాణ పనులకు, ఇప్పుడు చేపట్టనున్న నిర్మాణ పనులకు అవసరమయ్యే మొత్తం ఖర్చులో 80 శాతాన్ని కేంద్రమే అందిస్తోందని మంత్రి తెలిపారు. హెల్త్ క్లినిక్ నిర్మాణాల కోసం ఎన్‌హెచ్ఎం మరియు పిఎంఅభిమ్ పథకాల కింద కేంద్రం 60 శాతం ఖర్చును భరిస్తుందని, దీంతోపాటు 100 శాతం గ్రాంటుగా లభించే 15వ ఆర్థిక సంఘం నిధులతో కూడా హెల్త్ క్లినిక్ నిర్మాణ పనులను చేపడుతున్నామని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వివరించారు. ఈ మేరకు ఇప్పటి వరకు చేపట్టిన నిర్మాణ పనులు, ఇప్పుడు ఆమోదించిన నిర్మాణ పనులకు మొత్తం రూ.2,254 కోట్లు ఖర్చవుతుందని, ఇందులో రూ.1,808 కోట్లు కేంద్ర సాయమని మంత్రి తెలిపారు.

దరిమిలా... రాష్ట్రంలో హెల్త్ క్లినిక్ భవన నిర్మాణ పనులకు అయ్యే మొత్తం ఖర్చులో 80 శాతం కేంద్రమే అందిస్తోందని మంత్రి విశదీకరించారు. రాష్ట్రంలో మరో 1,379 నూతన భవనాలను రూ.753 కోట్ల ఖర్చుతో నిర్మించాల్సి ఉందని, వీటిని 16వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని మంత్రి తెలిపారు. పూర్తి గ్రాంటుగా లభించే ఈ నిధులతో కలిపి రాష్ట్రంలో హెల్త్ క్లినిక్ భవనాలకు అయ్యే మొత్తం ఖర్చులో 85 శాతం కేంద్రమే ఇచ్చినట్లవుతుందని మంత్రి వివరించారు. ఈ భారీ సాయానికి ప్రధాన మంత్రి మోదీకి మంత్రి సత్యకుమార్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు. రూ.1129 కోట్ల వ్యయంతో చేపట్టనున్న భవన నిర్మాణ పనుల్లో భాగంగా శ్రీకాకుళం జిల్లాలో అత్యధికంగా 284 విలేజ్ హెల్త్ క్లినిక్ లకు సొంత భవనాలు ఏర్పడనున్నాయి. తరువాతి క్రమంలో నంద్యాల జిల్లాలో 272, ఏలూరు జిల్లాలో 263, కోనసీమ జిల్లాలో 242, కృష్ణా జిల్లాలో 240, అల్లూరి సీతారామరాజు జిల్లాలో 239, చిత్తూరు జిల్లాలో 229, బాపట్ల జిల్లాలో 211, పార్వతీపురం మన్యం జిల్లాలో 205, ప్రకాశం మరియు నెల్లూరు జిల్లాల్లో 203 చొప్పున, అనకాపల్లి జిల్లాలో 200 నూతన భవనాలు ఏర్పడతాయి. గుర్తించిన అవసరాల మేరకు...రాయలసీమలోని తిరుపతి, కర్నూలు, అన్నమయ్య, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో ఒక్కోచోట 100కి పైగా నూతన భవనాల్ని నిర్మిస్తారు.

## తెలుగు రాష్ట్రాల రైల్వే ఆసుపత్రుల్లో
# సిబిఐ దాడులు

>> డీ-క్యాటగిరైజేషన్ నిమిత్తం ఇద్దరు కూడా డాక్టర్ శ్రీనివాస సత్యనారాయణపై తీవ్ర ఒత్తిడి తెచ్చినట్లు అభిజ్ఞ వర్గాల సమాచారం. ఈ వ్యవహారానికి హస్మత్‌అలీ బావమరిది షేక్ రసూల్(ప్రైవేటు వ్యక్తి) ఇతను రైల్వేడాక్టర్లకు, రైల్వే ఉద్యోగులకు మధ్య సిక్‌నెస్, అన్‌ఫిట్, డీ-క్యాటగిరైజేషన్ వంటి లావాదేవీల వ్యాపాకాలకు మధ్యవర్తిగా వ్యవహరిస్తున్నట్లు సిబిఐ వర్గాలు తెలిపాయి.

# ఉల్లి రైతులకు నష్టం రానివ్వం

>> ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్, మార్కెటింగ్ విభాగం అధికారులు హాజరయ్యారు. ఉల్లి రైతుల పరిస్థితి, ఉల్లి ధరలు ఏ మేరకు ఉన్నాయనే అంశంపై చంద్రబాబు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు ఉల్లి పంటకు సంబంధించిన క్రయ విక్రయాలపై అంశంపై చర్చించారు. ఉల్లి పంట దెబ్బ తిన్న కారణంగా.. మహారాష్ట్ర ఉల్లి పంట ఎక్కువగా ఉన్న కారణంగా ధరల విషయంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులు తెలిపారు. వచ్చే పది రోజుల్లో 5 వేల మెట్రిక్ టన్నుల ఉల్లి పంట వచ్చే అవకాశం ఉందని సీఎంకు అధికారులు వివరించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.."ఉల్లి రైతులకు నష్టం వాటిల్లకూడదు. క్వింటా ఉల్లిని రూ. 1200 చొప్పున కొనుగోలు చేయండి. తక్షణం కొనుగోళ్లు ప్రారంభించాలి. మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ నుంచి నష్టాన్ని భరించాలి. కమ్యూనిటీ హాళ్లలో అద్దెకు తీసుకుని ఆరబెట్టాలి. ఆరబెట్టిన ఉల్లిని రైతు బజార్లకు పంపిణీ చేయాలి. ఉల్లికి రేటు వచ్చేంత వరకూ కమ్యూనిటీ హాళ్లల్లో నిల్వ చేసుకునేందుకు రైతులకు అవకాశం కల్పించాలి. రైతు నష్టపోకూడదు.. వినియోగదారుడు ఇబ్బంది పడకూడదు. అన్ని పంటల ధరల స్థిరీకరణ కోసం వేర్ హౌసింగ్ సదుపాయం కల్పించాలి." అని ముఖ్యమంత్రి అన్నారు.

**రైతు బజార్ల ఆధునీకరణకు చర్యలు**

రాష్ట్రంలోని రైతు బజార్ల సంఖ్యను పెంచేందుకు చర్యలు చేపట్టాలని సీఎం మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న రైతు బజార్ల సంఖ్యను పెంచాలని సూచించారు. వీటిని 150 నుంచి 200 వరకూ చేసేలా ప్రణాళిక చేయాలని అన్నారు. దీనిపై సీఎం మాట్లాడుతూ "రైతు బజార్లను నెక్స్ట్ లెవల్ కు తీసుకెళ్లాలి. మార్కెట్ యార్డుల్లోని 23 ఎకరాల భూమిని వినియోగించుకుని కొత్తగా ఆధునిక రైతు బజార్లను ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ చేపట్టాలి. మార్కెట్ యార్డుల్లో వేర్ హౌసింగ్, కోల్డ్ చైన్ లను కూడా ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు చేయండి. రైతులకు, వినియోగదారులకు ఉపయోగపడేలా మార్కెట్ యార్డు స్థలాలు వినియోగించాలి. ధరల నియంత్రణకు.. ద్రవ్యోల్బణం పెరగకుండా ఈ చర్యలు ఉపకరిస్తాయి." అని సీఎం అన్నారు.

## రాష్ట్రానికి 10,350 మె.ట యూరియా దిగుమతి

>> వ్యాప్తంగా ఎరువులను ఇతర రాష్ట్రాలకు, పక్కదారి మళ్ళకుండా, అధిక ధరలకు అమ్మకుండా, నిఘా ఎన్ఫోర్స్‌మెంట్‌ను మరింత కట్టుదిట్టం చేసి, కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు. ప్రతి జిల్లాలో కలెక్టర్, ఎస్పీల ఆధ్వర్యంలో వ్యవసాయ, పోలీసు, విజిలెన్స్, రెవెన్యూ, పరిశ్రమల అధికారులతో సంయుక్త టీమ్‌లను ఏర్పరిచి తనిఖీలను చేస్తున్నామని తెలిపారు.

## ట్రంప్ సుంకాలకు
# భారత్ కౌంటర్

>> యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఆస్ట్రేలియా, జపాన్, దక్షిణ కొరియా, జర్మనీ, ఫ్రాన్స్, స్పెయిన్, నెదర్లాండ్స్, పోలండ్, కెనడా, మెక్సికో తదితర దేశాల్లో భారత్ ప్రత్యేక ప్రమోషన్ కార్యక్రమాలు నిర్వహించబోతోంది. ఈ దేశాల్లో మన ఉత్పత్తులకు మార్కెట్‌ను మరింత విస్తరించేలా ఈ ప్రోగ్రామ్‌లు ఉండనున్నాయి. మన వస్తువుల నాణ్యత, సుస్థిరత గురించి ఆయా దేశాలకు చాటిచెప్పేలా ఈ ప్రోగ్రామ్స్ డిజైన్ చేస్తున్నారు. సరికొత్త టెక్స్‌టైల్ ఉత్పత్తులతో ఆయా మార్కెట్లలో మన దేశం ప్రధాన పాత్ర పోషించాలనే లక్ష్యంతో ఈ కార్యాచరణ ప్రతిపాదించారు. ప్రస్తుతం భారత్ 220 దేశాలకు ఎగుమతులు చేస్తోంది. ఇందులో ఈ ప్రతిపాదిత 40 దేశాలు కీలకమైనవి. ఈ దేశాలన్నీ కలిపి ఏటా 590 బిలియన్ డాలర్లకు పైగా విలువైన టెక్స్‌టైల్ ఉత్పత్తులను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో ఈ యూరోప్ దేశాల్లో మార్కెట్ షేర్ పెంచుకుంటే అది మన పరిశ్రమలకు విస్తృత అవకాశాలు కల్పించనుందని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. మార్కెట్ మ్యాపింగ్, డిమాండ్ ఎక్కువగా ఉండే ఉత్పత్తులను గుర్తించడం, సూరత్, పానిపట్, తిరుపూర్, బదోహి వంటి ప్రాంతాల్లో పేరొందిన స్వదేశీ ఉత్పత్తులకు ఈ 40 దేశాల్లో ప్రచారం కల్పించడం వంటి కార్యక్రమాలు చేపట్టేందుకు ఇప్పుడు కేంద్రం సన్నాహాలు చేస్తోంది. ఈ క్రమంలో ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్లు, వాణిజ్య మేళాలు, అమ్మకం కొనుగోలుదారులతో సమావేశాలు, యునిఫైడ్ బ్రాండ్ ఇండియా విజన్ కింద ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించబోతోంది భారత్. తద్వారా భారత వాణిజ్య రంగాన్ని రక్షించుకోవాలని చూస్తోంది.

## వారం - వర్జ్యం

29-08-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
షష్ఠి రా.8.22
స్వాతి ఉ.11.38
వర్జ్యం : సా.5.56-7.44
దు.ఉ.8.25-9.15, 2) మ.12.35-1.25
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన పత్రాలపై సంతకాలు చేయనప్పుడు జాగ్రత్తలు పాటించండి.

**వృషభం:** కారణం లేని చికాకులు ఉంటాయి. ఆర్థికంగా పొదుపు పాటించలేకపోతారు.

**మిథునం:** నూతన వ్యక్తులు పరిచయమై మారు సహాయం అందిస్తారు. వాహనయోగం.

**కర్కాటకం :** చాకచక్యంగా వ్యవహరించి పనులు పూర్తిచేస్తారు. ఆర్థికపరిస్థితి అనుకూలం.

**సింహం:** ఇంటాబయటా మీదే పై చేయిగా నిలుస్తుంది. ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి.

**కన్య :** ఆస్తి విషయంలో నూతన ఒప్పందాలు కుదుర్చుకుంటారు. సోదరుల కలయిక.

**తుల :** నిదానమే ప్రధానమని నానుడిని గుర్తుపెట్టుకొని ఒకటి రెండుసార్లు ఆలోచించడం అన్నివిధాలా మంచిది.

**వృశ్చికం:** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తిచేస్తారు. వివాహయత్నాలు ఫలిస్తాయి.

**ధనుస్సు:** ఉద్యోగావకాశాలు లభిస్తాయి. బాకీలు వసూలవుతాయి. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**మకరం:** బంధువులనుండి ధన, వస్తు లాభాలు పొందుతారు. సేవా కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు.

**కుంభం:** రాజకీయ, కళారంగాలలోని వారికి విదేశీపర్యటనలు ఉంటాయి. స్థలాలు కొనుగోలుచేస్తారు.

**మీనం :** భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఎస్ఐపిబి ఆమోదం

>> దీనికి అనుగుణంగా అధికారులూ స్పందించాలని సీఎం అన్నారు.

**ఎఇపలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలదే ప్రధాన భూమిక..**

వ్యవసాయ ఆధారిత రాష్ట్రమైన ఏపీలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలే కీలకమని.. వ్యవసాయ ఉత్పత్తులకు విలువ జోడింపుతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఇవి ప్రధాన భూమిక పోషిస్తాయని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. హార్టీకల్చర్ హబ్ గా రాయలసీమతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు పుష్కలంగా అవకాశాలున్నాయని అన్నారు. పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించేందుకు అధికారులు ప్రముఖ కంపెనీలతో సంప్రదింపులు చేయాలని సీఎం సూచించారు. చిత్తూరు, అన్నమయ్య తదితర జిల్లాల్లో స్థానికంగా ఉన్న మ్యాంగో ప్రాసెసింగ్ పరిశ్రమల వల్లే రైతులకు ఎక్కువ ఇబ్బంది లేకుండా చూడగలిగామని అన్నారు. పొరుగున తమిళనాడు, కర్ణాటకలలో ఈ తరహా ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు లేవన్నారు.

**బిజినెస్‌సెంటర్ల తరహాలో ఎంఎస్ఎంఇపార్కులతో ఎకోసిస్టం.**

రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లోనూ ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు పూర్తి కావాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇప్పటికే ప్రారంభించిన ప్రాంతాల్లో మినహా మిగతా నియోజకవర్గాల్లో 3 నెలల్లో ఈ పార్కులు అందుబాటులోకి రావాలన్నారు. ఈ పారిశ్రామిక పార్కులన్నీ బిజినెస్ సెంటర్లలా చేసి.. ఒక ఎకో సిస్టంను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతులు, భూయజమానుల్ని కూడా ఈ పారిశ్రామిక పార్కుల్లో భాగస్వాములను చేయాలని సీఎం స్పష్టం చేశారు. తద్వారా వారికి ఆదాయం వచ్చేలా చేయాలని అన్నారు. అలాగే రాష్ట్రంలో మెగా, మీడియం స్థాయిలో పారిశ్రామిక పార్కులను నియోజకవర్గాల వారీగా మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు. ఈ పారిశ్రామిక పార్కులకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లను అనుసంధానించటంతో పాటు వాటికి ప్రామాణిక మార్గదర్శకాలను నిర్దేశించాలన్నారు. పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశంలో ఆర్టీఐహెచ్ ద్వారా జరిగే కార్యకలాపాలను సమీక్షించాలని సీఎం సూచించారు.

**10వ ఎస్ఐపిబి సమావేశంలో ఆమోదించిన ప్రాజెక్టులు..**

10వ ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదించిన ప్రాజెక్టులు. చిత్తూరు జిల్లాలో మథర్ డెయిరీ లిమిటెడ్ రూ.427 కోట్లు పెట్టుబడులు, 180 మందికి ఉద్యోగాలు, ఏసీఈ ఇంటర్నేషనల్ లిమిటెడ్ రూ.786 కోట్ల పెట్టుబడులు, 1000 మందికి ఉద్యోగాలు, అపోలో టైర్స్ రూ.1110 కోట్ల పెట్టుబడులు, 500 మందికి ఉద్యోగాలు, తిరుపతిలో స్కైరూట్‌ఏరోస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.400 కోట్ల పెట్టుబడులు, 300 మందికి ఉద్యోగాలు, మడకశిలో హెచ్‌ఎఫ్‌సీఎల్ రూ.1197 కోట్ల పెట్టుబడులు, 870 మందికి ఉద్యోగాలు, అనకాపల్లిలో వరాహ ఆక్వా ఫార్మ్స్ రూ.32 కోట్ల పెట్టుబడులు, 3,500 మందికి ఉద్యోగాలు, జె.కుమార్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ రూ.237 కోట్ల పెట్టుబడులు, 5000 మందికి ఉద్యోగాలు, చిత్తూరులో అలీప్ సంస్థ, రూ.45 కోట్ల పెట్టుబడులు, 2,500 మందికి ఉద్యోగాలు, నెల్లూరులో ఇఫ్కో కిసాన్ సెజ్ రూ. 870 కోట్ల పెట్టుబడులు, 25,000 మందికి ఉద్యోగాలు, కృష్ణపట్నంలో ధీరూభాయ్ అంబానీ గ్రీన్‌టెక్‌పార్క్ రూ. 1843 కోట్ల పెట్టుబడులు, 19,000 ఉద్యోగాలు, భోగాపురంలో ఎన్.కామ్ వైజాగ్ హోటల్ రూ.178 కోట్ల పెట్టుబడులు, 250 మందికి ఉద్యోగాలు, అమరావతిలో మంజీరా హాస్పిటాలిటీ, రూ.276 కోట్ల పెట్టుబడులు, 225 మందికి ఉద్యోగాలు, మంత్రాలయంలో శ్రీ వెంకటేశ్వర లాడ్జి రూ.96 కోట్ల పెట్టుబడులు, 300 మందికి ఉద్యోగాలు, కొలిమిగుండ్ల, నంద్యాల జిల్లాలో సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సెకీ) రూ.1500 కోట్ల పెట్టుబడులు, 950 మందికి ఉద్యోగాలు, రామగిరి, ముత్తవకుంట్ల, సత్యసాయి జిల్లా. సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా రూ.800 కోట్లు, 200 మందికి ఉద్యోగాలు, అనంతపురంలో సెరెంటికా రెన్యూవబుల్స్ ఆఫ్ ఇండియా రూ.2000 కోట్ల పెట్టుబడులు, 320 మందికి ఉద్యోగాలు, .కర్నూలు.లో సెరెంటికా రెన్యూవబుల్స్ ఆఫ్ ఇండియా రూ.2,400 కోట్ల పెట్టుబడులు, 380 మందికి ఉద్యోగాలు, కడప. హెక్సా ఎనర్జీ బీహెచ్ ఫైవ్ ప్రైవేట్ లిమిటెడ్, రూ.1,200 కోట్ల పెట్టుబడులు, 400 మందికి ఉద్యోగాలు, శ్రీ సత్యసాయి జిలా రెఫెక్స్ సోలార్ ఎస్పీవీ ఫైవ్ లిమిటెడ్, రూ.480 కోట్ల పెట్టుబడులు, 345 మందికి ఉద్యోగాలు, అనంతపురంలో బ్రైట్ ఫ్యూచర్ పవర్ లిమిటెడ్, రూ.3,286 కోట్ల పెట్టుబడులు, 440 మందికి ఉద్యోగాలు, పాడేరులో నవయుగ ఇంజనీరింగ్ లిమిటెడ్, రూ.15,455 కోట్ల పెట్టుబడులు, 8,400 మందికి ఉద్యోగాలు, నాయుడుపేటలో . చింతా గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్, రూ.15,050 కోట్ల పెట్టుబడులు, 8,400 మందికి ఉద్యోగాలు, కడప.,కుప్పంలో సిర్మా ఎస్జీఎస్ టెక్నాలజీ రూ.1595 కోట్ల పెట్టుబడులు, 2,170 మందికి ఉద్యోగాలు,,. హిందాల్కో ఇండస్ట్రీస్ లిమిటెడ్ రూ.586 కోట్ల పెట్టుబడులు, 613 మందికి ఉద్యోగాలు, బాలాజీ యాక్షన్ బిల్డ్ వెల్, రూ.485 కోట్ల పెట్టుబడులు, 500 ఉద్యోగాలు, అనకాపల్లి., అదాని విల్మర్ లిమిటెడ్, రూ. 578 కోట్లు, 285 మందికి ఉద్యోగాలు, నెల్లూరు జిల్లా.,. టైరోమెర్ టెక్నాలజీ లిమిటెడ్, రూ.85 కోట్లు పెట్టుబడులు, 120 మందికి ఉద్యోగాలు, చిత్తూరు.. ర్యామ్ శీ బయో ప్రైవేట్ లిమిటెడ్, రూ. 356 కోట్ల పెట్టుబడులు, 600 ఉద్యోగాలు, కడప జిల్లా., శ్రీ సర్వారాయా షుగర్స్ లిమిటెడ్, రూ.161 కోట్ల పెట్టుబడులు, 189 మందికి ఉద్యోగాలు, కోనసీమ.30. పట్టాభి ఆగ్రోఫుడ్స్, రూ.408 కోట్ల పెట్టుబడులు, 500 మందికి ఉద్యోగాలు, కాకినాడ. ప్రాజెక్టులు ఉన్నాయి.

# రూ.4.9 కోట్ల ప్రోత్సాహకాలు

>> చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, క్రీడాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డికి క్రీడాకారుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కిదాంబి శ్రీకాంత్, సాత్విక్ సాయిరాజ్, ధీరజ్ బొమ్మదేవర, షేక్ జాఫ్రిన్, షేక్ సాథియా ఆల్మస్, ఎ.అజయ్ కుమార్ రెడ్డి, డి.గ్రీష్మ, ఎం.సాహితి వర్షిని, ఏ శివనాగిరెడ్డి, రాయుడు అరుణ్ కుమార్, ఎ.సాయిసంహితి, కె.మోహన్ కిరణ్ కుమార్, కె.నారాయణ, కె.సంధ్య, ఎమ్.సత్యవతి, వి.రావణి, డి.వెంకటేశ్వర్, రియాజ్ సాబూ, గంపా ఆదిత్య వరుణ్, వి.మోనిక, నాగ జ్ఞానదివ్య, మొదలగు వారు ఉన్నారు.

**'ఆడుదాం ఆంధ్రా' పేరుతో 125 కోట్లు దోచేశారు**

గత ఐదేళ్ళు వైకాపా హయంలో క్రీడలను విస్మరించారని, ఆడుదాం ఆంధ్రా...పేరుతో రూ.125 కోట్లు దోచేశారని శాఫ్ చైర్మన్ రవినాయుడు ఆరోపించారు. ఆ నిధులు ఒక జిల్లాకు ఇస్తే చక్కటి మౌళిక సదుపాయాలు వచ్చేవన్నారు. విశాఖలో వీఎంఆర్‌డీఏతో కలిసి క్రీడా సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. కరణం మల్లేశ్వరి సహకారంతో విశాఖలో వెయిట్ లిఫ్టింగ్ అకాడమీ ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్లు తెలిపారు. 2029 నేషనల్ గేమ్స్‌కు మన రాష్ట్రం ఆతిథ్యం ఇచ్చేలా బిడ్ వేస్తున్నామని, 2027లో పారా అథ్లెట్ పోటీలకు విశాఖ ఆతిథ్యమిచ్చేలా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. క్రీడలకు 3 శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రో కబడ్డీని ప్రోత్సహిస్తున్నామన్నారు.

# తెరిపిలేని జడివాన

>> వాగులు, వంకల నుంచి భారీ వర్ష నీరు ఉపనదులకు చేరుతుంది. దాంతో కీసర దగ్గర కంచెల గ్రామ శివారుల్లోనికి వరద నీరు చేరింది. భారీగా పంట నష్టం చేరింది, 65వ జాతీయ రహదారికి దిగువ పంట చేలన్ని నీట మునిగాయి. పునాస పంటలు పూర్తి నాశనమయ్యాయి, పెసర, కంది, మొక్కజొన్నకు భారీ నష్టం వాటిల్లింది. ఇక మున్నేరు,.వైరా కలిసే ప్రాంతంలో దాములూరు వద్ద క్యాజ్‌వే పూర్తిగా వరద నీటిలో మునిగింది. దాంతో ఎన్టీఆర్ జిల్లాకు తెలంగాణాకు చెందిన మధిర తదితర ప్రాంతాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. నందిగామ శివారులో జాతీమరహదారి అనుసంధాన కాసరబాద రోడ్డులో చందాపురం వద్ద, అటు రామన్నపేట రోడ్డులో అడవి రావుల పాడు వద్ద క్యాజ్‌వేలు నీట మునిగాయి. దీంతో ఈ దారుల్లో రాకపోకలు నిలిచిపోయాయి. గురువారం ఉదయానికి కుడా వరద తగ్గుముఖం పట్టలేదు. విజయవాడలో ఉదయం నుంచి వర్షం కురుస్తోంది. భారీ వర్షం కాకపోయినా ఎడతెరిపి లేకుండా కురుస్తుండటం వల్ల జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. బెంజ్ సర్కిల్, నిర్మలా సెంటర్, ఆటోనగర్ 100 అడుగుల సెంటర్, విద్యాధరపురం ప్రాంతాల్లో రోడ్లు కాలువల్లా మారాయి. వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు లోతట్టు ప్రాంతాల్లో నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తోడేస్తున్నారు. ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రకాశం బ్యారేజీలో వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. వర్షం కారణంగా వినాయక ఉత్సవాల నిర్వాహణకు ఆటంకం ఏర్పడింది. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఎడతెరిపి లేని వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వినాయక చవితి పండుగ నిర్వహణకు కూడా ఇబ్బందులు తప్పటం లేదు. అల్లూరి జిల్లాలో కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. కొన్నిచోట్ల కొండచరియలు విరిగిపడటంతో రాకపోకలు స్తంభించాయి. పెదబయలు మండలం గిన్నెలకోట పంచాయతీ ఇనుపతీగల వద్ద కొండచరియ విరిగిపడింది. అదృష్టవశాత్తు గ్రామానికి కొద్ది దూరంలో పడటంతో ప్రాణ నష్టం తప్పింది. కొండచరియలు విరిగి పడటం వల్ల గిన్నెలకొట్ట -ఇనుపతీగల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. హుకుంపేట మండల కేంద్రంలో ఓ భారీ వృక్షం పాఠశాలపై పడింది. సెలవు రోజు కావడంతో ప్రమాదం తప్పింది. మారేడుమిల్లి మండలం బొడ్లంక వద్ద పెళ్లిరేవు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దాదాపు 40 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. పెదబయలు మండలం కిమిడిపల్లి పంచాయతి వద్ద గెదెగడ్డ పొంగి ప్రవహిస్తోంది. అనకాపల్లి జిల్లాలోని జీ కొత్తపల్లి తురువోలు మార్గంలో మిరాస గడ్డపై వంతెన కూలిపోయింది. కురుస్తున్న వర్షాలకు మిరాస గెడ్డలో వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో ఒకవైపు వంతెన వరద ఉధృతికి కోతకు గురైంది. ఆ తర్వాత వంతెన ఒక్కసారిగా కూలిపోయింది. వంతెన కూలిపోవడంతో ప్రజల రాకపోకలతో పాటు పొలాలకు, పశువుల పాకలకు వెళ్లడానికి రైతులకు పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయి. శ్రీశైలంలో స్థిరంగా వరద ప్రవాహం: శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం స్థిరంగా కొనసాగుతుండటంతో మరో 2 గేట్లు ఎత్తారు. ప్రస్తుతం 8 గేట్ల ద్వారా నాగార్జున సాగర్ కు నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టులో 2,84,436 క్యూసెక్కులు చేరుతోంది. శ్రీశైలం నుంచి 3,09,806 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నుంచి 30,000 క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 26,867 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. 8 స్పిల్ వే గేట్లను 10 అడుగులు ఎత్తి 2,17,624 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 883.10 అడుగులకు చేరింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థం 215.80 టీఎంసీలు కాగా ప్రస్తుతం 205.22 టీఎంసీలుగా కొనసాగుతోంది. అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా భారీగా వర్షాలు కురుస్తున్నాయి. ఆలానే జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఎడతెరిపిల్లిని వర్షాల కారణంగా జనజీవనానికి ఆటంకం ఏర్పడింది. చవితి ఉత్సవాలు వర్షాల్లో జరుపుకుంటున్నారు. వర్షాలు నేపథ్యంలో అమలాపురం కలెక్టరేట్‌తో సహా అమలాపురం, రామచంద్రపురం కొత్తపేట రెవెన్యూ డివిజన్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ఒడిశా తీరానికి ఆనుకుని వాయువ్య బంగాళాఖాతంలో తీవ్రఅల్పపీడనం కేంద్రీకృతమై ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ పేర్కొన్నారు. ఇది రాబోయే 24 గంటల్లో పశ్చిమవాయువ్య దిశగా ఒడిశా వైపు నెమ్మదిగా కదిలే అవకాశం ఉందని తెలిపారు. దీని ప్రభావంతో రేపు ..రాష్ట్రంలో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం.. ఉందన్నారు. తీరం వెంబడి గంటకు 4060కిమీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని, మత్స్యకారులు వేటకు వెళ్ళారాదని హెచ్చరించారు. అల్లూరి సీతారామరాజు, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో అక్కడక్కడ ..మోస్తరు నుంచి భారీ వర్షాలు.. కురిసే అవకాశం ఉందన్నారు. సాయంత్రం 5 గంటల నాటికి మన్యం జిల్లా సీతంపేటలో 77మిమీ, కోనసీమ జిల్లా మలికిపురంలో 74.5మిమీ, భీమవరంలో 67.5మిమీ, విజయవాడ పశ్చిమలో 62.5మిమీ, విజయవాడ సెంట్రల్ లో 62మిమీ చొప్పున అధిక వర్షపాతం నమోదైందని ప్రఖర్ జైన్ వెల్లడించారు. ఎగువ, మనరాష్ట్రంలో కురుస్తున్న భారీవర్షాలతో వివిధ ప్రాజెక్టుల్లోని నీటిని దిగువకు విడుదల చేస్తున్నందున కృష్ణా, గోదావరి, తుంగభద్ర నదీ పరివాహక లోతట్టు ప్రాంతప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు... పొంగిపొర్లే నదులు, కాలువలు, వాగులు దాటే ప్రయత్నం/స్నానాలు చేయడం లాంటివి చేయరాదన్నారు. ..వినాయక నిమజ్జనాల్లో నదులు/కాలువల వద్ద హెచ్చరిక బోర్డులను పాటిస్తూ అధికారులకు సహకరించాలని.. విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ విజ్ఞప్తి చేశారు. వినాయక మండపాల నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు..బెజవాడ ప్రకాశం బ్యారేజీ వద్ద వరద కొనసాగుతున్నది మధ్యాహ్నంలోపు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసారు,.ప్రస్తుత ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 3.62 లక్షల క్యూసెక్కులుగా ఉంది. దీంతో ప్రభావిత జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. కృష్ణానది పరీవాహక ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరు డాక్టర్ లక్ష్మీశ హెచ్చరించారు.



విశాఖలో భారీ వర్షానికి రోడ్డుపై పడిపోయిన చెట్టు



విజయవాడలో దూండీ మహాగణపతి విగ్రహాన్ని దర్శించుకున్న అనంతరం ప్రసంగిస్తున్న సిఎం చంద్రబాబు

## గణనాథుని ఆశీస్సులతో రాష్ట్రం
# సుభిక్షంగా ఉండాలి

### అందరిలో ఐక్యాతా భావాన్ని పెంచే పండుగ వినాయక చవితి.

### రూ.30 కోట్లతో గణేశ్ మండపాలకు ఉచితంగా విద్యుత్ ఇస్తున్నాం: సిఎం చంద్రబాబు

### విజయవాడలో దూండీ మహాగణపతి విగ్రహాన్ని దర్శించుకున్న సిఎం

**విజయవాడ, ఆగస్టు 28, ప్రభాతవార్త ప్రతినిధి:** విఘ్నేశ్వరుని దివ్య ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో, రాష్ట్ర సుభిక్షంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. ఏపీ అభివృద్ధికి ఎలాంటి ఆటంకాలు రాకుండా చూడాలని గణపతిని ప్రార్థించానని చెప్పారు. విజయవాడ సితార సెంటర్‌లో దూండీ గణేశ్ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 72 అడుగుల దూండీ మహాగణపతిని ముఖ్యమంత్రి చంద్రబాబు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... దేశంలో ప్రజలంతా ఘనంగా జరుపుకునే అతిపెద్ద పండుగ వినాయకచవితి అని అన్నారు. గణేష్ చతుర్థి అంటే తనకు చాలా ఇష్టమని, చిన్నతనం నుంచి ఈ పండుగను బాగా చేసుకునే వాళ్లమని అన్నారు. దూండీ గణేశ్ సేవా సమితి నిర్వహించినట్టే తామూ ఉత్సవాలను ఘనంగా నిర్వహించే వారమని సీఎం అన్నారు.. రాష్ట్రంలో గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో గణేశ్ ఉత్సవాలు చేసుకోవాలంటే అన్నీ విఘ్నాలే. పండుగ చేసుకోవాలన్నా, మైక్ పెట్టాలన్నా సవాలక్ష ఆంక్షలు పెట్టారు. కానీ మన ప్రజా ప్రభుత్వంలో అలాంటి ఇబ్బందులు లేకుండా గణేశ్ మండపాలను ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. దీనివల్ల ప్రభుత్వంపై రూ.30 కోట్ల భారం పడుతుంది. అయినప్పటికీ భక్తుల సౌలభ్యం కోసం ఉచిత విద్యుత్ అందిస్తున్నామని అన్నారు.

# కరిగిపోతున్న ఉత్తరాది

>> కొదచరియలు విరిగిపడటంతో మృతులసంఖ్య వరదల కారణంగా 11 మంది చనిపోయారు. 23 మంది గాయపడ్డారు జమ్ములో అయితే ఒక్కరోజులోనే 368 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయి 70 ఏళ్ల రికార్డులుబ్రేక్‌చేసింది. తావినది వంతెన కూలిపోవడంతో ఈ ప్రభావం జమ్మునగరంలో మరింతగా ఉంది. నదిలో ప్రవహిస్తున్న నీటి ఉధృతి కారణంగా వంతెన ఒక్కసారిగా కూలిపోయింది. చీనాబ్, తావి, జీలం, బసంతర్ వంటి నదులు పొంది ప్రవహిస్తున్నాయి. మాధోపూర్ వంతెనపైకి నీరుచేరడంతో రాకపోకలు నిలిచిపోయాయి. పంజాబ్‌లో సాధారణం కంటే 1200శాతం వర్షపాతం ఎక్కువ నమోదయింది.

హరియాణాలో 700శాతం ఎక్కువ. హిమాచల్‌లో 550శాతం ఎక్కువ వర్షపాతం నమోదయింది. మరో రెండుమూడురోజులుఈ వర్షాలు తప్పవని వాతావరణశాఖ హెచ్చరించింది. ఇక చండీగఢ్ కులు మనాలి జాతీయ రహదారిలో పలుచోట్ల రోడ్లు పైకి కొండచరియలు విరిగిపడ్డాయి. 50 కిలోమీటర్లమేర ట్రాఫిక్ స్తంభించిపోయింది. రూ.50 కోట్ల విలువైన యాపిల్ పండ్లు వాహనాల్లో ముగిగిపోతుండటంతో కుళ్లిపోతున్నాయని వ్యాపారులు, రైతులు వాపోతున్నారు.

29-08Pg3 gnt_29-08Pg3 gnt.qxd 8/29/2025 12:39 AM Page 1





# వినాయకచవితి పూజల్లో జగన్

**విజయవాడ, ఆగస్టు28,ప్రభాత వార్తప్రతి నిధి:** వైసిపి అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వినాయకచవితి పూజల్లో పాల్గొన్నారు.వైసిపి కేంద్ర కార్యాలయంలో నిన్న వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ అధినేత, వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి లంబోదరుడి తొలి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. విఘ్నేషుడికి హారతి ఇచ్చి.. తీర్థప్రసాదాలు స్వీకరించారు. వైఎస్ జగన్ షెడ్యూల్ ప్రకారం.. బుధవారం ఉదయం విజయవాడ రాణిగారితోట వద్ద జరిగే వినాయక పూజలో ఆయన పాల్గొనాల్సి ఉంది. అయితే భారీ వర్షాల కారణంగా ఆ పర్యటన రద్దు అయ్యింది. దీంతో తాడేపల్లి ఆఫీసులో జరిగే పూజలోనే ఆయన పాల్గొన్నారు. ఈ వేడుకలకు ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, తలశిల రఘురామ్, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, దేవినేని అవినాష్ సహా పార్టీ నేతలు హాజరయ్యారు.

# హోదాను అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేస్తున్న బిఆర్‌నాయుడు

## - వైసిపి నేత భూమన విమర్శలు

**తిరుపతి,ఆగస్టు 28 ప్రభాతవార్తప్రతినిధి:** క్విడ్‌ప్రో క్రింద బిఆర్‌నాయుడుకి టిటిడి ఛైర్మన్ పదవి వచ్చిందని, ఆ హోదాను అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేస్తున్నారని వైసిపి ఉమ్మడిచిత్తూరుజిల్లా అధ్యక్షుడు ,టిటిడి మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఆరోపించారు. వైసిపి నేతలపై నిరంతరం దూషణలకు దిగుతున్నారని అన్నారు. ఈ పదవి శాశ్వతం కాదనే విషయం బిఆర్‌నాయుడు గుర్తుంచుకోవాలని తెలిపారు. గురువారం ఉదయం పద్మావతిపురంలో భూమన మీడియాతో మాట్లాడారు.తప్పుడు ప్రచారాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఆయన మారాడన్నారు. నాపైచేసే ఆరోపణలకు సిబిఐ విచారణకైనా సిద్ధమని కరుణాకర్‌రెడ్డి సవాల్ మరోసారి సవాల్ విసిరారు. టిటిడి భూములను పర్యాటకశాఖకు ఎందుకు బదలాయిస్తున్నారని ప్రశ్నించారు. అత్యంత విలువైన భూములను ఎందుకు ఇస్తున్నారన్నారు. నా ప్రశ్నలకు బిఆర్‌నాయుడు నుండి సమాధానాలు రాలేదన్నారు.

# రాష్ట్రంలో వర్షాలు.. అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలి : హోం మంత్రి అనిత

**విజయవాడ,ఆగస్టు 28,ప్రభాతవార్త ప్రతినిధి:** బంగాళాఖాతంలో అల్పపీడనంతో ఏపీ వ్యాప్తంగా పలు చోట్ల వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులతో హోంమంత్రి అనిత సమీక్ష నిర్వహించారు. వివిధ జిల్లాల కలెక్టర్లతో ఆమె ఫోన్లలో మాట్లాడారు. జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. కృష్ణా పరివాహకంతో పాటు లోతట్టు ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. సహాయక చర్యలకు ఎన్డీఆర్ఎఫ్,ఎస్డీఆర్ఎఫ్ బృందాను సిద్దంగా ఉంచాలని మంత్రి ఆదేశించారు. ప్రమాదకర హోర్డింగులు,కూలిన చెట్లను వెంటనే తొలగించాలన్నారు.

# గోవిందుని వార్షిక బ్రహ్మోత్సవాలు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగ వైకుంఠం తిరుమలగిరులు వడ్డీకాసుల శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు సిద్దమవుతోంది. ఈ ఏడాది జరగనున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల కార్యాచరణను తిరుమల తిరుపతి దేవస్థానం ఖరారుచేసింది. ఈ ఏడాది ఒక బ్రహ్మోత్సవం మాత్రమే నిర్వహిస్తారు. వాహనసేవలను ఆలయమాఢవీధుల్లో నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేయడంపై భక్తులకు ఇబ్బంది లేకుండా వాహనసేవలవీక్షణకు సౌకర్యాల కల్పనపై అన్నమయ్యభవనంలో ఇప్పటికే టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి జిల్లా యం త్రాంగంతో కీలక సమావేశం నిర్వహించారు. ఆపదమొక్కులవాడు ..దేవ దేవుడు తిరుమలేశుని ఆలయంలో ఈ ఏడాది సెప్టెంబర్ 24వతేదీ నుంచి అక్టోబర్ 2వరకు సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వ హించేందుకు ముహూర్తం ఖరారుచేసినట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల నిర్వహణ విష యంలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని బ్రహ్మోత్సవాలను వైభవంగా విజయవంతంగా నిర్వహించే ఏర్పాట్లు చేపడు తామన్నారు. ఈ ఏడాది కూడా పెద్దసంఖ్యలో భక్తులు విచ్చేసే అవకాశమున్నది, ఇందుకు అనుగుణంగా పటిష్టంగా ఏర్పాట్లుచేయాలని అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాల సమయంలో ప్రత్యేక దర్శనాలు వృద్దులు, దివ్యాంగులు,చంటిపిల్లల తల్లిదండ్రులకు దర్శనాలు రద్దుచేయడం జరుగుతుంది. బ్రహ్మోత్సవాల్లో గరుడసేవకు భక్తులు అశేష సంఖ్యలో విచ్చేసే అవకాశం ఉండటంతో విస్తృతంగా ఏర్పాట్లు చేపడతారు. సామాన్య భక్తులకు ఎక్కువగా దర్శనసమయం కల్పించేందుకు ఆ తొమ్మిదిరోజులు బ్రేక్ దర్శనాలు రద్దుచేశారు. ప్రోటోకాల్ వివిఐపి లకు మాత్రమే బ్రేక్ దర్శనాలు మంజూరుచేస్తారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో మొదలయ్యే తిరుమలేశుని సాలకట్ల బ్రహ్మోత్సవాలకు తొలిరోజు సెప్టెంబర్ 24వతేదీన ధ్వజా రోహణం రోజునే రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు రాష్ట్రప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. బ్రహ్మోత్సవాల్లో సెప్టెంబర్ 24వతేదీ రాత్రి తొలివాహనంగా పెద్దశేషవాహనం, సెప్టెంబర్ 28 గరుడసేవ, 31న స్వర్ణరథం, 1వతేదీ రథోత్సవం, 2న చక్రస్నానం జరుగుతాయి. పోలీసులతో సమన్వయం చేసుకుని పటిష్టమైన భద్రత కల్పించేలా చూడనున్నారు. బ్రహ్మోత్సవాల సమయంలో తిరుమలలో మాఢవీధుల్లో ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటుచేసి ,భక్తులకు అసౌకర్యం కలగకుండా చూస్తారు.

## ఘనంగా వినాయక చవితి వేడుకలు

తెనాలి, ఆగస్టు 28 (ప్రభాతవార్త) : ప్రగడ కోటయ్య నగర్‌లోని పద్మాశీలి యూత్ ఆధ్వర్యంలో 30వ వార్షికోత్సవ వినాయక చవితి మహోత్సవములో శ్రీలక్ష్మీ నారాయణ కూచిపూడి నృత్య కళ్యానికేతన్ నృత్యగురువు పెసర్లంక గోపివసంతదుర్గ శిష్య బృందంచే చిన్నారులచే నృత్య ప్రదర్శనను నిర్వహించారు. వివిధ రకములైన నిత్య ప్రదర్శనలు



చిన్నారులు అందెతన్మయి, ప్రవల్లిక, భువనతేజ, గోలికార్తిక, జ్ఞానచేతలు నిర్వహించి ప్రేక్షకుల మన్ననలను పొందియున్నారు. ఈ కార్యక్రమంలో అందెబాల చంద్రమౌళి, ఆకురాతిరాజు, శ్రీనివాసరావు, కొడాలి వంశీ, దుర్గాప్రసాద్, పోలిశెట్టి తనూజ్, రాచాబత్తుని, ప్రవీణ్, జొన్నాదులసాయి, రాచాబత్తుని విజయ్, రాచాబత్తుని దుర్గా ప్రసాద్, పడవల నరేష్, దీపాల సాయి, కటకం యుగంధర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం చిన్నారులకు మెమోంటోలు బహకరించారు.

## మండలంలో ఎరువుల షాపుల్లో తనిఖీలు

కొల్లూరు, ఆగస్టు 28 (ప్రభాతవార్త) : మండల పరిధిలోని తిరువూరు షాపులను గురువారం మండల డిప్యూటీ తహశీల్దార్ ఎస్.శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి వి.నరేంద్రబాబు, కొల్లూరు పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ఎన్.నాగరాజు, కొల్లూరు మండల పరిధిలోని ఎరువుల షాపులను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్‌మిషన్‌లో ఉన్నటువంటి స్టాకు ఎరువుల రిజిస్టర్‌లో ఉన్న స్టాకు ఎరువుల షాపులో ఉన్న స్టాక్‌కు సరి పోలిచినారు. ఎరువుల బిల్లు పుస్తకము, ఎరువుల స్టాక్ రిజిస్టర్‌ను, స్టాక్



బోర్డును పరిశీలించారు. మండల డిప్యూటీ తహశీల్దార్ డీలర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ఎవరైనా ఎరువులు ఎమ్మార్పీ ధరలకు మించి అధి క ధరలకు అమ్మితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యూరియా -30 ఎంటిఎస్, డిఏపి 64, ఎంటిఎస్ కాంప్లెక్స్ 20, ఎంటిఎస్, ఎంఓపి 22ఎంటిఎస్‌ల ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచామని మండల వ్యవసాయ అధికారి నరేంద్రబాబు తెలియజేశారు. రైతులు ఎవరు కూడా ఆందోళన పడవద్దు అని ఆయన తెలిపారు. మండలంలో ఎవరైనా యూరియాను అక్రమంగా నిల్వ ఉంచితే యూరియా ఎన్‌ఫోర్స్‌మెంట్ టీంకు తెలియపరచవలసిందిగా పోలీసులు కోరారు. ఈ తనిఖీ సమయంలో వ్యవసాయ విస్తరణాధికారి బి.ఎన్.వంశీ, వీఆర్వో వి.రామారావు తదితరులు ఉన్నారు.

## సర్పంచ్‌కు పితృవియోగం

కొల్లూరు, ఆగస్టు 28 (ప్రభాతవార్త) : మండల పరిధిలోని తోకలవారిపాలెం గ్రామ సర్పంచ్



టి.కృష్ణమోహన్ తండ్రి ఏసుపాదం గురువారం మృతి చెందారు. ఏసుపాదం భౌతికాయాన్ని పలువురు సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పి.రాంబాబు, మండల బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ఏడుకొండలు, బుర్రి జగన్, కుర్ర సత్యనారాయణ, గోగినేని చంద్రశేఖర్, రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ ఎం.అనిల్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## పారిశుధ్య పనులను పరిశీలించిన కమీషనర్



తెనాలి మున్సిపాలిటీ ఆగస్టు 28 (ప్రభాతవార్త): పట్టణంలోని ప్రత్యేక పారిశుధ్య పనులను కమీషనర్ వివిఎం. లక్ష్మీపతిరావు పరిశీలించారు. గురువారం పట్టణంలోని 10,11వార్డుల్లో ఉదయం నుంచి వార్డుల్లో తిరుగుతూ, అక్కడ జరుగుతున్న ప్రత్యేక పారిశుధ్య పనులను పర్యవేక్షించి,భారీవర్షాల నేపథ్యంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని, సిబ్బందిని ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణ మరింత మెరుగుపరచాలని,రోడ్లపై వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని అయన సూచించారు.

## హెనీ క్రిస్టినా జన్మదినం సందర్భంగా అన్నదానం

తెనాలి టౌన్ ఆగస్టు 28 (ప్రభాతవార్త): హార్వెస్ట్ ఇండియా సంస్థ ద్వారా ఎనిమిదిరాష్ట్రాల్లో పేదలకుసేవలందుతున్నాయని తెదేపా రాష్ట్ర నాయకులు,



మాస్ వ్యవస్థాపక అధ్యక్షులు సుద్దపల్లి నాగరాజు పేర్కొన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా జన్మదినం సందర్భంగా, గురువారం పట్టణంలోని శ్రీ శివ లింగేశ్వర స్వామి భక్త బృందం కార్యాలయంలో సుద్దపల్లి నాగరాజు ఆధ్వర్యంలో ఎస్ఎన్ఆర్ బృందం గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సుద్దపల్లి నాగరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.హెనీ క్రిస్టినా జన్మదినాన పేదలకు అన్నదానం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని,హార్వెస్ట్ ఇండియా ద్వారా ఎనిమిది రాష్ట్రాల్లో పేదలకు సేవలందుతున్నాయని చెప్పారు.రానున్న రోజుల్లో పేదలకు అందుబాటులో ఉండే విదంగా కాలేజ్,హాస్పిటల్ ను నిర్మించబోతున్నారని తెలిపారు.భగవంతుని ఆశీస్సులు వారి కుటుంబంపై ఎల్లవేళలా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బాగ్యారాజ్,గోరికపూడి బాలరాజు,ఆనే రవీంద్ర, కోట్ల దిలీప్,తాతపూడి శ్రీధర్, ఉన్నం భూషణం,చిలువూరు రవి తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం

తెనాలి టౌన్ ఆగస్టు 28 (ప్రభాతవార్త): పట్టణంలోని చెంచుపేటలోగల ఏల్చూరి అమ్మ వృద్ధాశ్రమం నందు, ఎసీ్స ఎస్టీ బిసి మైనారిటీ ఐక్యవేదిక పట్టణ ఉపాధ్యక్షులు



నలగండ్ల రవిచంద్ర తండ్రి కీర్తిశేషులు నల్లగండ్ల పెద్ద రంగయ్య ఏడవ వర్ధంతి సందర్భంగా వృద్ధాశ్రమం నందు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం మరియు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రంగయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు మరియు ఐక్యవేదిక వ్యవస్థాపకులు అక్కిదాసు కిరణ్ కుమార్, రూరల్ అధ్యక్షులు కుర్రా జస్వంత్ యాదవ్,ఉన్నవ సాల్మన్,బత్తుల బాలగోపి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఋషిపంచమి సందర్భంగా మార్వాడీ మహిళల పూజలు:

తెనాలి టౌన్ ఆగస్టు 28 (ప్రభాతవార్త): ఋషిపంచమి పండుగ సందర్భంగా పట్టణంలోని నెహ్రూరోడ్డులో ఉన్న శ్రీగోవర్ధన స్వామివారి ఆలయంలో



గురువారం మార్వాడీ మహిళలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో నివసిస్తున్న రాజస్తాన్, గుజరాత్ రాష్ట్రాలకు చెందిన మార్వాడీ మహిళలు ఈ పూజల్లో పాల్గొన్నారు.సప్తఋషులను స్మరించుకుంటూ మహిళలు పూజలు చేశారు.ఆలయ అర్చకులు ఋషిపంచమి విశిష్టతను భక్తులకు వివరిస్తూ,ఈ ఋషిపంచమి ఏడుగురు ఋషులకు సంబంధించినదాని,వారిని తమలపాకులు,పువ్వులు,కర్పూరం,దీపం లతో పూజిస్తారని,ఈ వ్రతాన్ని స్త్రీలు ఉపవాసం ఉండి ఆచరించాలని,కేరళ లోని కొన్నిప్రాంతాల్లో ఈరోజును విశ్వకర్మ పూజగా పాటిస్తారన్నారు.ఈ కార్యక్రమాల్లో పెద్దఎత్తున మార్వాడీ మహిళలు,భక్తులు పాల్గొన్నారు.


GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
VISAKHAPATNAM

Engineering Section /SE (Works-II) / EE (Works-IV)
EXPRESSION OF INTEREST

Provide services to GVMC for a proposed "Provide Services to GVMC for the proposed "Study Tour for Hon'ble Ward Members on Developmental Activities taken up under Swachh Bharath Mission / Smart City at Urban Local bodies Jaipur, Jodhpur, Jaisalmeer and Udaipur for a period of 8 days and 7 nights.

The documents containing terms & conditions may be downloaded from website of Further details at http://www.apeprocurement.gov.in (Tender ID : 839798)

Further details at Superintending Engineer, GVMC Main Office, Visakhapatnam, e-mail : eegvmcpw3@gmail.com,
Cell No : 7729995941.
For COMMISSIONER (GVMC)

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY
Lenin Center, Governerpet, Vijayawada - 520002 (A.P.)

E Procurement Short Tender Notice

NIT No. 75/MAU61/736/2025-LEG-MAU61, Dated: 26.08.2025
Name of Work : Tenders are Invited for Empanelment of Legal Firms for a Period of Two Years

NIT No. 80/Proc/MAU61-USI0HB(BG)/10/2025-HB-Part (1), Dated: 26.08.2025
Name of Work : RFP for Selection of an Agency for Conceptualization, Installation and Operation of Experience Centre @ APCRDA Project Office, Amaravati

The bid can be downloaded on AP e-procurement portal from 28.08.2025 to 06.09.2025 up to 14.00 Hrs. Due date for submission of Bid is 06.09.2025 up to 15.00 Hrs, Technical bid opening 06.09.2025 @16.00Hrs. For further details Please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in.

E Procurement Tender Notice

NIT No. 19/MAU61-USI0HB(OTH)/367/2025-HB Dt.28.08.2025.
Name of Work: "Providing Un-Skilled workers for attending the services of cleaning and dusting the case records, placing in serial, making them available to the posting section and also other works in the High Court of Andhra Pradesh, Nelapadu, Amaravati for a period of 1 Year" – Estimate Cost Rs.3,41,26,000/-

The bid can be downloaded on AP e-procurement portal from 29.08.2025 to 12.09.2025 up to 14.00 Hrs. Due date for submission of Bid 12.09.2025 up to 15.00 Hrs, Technical bid opening 12.09.2025 @16.00 Hrs. For further details please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in

E Procurement short Tender Notice (Third Call)

NIT No. 12/MAU61-USI0HB(BG)/7/2025-IFR2/3rd call Dt.26.08.2025.
Name of Work: "Providing Comprehensive Annual Maintenance Contract to Daikin make Air Conditioning Units Installed in the buildings of the High Court (Main building and Annexe building) of Andhra Pradesh, Nelapadu, Amaravati,for the period of 1 Year" – Estimate Cost Rs.79,50,000/-

The bid can be downloaded on AP e-procurement portal from 29.08.2025 to 02.09.2025 up to 14.00 Hrs. Due date for submission of Bid 02.09.2025 up to 15.00 Hrs, Technical bid opening 02.09.2025 @16.00Hrs. For further details please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in

Sd/- Commissioner, APCRDA, Vijayawada.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayIndia మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

సవరణ - 2 తేది : 23.08.2025
టెండర్ ప్రకటన నం. B-SG-P-E-01-6EI-2025-26 తేది: 02.07.2025కు
PUB/1031

మీ రిఫరెన్స్ కోసం సవరణ సంబంధిత వివరాలు ఈ క్రింద ఇవ్వబడినవి.

| క్ర.సం | వివరణ | ఉన్న తేదీలు | సవరించబడిన తేదీలు |
|---|---|---|---|
| 1 | టెండర్ ప్రకటించబడిన విలువ | 58,36,27,592/- | 60,93,87,452/- |
| 2 | బిడ్ సెక్యూరిటీ | 29,18,500/- | 30,47,000/- |
| 3 | టెండర్ ముగింపు తేదీ, సమయం | 08-09-2025 15:00 | 23-09-2025 15:00 గం. వద్ద |
| 4 | బిడ్డింగ్ ప్రారంభ తేదీ | 25-08-2025 | 09-09-2025 |
| | RFP యొక్క క్లాజ్ 1.3 | | |
| 5 | బిడ్ డాక్యుమెంట్ కొరకు అభ్యర్థన యొక్క చివరి తేదీ | 08-09-2025 15.00 గం. వరకు | 23-09-2025 15.00 గం. వరకు |
| 6 | బిడ్ గడువు తేదీ | 08-09-2025 15.00 గం. వరకు | 23-09-2025 15.00 గం. వరకు |
| 7 | క్లాజ్ నం.2.11.2లో జాబితాలోని అన్ని డాక్యుమెంట్‌లను భౌతికంగా దాఖలు | 16-09-2025 17.00 గం. వరకు | 29-09-2025 17.00 గం. వరకు |
| 8 | క్లాజ్ నం.2.20.6(ii) ప్రకారం బిడ్ సెక్యూరిటీ భౌతికంగా దాఖలు | | బిడ్స్ దాఖలుకు ముగింపు తేదీ ముందు టెండర్ డాక్యుమెంట్‌లో సూచించబడిన విధంగా అధికారయుతంగా నామినేటెడ్‌కు, స్వయంగా ఒరిజినల్ అకౌంట్ పేయీ డిమాండ్ డ్రాఫ్ట్/ఫిక్స్‌డ్ డిపాజిట్ రసీదు/బ్యాంకర్స్ చెక్/ఇ-పేమెంట్ గేట్‌వే ఆఫ్ అథారిటీ/బ్యాంక్ గ్యారంటీ బాండ్ అందచేయవలెను. (బిడ్స్ దాఖలు యొక్క చివరి తేదీ మినహాయించుగా) |
| 9 | 2.11.4(i) సమావేశ స్థలం వద్ద టెక్నికల్ బిడ్స్ తెరచుట | 17-09-2025 15:00 గం.లు | 01.10-2025 15.00 గం.లు |

సవరించబడిన / కొత్తగా చేర్చబడిన డాక్యుమెంట్ల వివరాలు:

| క్ర.సం. | టెండర్ డాక్యుమెంట్ యొక్క వివరణ |
|---|---|
| 1 | రివిజన్-II ప్రతిపాదనకు అభ్యర్థన |
| 2 | రివిజన్-I అగ్రిమెంట్ EPC డ్రాఫ్ట్ |
| 3 | రివిజన్-II ఫీజిబిలిటీ రిపోర్ట్ |
| 4 | 2వ ప్రీ-బిడ్ యొక్క విచారణలకు స్పందన |
| 5 | సవరణ నం.2 |
| 6 | సవరించబడిన స్కీమ్ ప్లాన్లు, డ్రాయింగ్‌లు & అనుబంధాలు |

వెబ్‌సైట్ www.ireps.gov.in దయచేసి వీక్షించండి.
A1274 డిప్యూటీ చీఫ్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్ / ప్రాజెక్ట్లు / విజయవాడ


## విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ నూతనశాఖ ప్రారంభం

తెనాలి టౌన్ ఆగస్టు 28 (ప్రభాతవార్త): సహకార సంస్థలు మెరుగైన సమాజాన్ని నిర్మిస్తాయి, సహకార వ్యవస్థ జీవితంలో ఒక భాగమని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ జనరల్ మేనేజర్ ఆర్ కె మహాన పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని కొత్తపేటలో ది విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ నూతన శాఖను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణంలోని రామకృష్ణ కవి కళాక్షేత్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ "సిటీ ఆఫ్ డేష్టిని" గా పిలువబడుతున్న విశాఖపట్నంలో, ది విశాఖపట్నం కోఆపరేటివ్



బ్యాంక్ స్థాపించి 108 సంవత్సరాలు అయినట్టు, ఆంధ్రప్రదేశ్లో ఇప్పటివరకు 56 శాఖలను ప్రారంభించి సమర్థవంతంగా నిర్వహిస్తూ నేడు 57వ శాఖను తెనాలి పట్టణంలో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. సభకు ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ చైర్మన్ జెవి సత్యనారాయణమూర్తి అధ్యక్షత వహించారు. సహకార వేత్త మాజీ శాసనసభ్యులు బ్యాంకు పూర్వ చైర్మన్ మానం ఆంజనేయులు మాట్లాడుతూ, 1916వ సంవత్సరంలో విశాఖపట్నంలో స్థాపించబడిన ఈ బ్యాంకు జాతీయ ఉద్యమ స్ఫూర్తితో నాటి నగర ప్రముఖులు స్థాపించబడిందని స్థాపించిన నాటి నుండి సహకార సూత్రాలకు కట్టుబడి పనిచేస్తూ తన పరిధిలోని సామాన్య మధ్యతరగతి ప్రజలకు చిరు వ్యాపారులకు చేయూతనందిస్తు, ఒక్కరి కోసం అందరూ అందరి కోసం ప్రతి ఒక్కరు అన్న సహకార సూత్రాన్ని ఆధారం చేసుకుని విభిన్న వర్గాలకు సేవలు అందిస్తున్నదని నీతి నిజాయితీలతో ప్రజలకు ముఖ్యంగా డిపాజిటర్లకు సభ్యులకు జవాబుదారీగా వ్యవహరిస్తూ దేశంలోనే బలమైన సహకార అర్బన్ బ్యాంకులలో ఒకటిగా గుర్తింపును పొందిందని గుజరాత్ మహారాష్ట్ర మినహా భారతదేశంలోని నేడు ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు ఆర్థిక కార్యకలాపాల రిత్యా అతిపెద్ద సహకార అర్బన్ బ్యాంక్ గా రూపొందిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ చైర్మన్ మంగమూరి హరిప్రసాద్, కాకతీయ బ్యాంక్ చైర్మన్ డి. ఎల్.కాంతారావు,కుమార్ పంప్స్ అధినేత కొత్త సుబ్రహ్మణ్యం,పట్టణంలోని పలు కోఆపరేటివ్ సొసైటీల సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక చవితి వేడుకలు:

తెనాలి టౌన్ ఆగస్టు 28 (ప్రభాతవార్త): వినాయక చవితి పండుగ సందర్భంగా పట్టణములో వివిధ ప్రాంతాల్లో రకరకాల ఆకృతులలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. వివిఎస్ఆర్ కాలేజ్ ఎదురుగా ఉన్న మహాగణపతి తొలి పూజలు అందుకున్నాడు. 60 అడుగుల భారీ గణపతికి శాస్త్రక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు మహాగణపతిని దర్శించుకుని తొలి పూజలు నిర్వహించారు. అలాగే రజక పేట వద్ద యువత ఆధ్వర్యంలో వినూత్నంగా గణపతి మండపాన్ని ఏర్పాటు చేశారు కాషాయ వస్త్రాలు ధరించిన వినాయకుడు ఆంజనేయస్వామికి ఉపదేశం చేస్తున్నట్టుగా ఉన్నటువంటి ప్రతిమ చూపరులను ఆకట్టుకుంది ఇక్కడ ప్రత్యేకంగా ప్రతి ఏటా మండపాలు ఏర్పాటు చేసి యువకులు, వినాయకునికి పూజలు నిర్వహిస్తారు ఈ సందర్భంగా గణేష్ మండపాల వద్ద భక్తుల రద్దీ నెలకొంది భక్తులు మహిళలు చిన్నారులు పెద్ద సంఖ్యలో గణేష్ మండపాలకు చేరుకొని విఘ్నేశ్వరుని దర్శించుకున్నారు భక్తుల రద్దీ కారణంగా ప్రధాన రహదారులన్నీ పిచ్చిరిసి కనిపించాయి ఈ సందర్భంగా బుర్రిపాలెం రోడ్డులో ఏర్పాటుచేసిన వినాయక మండపాన్ని మాజీ శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ మున్సిపల్ చైర్మన్ తాడిబోయిన రాధిక రమేష్ దంపతులు దర్శించుకున్నారు ఈ సందర్భంగా పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు.




# భక్తుడి సూచనలతోనే అరవింద్ కంటి ఆస్పత్రిలో నేత్రదానం కేంద్రం

## - టిటిడి ఇఒ శ్యామలరావు

**తిరుపతి,ఆగస్టు 28 ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ టిటిడికి ఓ భక్తుడు "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమంలో చేసిన అమూల్యమైన సూచనలతోనే తిరుపతిలోని ఎస్వీ అరవింద్ కంటి ఆస్పత్రిలో నేత్రదానం కేంద్రం ప్రారంభించడం జరిగిందని టిటిడి ఇఒ జె.శ్యామలరావు తెలిపారు. ఈ ఆస్పత్రిలో 80శాతం కంటి సమస్యలకు అత్యల్ప ఖర్చుతో ఆధునిక వైద్యసేవలు అందిస్తున్నారని, హార్వర్డ్ బిజినెస్ స్కూల్ (హెచ్‌బిఎస్)అధ్యయనాలు కూడా అరవింద్ నేత్రాస్పత్రిని సామాజిక ఆరోగ్యసేవల్లో ఆదర్శంగా గుర్తించిందన్నారు. గురువారం ఉదయం అరవింద్‌కంటి ఆస్పత్రిలో నేత్రదాన కేంద్రాన్ని టిటిడి ఇఒ శ్యామలరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఇఒ మాట్లాడుతూ శ్రీవారి భక్తులు,ప్రజలు స్వచ్ఛందంగా నేత్రదానం చేసి ఎంతోమందికి కొత్తజీవితాన్ని అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అరవింద్ ఆస్పత్రి ప్రత్యేక హెల్ప్ లైన్ నంబర్ 9398358828ను విడుదల చేశారు. జాతీయ అంధత్వనివారణ కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 25నుండి సెప్టెంబర్ 8వరకు 40వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు ఎస్వీ అరవింద్ కంటి ఆస్పత్రిలో జరుగుతున్నాయన్నారు. శరీరంలోని అన్ని ఇంద్రియాలలో కంటికి ఉన్న ప్రాధాన్యత అత్యంత ఉత్కృష్టమైనదనిఅన్నారు. 2019లో సిఎం చంద్రబాబునాయుడు దూరదృష్టితో శ్రీవేంకటేశ్వరస్వామి పాదాల చెంత ఆరు ఎకరాల విస్తీర్ణంలో తిరుపతి నగరంలో ఈ సుప్రసిద్ధ కంటి ఆస్పత్రి ప్రారంభించబడినదని గుర్తుచేశారు. మనదేశంలో కంటి మార్పిడి(కార్నియల్ ట్రాన్స్‌ప్లాంటేషన్)కోసం కనీసం ఒక లక్షకళ్ళు అవసరం ఉంటే కేవలం 25వేల కళ్ళే అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

## విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి : మంత్రి గొట్టిపాటి

**విజయవాడ,ఆగస్టు28,ప్రభాతవార్తప్రతినిధి:** వర్షాల్లో ప్రజలకు విద్యుత్తు సరఫరా ఇబ్బంది లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని గొట్టిపాటి రవికుమార్ మంత్రి ఆదేశించారు.విద్యుత్ అధికారులతో ఆ శాఖ మంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాలతో విద్యుత్ సమస్యలు ఎక్కడెక్కడ తలెత్తాయని ఆయన ఆరా తీశారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ఒకటి రెండు చోట్ల మినహా పెద్ద ఇబ్బందులు తలెత్తలేదని అధికారులు ఆయనకు తెలిపారు. ఉత్తరాంధ్రలో నీటి ప్రవాహం అధికంగా ఉన్న ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేసి తగిన జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా & పారిశుధ్య శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నెం. 24/ఎ.ఓ.ఓ.ఐఏ నెం. 647/2025-26 తేది: 22.08.2025
గ్రా.నీ.స & పా.డివిజన్, బాపట్ల వారి కార్యాలయ పరిధిలో DMF గ్రాంట్ ద్వారా చినగంజాం మండలంలో పైప్‌లైన్ మరియు ఇంటి ఇంటికి కుళాయిలు పనికి అంచనా విలువ: రూ.25.00 లక్షలకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడినవి. టెండరు డాక్యుమెంట్లను ఇ-సైటు నందు తేది: 04.09.2025 నుండి అందుబాటులో ఉండును. ఇతర వివరాలను www.apeprocurement.gov.in లో చూడగలరు.
సం/-, కార్యపాలక ఇంజనీరు, గ్రా.నీ.స & పారిశుధ్య డివిజన్, బాపట్ల.
DIPR.NO. 17382/CL/ADVT/1/1/2022-23 తేది: 28.08.2025

DEBTS RECOVERY TRIBUNAL
VISAKHAPATNAM
Gr & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayana Bhawan, Dabagardens, Visakhapatnam-530020.

I.A. No.1531/2025 in I.A. No.1532/2025, in I.A. No.1536/2025 in OA.478/2025

Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules,
State Bank of India, SME, Dondaparthi Branch, Visakhapatnam, Rep.by it's Manager & Authorised Signatory ... Applicant
VS
M/s. Mani Industries, Rep.by it's Proprietrix: Smt. Chapala Raja Mani, and 2 others
To:
1. M/s. Mani Industries, Rep.by it's Proprietrix: Smt. Chapala Raja Mani, W/o. Chapala Sudhakara Rao, Plot No.46 and 43, Gurrampalem Village, APIIC Lands, Pendurthi Mandal, Visakhapatnam - 531173.
2. Smt. Chapala Raja Mani, W/o. Chapala Sudhakara Rao, Proprietrix of M/s. Mani Industries, D.No.7-121/32, Sri Sai Nagar, RR Venkatapuram, Visakhapatnam - 530029.
3. Andhra Pradesh Industrial Infrastructure Corporation Ltd., (APIIC), Rep.by it's Zonal Manager, Regular Zone, APIIC, Visakhapatnam - 530007. Regd. Office: Parishrama Bhavan, 4th Floor, 5-9-58/B, B, Fateh Maidan Road, Basheerbagh, Hyderabad - 500004. Corporate Office: APIIC Towers, Plot No.1, IT Parks, Mangalagiri, Guntur District - 522503.

SUMMONS TO DEFENDANTS BY PAPER PUBLICATION

WHEREAS, I.A. No.1531/2025 in I.A. No.1532/2025, in I.A. No.1536/2025 in OA.478/2025 was listed before Hon'ble Presiding Officer/Registrar on 22/09/2025.
WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons / notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs.1,01,12,531.11 Ps (Application along with copies of documents etc.annexed).
In accordance with sub-section (4) of the section 19 of the Act, you, the defendant are directed as under :-
(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realised by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer/Registrar on 22-09-2025 at 10:30 A.M. failing the application shall be heard and decided in your absence.
Given under my hand and the seal of this Tribunal on this 07th day of July, 2025.
Sd/- Signature of the Officer
Authorised to issue summons

వార్త

నీ తెలివి మనుషులతో నీవే ఎక్కువ తెలివైనవాడిగా, ఎక్కువ చదువుకున్నవాడిగా ఎప్పుడూ ప్రవర్తించకు.

-రోజర్

# విస్తరిస్తున్న వికృత క్రీడ!

ర్యాగింగ్‌ను నిరోధించేందుకు చట్టాలు చేసి,కఠిన చర్యలు తీసుకుంటున్నామని పాలక పెద్దలు ఎంతగా చెప్తున్నా వాటిని పూర్తిగా నిరోధించలేక పోతున్నాయి. తాత్కాలికంగా తగ్గినట్లు కన్పించినా ఈ రాక్షస క్రీడకు శాశ్వతంగా మంగళం పాడలేకపోతు న్నారు. ఈ ర్యాగింగ్‌లతో బాధిత విద్యార్థులు కొన్ని సందర్భాల్లో ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు కూడా ఉన్నాయి. అలాంటి సమయంలో అధికారులు చేసే హడావుడి అంతా ఇంతా కాదు. ఆ తర్వాత యధా విధిగానే మరిచిపోతున్నారు. ఫలితంగా ఈ ర్యాగింగ్ పైకి తగ్గినట్లు కన్పించినా చాపకింద నీరులా విస్తరిస్తూనేఉంది. చాలా మంది విద్యార్థులు ఈ ర్యాగింగ్‌లతో తీవ్ర ఇబ్బం దులు, అవమానాలు ఎదుర్కొన్నా భయపడి బయటకు చెప్పలేకపోతున్నారు. కొన్ని కాలేజీల్లో యాజమాన్యాలకు తెలిసినా చర్యలు తీసుకోలేని నిస్సహాయక పరిస్థితుల్లో ఉన్నారు. బాధిత విద్యార్థులు ధైర్యం చేసి తల్లిదండ్రులకు చెప్పి పోలీసులకు ఫిర్యాదు చేసినప్పుడు మాత్రమే ఇవి వెలుగు చూస్తున్నాయి. తాజాగా నిజామాబాద్ జిల్లాలో జూనియర్‌పై ఐదుగురు సీనియర్లు,ర్యాగింగ్ చేసిన ఉదం తం వెలుగు చూసింది. అర్ధరాత్రి వైద్యకళాశాల హాస్టల్‌కు పిలిపించి ఆ విద్యార్థిని బెదరించి ర్యాగింగ్ చేశారు. భయ భ్రాంతులకు గురైన ఆ విద్యార్థి నిజామాబాద్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. సంఘటన వెలుగు చూడడంతో కళాశాల ప్రిన్సిపల్ ఆధ్వ ర్యంలో యాంటీ ర్యాగింగ్ కమిటీ సోమవారం విచారణ జరిపి పోలీసు నివేదిక ఆధారంగా ఐదుగురు సీనియర్ విద్యార్థులపై ఆరు నెలల పాటు సస్పెన్షన్ విధించింది. వారికి కళాశాల హాస్టల్ సదుపాయాన్ని శాశ్వతంగా రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. వాస్తవంగా ప్రతి కాలేజీలోనూ ఈ ర్యాగింగ్ నిరోధించేందుకు కమిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. పటిష్టమైన నిఘా వేసి ర్యాగింగ్ జర గకముందే పసిగట్టి చర్యలు తీసుకోవాల్సిన కమిటీలు బాధితులు పోలీసు స్టేషన్‌కు వెళ్లిన తర్వాత కానీ చర్య లకు ఉపక్రమించలేకపోతున్నారు. అంతకుముందు గతం లో నల్గొండ జిల్లాలో జరిగిన సంఘటన కూడా ఇందుకు అద్దం పడుతున్నది. పోలీసులకు ఫిర్యాదు చేసిన తర్వా తనే ఆ సంఘటన కూడా వెలుగు చూసింది. తనను గది లోకి పిలిపించి దాదాపు రెండుగంటలకుపైగా మోకాళ్లపై కూర్చోబెట్టి బట్టలు విప్పించి సెల్‌ఫోన్‌లో వీడియో తీశా రని, గుండు గీసేందుకు కూడా ప్రయత్నించారని బాధిత విద్యార్థి ఆరోపించాడు. వాష్‌రూమ్ పేరుతో సీనియర్ల నుండి తప్పించుకొని జరిగిన అవమానాన్ని తన తండ్రికి ఫోన్ ద్వారా చెప్పడంతో ఆయన పోలీసులకు సమాచా రం అందించడంతో వారు వచ్చి కాపాడినట్లు ఆ విద్యార్థి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఆలస్యంగా స్పందించిన పాలకపెద్దలు విచారణకు ఆదేశించి కారకు లైన ఆరుగురు విద్యార్థులను యేడాదిపాటు కాలేజీ నుంచి సస్పెండ్ చేసినట్లు ప్రకటించారు.వారికి శాశ్వతంగా హాస్ట ల్‌లో వసతి ఇవ్వకూడదని కూడా నిర్ణయించారు. ఇలాం టి సంఘటనలు జరుగుతున్నప్పుడు కేసులు నమోదు చేయడం కొంతమేరకు చర్యలు తీసుకుంటున్నందువల్లనే ర్యాగింగ్ తగ్గుముఖం పట్టిన మాట వాస్తవమే కావొచ్చు. కానీ ఇది పూర్తిగా సమిసిపోలేదు. కొత్తగా అడుగుపెట్టిన వారికి బెరుకు, భయం పోగొట్టి పరిచయం చేసుకునే వినోద కార్యక్రమం కొందరి విద్యార్థుల కారణంగాప్రాణాం తక వికృతకేళిగా మారిపోయింది. ఎన్నో వ్యయప్రయాస లకు ఓర్చి ఇంటర్మీడియేట్ విద్యను పూర్తి చేసుకొనిఎంతో భవిష్యత్‌ను ఊహించుకుంటూ ప్రొఫెషనల్ కాలేజీల్లో అడుగుపెట్టే విద్యార్థులు ఎదురయ్యే అవమానాలు భరిం చలేక కొందరు తమలోతాము కుమిలిపోతుండగా మరి కొందరు అర్ధాంతరంగా ఏకంగా ప్రాణాలు తీసుకుంటున్నా రు. అశ్లీలసాహిత్యం,నీలిచిత్రాలు,మత్తుపదార్థాలు,మద్యం, ఇతర బలహీనతలు కూడా ఈ సంస్కృతిని మరింతగా రెచ్చగొడుతున్నాయి. పాశ్చాత్య సంస్కృతి విషవలయంలో చిక్కుకొని ఆలోచనారహితంగా వీరుచేస్తున్న ఈ ర్యాగింగ్ ను సున్నిత మనస్కులు తట్టుకోలేకపోతున్నారు. ఈ ర్యాగింగ్ క్రీడకు వెరసి కొందరు ఏకంగా విద్యాభ్యాసానికే స్వస్తి చెప్పిన సంఘటనలు కూడా ఉన్నాయి. మొత్తం మీద రాష్ట్రంలోనేకాక దేశవ్యాప్తంగా ఈ ర్యాగింగ్ శృతి మించడంతో ఉన్నతస్థాయిలో ఆనాడే చర్చలు జరిగాయి. దీన్ని ఆపకపోతే మరిన్ని పసిప్రాణాలు బలయ్యే ప్రమా దం ఉందని సర్వత్రా ఆందోళన వ్యక్తమైంది. ఈ దశలో కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ కలిగిం చుకొని ర్యాగింగ్ నిరోధక చర్యలు చేపట్టాల్సిందిగా ప్రొఫె షనల్ విద్యాసంస్థలకు, విద్యాలయాలకు లేఖలురాసింది. ఆ మేరకు 1997లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభు త్వం సమగ్రమైన చట్టానికి రూపకల్పన చేసింది. 1997 మార్చి 18న రాష్ట్ర శాసనసభ ఆమోదించిన ర్యాగింగ్ చట్టం ప్రకారం వేధింపులకు గురిచేస్తే తీవ్రమైన శిక్షలు ఖరారు చేశారు.అయినా ఈ రాక్షసక్రీడ చాపకింద నీరులా కొనసాగుతూనే ఉన్నది. ప్రాణసమానంగా పెంచుకున్న తమ బిడ్డ కళ్లముందే చదువు సంస్కారం ఉందనుకున్న కొందరు వింతపశువుల వికృత చేష్టలకు బలైపోతే ఆ గర్భశోకం వర్ణనాతీతం. ముఖ్యంగా ర్యాగింగ్ చేసేటప్పు డు ప్రత్యక్ష సాక్షులు ఉండే అవకాశం లేదు. ఉన్నా వారు న్యాయస్థానాల ముందుకు వచ్చి సాక్ష్యాలు చెప్పడానికి ఇష్టపడరు. అందువల్ల కోర్టుల్లో రుజువు కాదనే ధైర్యంతో ఇలాంటి చర్యలకు ఒడిగడుతున్నారు. ఈ విషయంలో పాలకపెద్దలు న్యాయనిపుణులతో మరింత లోతుగా చర్చించి చట్టానికి మరింత పదును పెట్టాలి. ఈ జాడ్యం విద్యార్థుల జీవితాలను కబళించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి.


# బీటలు వారుతున్న తెలుగు భాషా వైభవం

తెలుగు భాష కేవలం మాట్లాడుకోవడానికే తప్పమరే ఇతర అవసరాలకు పనికి రాకుండాపోవడానికి మనం మన భాషపట్ల ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యమే కారణమవుతున్న సంగతిని విస్మ రించరాదు. మన దేశంలోనే కాకుండా ప్రపంచంలోని పలు దేశాల్లో మాతృభాషలు అంతరించిపోతున్నాయి. భారత దేశంలో జాతీయ భాష హిందీతో పాటు పలు ప్రాంతీయ భాషలు మనుగడలో ఉన్నాయి. అయితే ఆంగ్ల భాషపట్ల మక్కువతో పలు ప్రాంతీయ భాషలు తిరస్కరణకు గురౌతున్నాయి.శతాబ్దాల చరిత్రగల చక్కనైన తెలుగు భాష ఆంగ్ల భాషా వికాసంతో వెలవెలబోతున్నది. తెలుగు భాష మాట్లాడడం తెలుగు వారికి నామోషీగా మారడం దురదృష్టకరం. అందమైన అక్షరాలతో, మల్లెతీగలా మనసుకు హత్తుకుని, అల్లుకుపోయే మృదు మధురమైన తెలుగు భాషా పరిమళాన్ని ఆస్వాదించలేకపోవడం దురదృష్టకరం. తెలుగు భాష మన మాతృభాష అని చెప్పుకోవడంలోనే తెలుగు వారి గౌరవం వికసిస్తుంది. ఈ సత్యాన్ని మరచి, మన భాషను మనమే చిన్నబుచ్చడం, అవహేళన చేయడం కుసంస్కారం.



సుంకవల్లి సత్తిరాజు

ప్రజల మధ్య సంబంధాలు నెల కొల్పడానికి, వారి సంస్కృతీ సాంప్రదాయాలను, ఆచార వ్యవహా రాలను అవగతం చేసుకోవడానికి అవసరమైన భావ వ్యక్తీకరణకు విని యోగించే అర్థవంతమైన మాధ్య మాన్ని 'భాష' అని నిర్వచించవచ్చు. భాషలు వివిధ దేశాల,ప్రాంతాల ప్రజల చరిత్రను, గుర్తింపును విశ్వ వ్యాప్తం చేస్తాయి. తమ చరిత్రను విస్తరింపచేయడానికి,వివిధ ప్రాంతాల ప్రజలతో సాన్నిహిత్యం పెంపొందించుకోవడానికి,తమ వార సత్వ ఔన్నత్యాన్ని ప్రపంచం నలుదిశలకు చాటి చెప్పడా నికి ప్రతీ భాషకు లిపి అవసరం. లిపి లేని భాషలను గ్రంథస్థం చేయలేము కనుక, కాలక్రమంలో అలాంటి భాష లు కనుమరుగుకాక తప్పదు. దురదృష్టవశాత్తూ ప్రపంచం లో అతికొద్ది భాషలు మాత్రమే ప్రజలు విరివిగా ఉపయోగి స్తున్నారు. ఆంగ్లం, మాండరిన్ చైనీస్,హిందీ,స్పానిష్,ఫ్రెంచ్ వంటి భాషలు ప్రపంచంలో అధికసంఖ్యాక ప్రజలు మాట్లా డుతున్నారు. భారత దేశంలో వివిధ ప్రాంతాల్లో భిన్నమైన భాషలు మాట్లాడే ప్రజలున్నారు. అయితే ఆంగ్లభాష ప్రపం చాన్ని శాసిస్తున్న వర్తమాన పరిస్థితుల నేపథ్యంలో భారత దేశంలో కూడా పలు ప్రాంతీయ భాషలు అంతరించిపోయే ప్రమాదం ఏర్పడింది. అందులో తెలుగు భాష ఒకటి. తెలుగుభాష రాయడం నేటితరం ఇప్పటికే మరచిపోయింది. తెలుగు భాష మాట్లాడంలో కూడా ఆంగ్ల భాషను మిళితం చేస్తున్నారు. పర భాషా సంగమంతో మిశ్రమంగా మారిన తెలుగు భాష తన స్వచ్ఛతను కోల్పోతున్నది.ఆంగ్లం మాట్లా డితేనే తమ స్థాయి పెరుగుతుందనే మూర్ఖ భావజాలం వ్యాపించడం దురదృష్టకరం. తెలుగు మాట్లాడే వ్యక్తులు కూడా తెలుగు భాష పట్ల అయిష్టత ప్రదర్శించడం ఆంగ్ల భాషకు అగ్రతాంబూలమివ్వడం దేనికి సంకేతం? మారు తున్న కాలానికనుగుణంగా ఆంగ్లాన్ని నేర్చుకోవడం తప్పని సరి. విద్యా, ఉద్యోగ సంబంధిత వ్యవహారాల్లో ఆంగ్ల భాష ప్రాధాన్యతను విస్మరించలేం. అయితే ఇంట్లో కూడా ఆంగ్ల భాషలోనే మాట్లాడుకోవడం, తమ పిల్లలు కూడా ఆంగ్లంలో మాట్లాడితే ఆనందపరవశులు కావడం మరీ విడ్డూరం. నగ రాల్లోనే కాదు కుగ్రామాల్లో కూడా తెలుగు భాషా వికాసం మోడు వారిపోతున్న విషయం తెలుగు భాషాప్రియులకు ఆశనిపాతం. ఆంగ్ల భాషా వ్యామోహం అమృతతుల్యమైన, అత్యంత అర్థవంతమైన తెలుగు భాషను క్షీణింప చేయడం బాధాకరం. అందమైన అక్షరాల పొందికతో అత్యద్భుతంగా రూపకల్పన చేయబడ్డ రమణీయమైన ప్రాచీన భాషతెలుగు. క్రీ.పూ 400 సంవత్సరాల క్రితమే తెలుగు భాష మనుగడ లో ఉన్నట్టుగా అనేక శిలాశాసనాలు తేటతెల్లం చేస్తున్నా యి. తెలుగు భాషలో ఎన్నో మండలికాలు,యాసలు ఉన్నా యి. ప్రపంచవ్యాప్తంగా వేలాది భాషలు సజీవంగా ఉన్నప్ప టికీ, కేవలం కొన్ని వందల భాషలకు మాత్రమే లిపి ఉన్నది. ఎన్నో భాషలు అంతరించిపోయాయి. మరెన్నో భాషలు కేవలం మాట్లాడుకోవడానికి మాత్రమే ఉపయోగప డుతూ, లిపి లేకుండా పోయాయి. ఇంకొన్ని భాషలు అంత రించడానికి అతి దగ్గరలో ఉన్నాయి.మన భారతదేశంవిభిన్న భాషలకు నిలయం. భాషా వైవిధ్యంగల భారతీయ సమా జంలో కొన్ని రాష్ట్రాల్లోని భాషలు వాటికున్న ప్రాచీన చారి త్రక నేపథ్యం ఆధారంగా ప్రాచీన హోదా సంపాదించాయి. అందులో తెలుగు భాష ఒకటి. తెలుగు భాషకు ప్రాచీన హోదా దక్కడంలో ఆలస్యమైనా తుదకు ఆ మైలు రాయిని కూడా అధిగమించి,అనుకున్న లక్ష్యం సాధించడంలో సఫలీ కృతమైనది. తెలుగు ప్రజలు వేర్వేరు ప్రాంతాల్లో నివసిస్తు న్నప్పటికీ, వేర్వేరు యాసల్లోభాషను వినియోగిస్తూ, భావా న్ని వ్యక్తీకరిస్తున్నప్పటికీ, వారంతా తెలుగు భాష మాట్లాడే




ప్రజలే. ప్రాంతాలు వేరైనా తెలుగు వారంతా ఒక్కటే. తెలుగు భాషకున్న వైభవం చరిత్ర చాటి చెబుతున్నది. త్రిలింగ అనే పదం నుండి 'తెలుగు' ఏర్పడిందని పరిశోధ కుల అంచనా. కొన్ని ప్రాచీన గ్రంథాల్లో తెలుగు పదాలు ఉన్నట్టు అంచనా. శాతవాహనులకు ముందునుంచే తెలుగు ఉనికిలో ఉందని, కృష్ణ,గోదావరి నదీ పరివాహక ప్రాంతా ల్లో నివసించే ప్రజలు తెలుగు మాట్లాడే వారని కొంతమంది అభిప్రాయం. 11వ శతాబ్దంలో తెలుగు ముద్రితమైనదని కొందరు, తెలుగు భాష 2400 సంవత్సరాల క్రిందటే అస్తిత్వంలో ఉందని మరికొందరు చెబుతారు. ఏది ఏమైన ప్పటికీ తెలుగు భాషకు అత్యంత ప్రాచీన చరిత్ర, వైభవం ఉన్న మాట వాస్తవం. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో అధికార భాషగా చెలామణీ అవుతూ, హిందీ,బెంగాలీ వంటి భాషల సరసన ఒకటి కంటే ఎక్కువ ప్రాంతాల్లో మాట్లాడే భాషగా తెలుగు భాష ప్రాచుర్యంలోకి వచ్చింది. ఇతర దేశా ల్లోని తెలుగు వారు తెలుగును గౌరవిస్తుంటే, తెలుగునేలపై తెలుగు అపహాస్యానికి గురౌతున్నది. తెలుగు మాట్లాడడం నేరమన్న భావన ప్రబలడం హాస్యాస్పదం. మాతృభాషను గౌరవించడం మన కర్తవ్యం. తెలుగు భాషా పరిరక్షణ ప్రతీ తెలుగు వాడి బాధ్యత. తెలుగుదనాన్ని ఆస్వాదించకుండా కేవలం ఆంగ్లాన్ని నెత్తిన పెట్టుకుని ఆరాధించడం భావ దారిద్ర్యం అనక తప్పదు. భారతదేశం గుర్తించిన ఆరు ప్రాచీన భాషల్లో తెలుగు కూడా ఒకటి. కన్నడ, ఒడియా, మలయాళం, సంస్కృతం వంటి భాషలతో పాటు తెలుగు అత్యంత ప్రాచీన భాషగా గుర్తింపబడింది. రాబోవు కొద్ది కాలంలో మన దేశంలో హిందీ, మళయాళం, తమిళం, బెంగాలీ వంటి కొద్దిభాషలు మాత్రమే మిగులుతాయి.తెలుగు భాష కేవలం మాట్లాడుకోవడానికే తప్పమరే ఇతర అవసరా లకు పనికి రాకుండాపోవడానికి మనం మన భాష పట్ల ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యమే కారణమవుతున్న సంగతిని విస్మ రించరాదు. మన దేశంలోనే కాకుండా ప్రపంచంలోని పలు దేశాల్లో మాతృభాషలు అంతరించిపోతున్నాయి. భారత దేశంలో జాతీయ భాష హిందీతో పాటు పలు ప్రాంతీయ భాషలు మనుగడలో ఉన్నాయి. అయితే ఆంగ్ల భాష పట్ల మక్కువతో పలు ప్రాంతీయ భాషలు తిరస్కరణకు గురౌతు న్నాయి.శతాబ్దాల చరిత్రగల చక్కనైన తెలుగు భాష ఆంగ్ల భాషా వికాసంతో వెలవెలబోతున్నది. తెలుగు భాష మాట్లా డడం తెలుగు వారికి నామోషీగా మారడం దురదృష్టకరం. అందమైన అక్షరాలతో, మల్లెతీగలా మనసుకు హత్తుకుని, అల్లుకుపోయే మృదు మధురమైన తెలుగు భాషా పరిమళా న్ని ఆస్వాదించలేకపోవడం దురదృష్టకరం. తెలుగు భాష మన మాతృభాష అని చెప్పుకోవడంలోనే తెలుగు వారి గౌరవం వికసిస్తుంది. ఈ సత్యాన్ని మరచి, మన భాషను మనమే చిన్న బుచ్చడం,అవహేళన చేయడం కుసంస్కారం. తెలుగు భాష చాలా ప్రాచీనమైనదైనప్పటికీ తెలుగులో పురాణైతిహాసాలు ,పాఠ్యాంశాలు గ్రాంథిక భాషలో లిఖించ డం వలన అవి సామాన్య జనవాహినికి చదవడానికి కష్ట సాధ్యంగా ఉండేవి. కవివర్యులకు, రచయితలకు మాత్రమే గ్రాంథిక భాష సౌలభ్యంగా ఉండేది. ఇలాంటి అర్థం కాని సంస్కృత పదాలతో, పద్యాలతో కొరకరాని కొయ్యగామారి, తెలుగు జనాలకు దూరమౌతున్న తెలుగును సామాన్యుల కు, విద్యార్థులకు అర్థవంతమైన పద్ధతిలోవ్యవహారిక శైలిలో రూపొందించి, తెలుగుభాషను తెలుగు హృదయాలకు చేరు వ చేయాలన్న తపనతో విశేష కృషి చేసిన గిడుగురామ్మూర్తి తెలుగు భాషాభిమానులకు అత్యంత ప్రీతిపాత్రుడు.'గిడుగు' తెలుగు వ్యావహారిక భాషోద్యమం తెలుగు భాషకు గొడుగు పట్టింది. తెలుగు ప్రజలకు చేరువైనది. గ్రామీణ నేపథ్యం గల తెలుగు జనాలకు సైతం తెలుగు వ్యావహారిక భాష అమృతతుల్యంలా అగుపించింది. తెలుగు భాషను వ్యావహా రిక శైలిలో తెలుగు ప్రజలకు చేరువకావడానికి గిడుగు వేంకట రామ్మూర్తి చేసిన అనితర సాధ్యమైన, అనిర్వచనీ యమైన సేవలకు గుర్తింపుగా ఆయన జయంతి ఆగష్టు 29 వ తేదీని "తెలుగు భాషాదినోత్సవం"గా జరుపుకోవడం గిడుగు వారి పట్ల తెలుగు వారికున్న అపారమైన గౌరవాని కి నిదర్శనం. అయితే నేటితరం తెలుగు భాష పట్ల చూపు తున్న నిర్లక్ష్యం, నిర్లిప్తత తెలుగు జాతి ప్రాచీన వారసత్వ ఔన్నత్యానికి గొడ్డలిపెట్టు.ఆంగ్ల భాషను అభ్యసించడం అవ సరం. అంతర్జాతీయ భాషగా ఉద్యోగావకాశాలకు అనుగు ణంగా ఆంగ్లభాషను నేర్చుకుంటూనే,తెలుగు భాషనుకూడా కొనసాగించాలి. తెలుగు ఖ్యాతిని ఇనుమడింప చేయాలి. ●



అతి సామాన్యమైన జీవితం గడపడానికి ఆసక్తి, అధికమైన ఆలోచనాశక్తి గొప్పవారి జీవిత సూత్రాలు.

వి.జాన్సన్



అధర్మంగా ఆర్జించిన సంపాదనతో ఆచరించిన సత్కర్మలు సత్ఫలితాలనివ్వవు.

ఆస్కార్‌వైల్డ్

# ఉద్యోగాల కల్పనలో ఇక ఎఐదే కీలకపాత్ర

ఎస్.సీతారామయ్య

దేశంలో రానున్నకాలంలో ఉద్యోగాల స్వరూపమే అనూ హ్యంగా మారిపోయే పరిణామాలు కనిపిస్తున్నాయి. ఇది వరకు డిగ్రీలుంటే కానీ సరైన ఉద్యోగాలు రాని పరిస్థితి ఉండగా,ఇప్పుడు సాంకేతిక నైపుణ్యం ముందు డిగ్రీలు చిన్న బోతున్నాయి. దేశంలో ఎఐ(కృత్రిమ మేధ) నైపుణ్యాలకు డిమాండ్ పెరుగుతోంది. ప్రపంచ స్థాయిలో 88శాతంవరకు ఎఐ ప్రోగ్రాములు అమలవుతున్నాయి. ఉత్పాదక ఆధారిత ఎఐ శిక్షణ నమోదులో అమెరికా, భారత్ దేశాలు ముందుం డడంతో ప్రపంచవ్యాప్తంగా ఎఐ నైపుణ్యాలకు డిమాండ్ పెరిగింది. జనరల్ ఎఐ శిక్షణను పెంచడంలో కార్పొరేట్ సంస్థలు ముందుంటున్నాయి. ఈ కార్పొరేట్ సంస్థలకు ప్రపంచ వ్యాప్తంగా 14 మిలియన్ల కన్నా ఎక్కువ మంది ఉద్యోగులు ఉన్నారు. జనరల్ ఎఐ వినియోగం ప్రస్తుతం అన్ని రంగాల్లో పెరుగుతోంది. అందుబాటులో ఉన్న సమా చారాన్ని వినియోగించుకుని సరికొత్త చిత్రాలు, పాఠ్యాంశా లు, సంగీతం తదితర అంశాలను సృజించే వ్యవస్థలను జనరేటివ్ ఎఐగా వ్యవహరిస్తున్నారు. ఎఐ నైపుణ్యానికి సంబంధించి దేశంలో 67 కంపెనీలు కొత్త విచిన్న నైపుణ్య ప్రతిభపై దృష్టి సారిస్తున్నాయి. 2030 నాటికి దేశంలో 17 కోట్ల కొత్త ఉద్యోగాలు సృష్టించబడగా, మరోవైపు 9.2 కోట్ల ఉద్యోగాలు కోల్పోవాల్సి వస్తుందని, అలాగే ప్రపంచంలో 170 మిలియన్ కొత్త ఉద్యోగాలు సృష్టించబడగా, 92 మిలి యన్ ఉద్యోగాలు కోల్పోవడమవుతుందని వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యుఇఎఫ్) నివేదిక వెల్లడించింది. కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో భారతీయ కంపెనీలు ప్రపంచాన్ని అధిగమించేందుకు సిద్ధంగా ఉన్నాయి.ఎఐ, రోబోటిక్స్,ఎనర్జీ టెక్నాలజీ వంటిరంగాల్లో భారీగా పెట్టుబడులు పెడుతున్నా యి. దేశంలో బిగ్ డేటా, ఎఐ, మెషిన్లెర్నింగ్, సైబర్ నిర్వ హణ వంటి ఉద్యోగాలు దేశంలో వృద్ధి చెందే అవకాశాలు కనిపిస్తున్నాయి. భారత దేశంలోని ఐటి రంగం ప్రస్తుతం 5.4 మిలియన్ మందికి ఉద్యోగాలు కల్పిస్తోంది. 2030 నాటికి ఈ సంఖ్యను 10మిలియన్ వరకు రెట్టింపు చేయా లన్న టార్గెట్ ఉండగా, కేవలం 7.5మిలియన్ వరకే సాధిం చగలమని ఆయా రంగ నిపుణులు చెబుతున్నారు. దీనికి కారణం ఎఐ విస్తరించడంవల్ల ఇప్పుడున్న ఉద్యోగాలు పోతా యన్న భయం వెంటాడుతుండడమే. ప్రస్తుతం ఈ వృద్ధి అంతా డిజిటల్ సాంకేతికత వైపు దూసుకెళ్తోంది. ఎఐ, క్లౌడ్ కంప్యూటింగ్,ఆటోమేషన్ తదితర సాంకేతిక ప్రక్రియలుపారి శ్రామిక, వాణిజ్యసంస్థల ప్రోత్సాహంతో విస్తరిస్తున్నాయి. ఇది వరకటి 10 మిలియన్ ఉద్యోగాల టార్గెట్ను 7.5 మిలి యన్ ఉద్యోగాలకు సవరించినప్పటికీ, ఉద్యోగాల రాశి కన్నా నైపుణ్యం, నాణ్యతలకు పట్టంకడుతున్నారు. ఎఐ, ఆటోమే షన్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు ఉద్యోగాల నియామక ప్రక్రియలను క్రమబద్ధంచేస్తున్నాయి. ఈ మార్పు లు,అత్యంత విలువైన సాంకేతిక సేవలు,నూతన ఆవిష్కరణ లవైపు దేశాన్ని ముందుకు నడిపిస్తున్నాయి. ఈ ఆధునిక సాంకేతిక నైపుణ్య ప్రక్రియలను అందిపుచ్చుకోగలిగితేనేఇప్పు డు ఉద్యోగాలు లభిస్తాయి.ఈమేరకు ఉద్యోగ అవ కాశాలు 80శాతంవరకు సాంకేతిక నిపుణులతో 2025-26 నాటికి 20వరకు పెరుగుతాయని ఐటి రంగవర్గాలు పేర్కొంటున్నా యి. అత్యంత ఆధునిక సాంకేతికతల వల్ల 2030 నాటికి దేశంలో 150బిలియన్ డాలర్ల వరకుఆర్థిక ప్రయోజనం సిద్ధి స్తుందని అంచనావేస్తున్నారు.జనరేటివ్ ఎఐ వంటిసాంకేతిక తలే ఐటిరంగంలో 2030 నాటికి రెండు మిలియన్ల వరకు కొత్తఉద్యోగాలను సృష్టిస్తాయని నివేదికలవల్ల తెలుస్తోంది. ●

# ప్రజావాక్కు



## అన్యమతస్థుల ప్రవేశం

**ఇటీవల** కేరళలోని ప్రసిద్ధ గురువాయూర్ శ్రీకృష్ణ దేవాల య కోనేరులో జాస్మిన్ జప్ఫర్ అనే అన్యమతస్థురాలు కాళ్లు కడుగుతూ వీడియో రీల్స్ చిత్రీకరించటం ఘోర మైన తప్పిదం. గురువాయూర్ శ్రీకృష్ణ ఆలయంలోకి హిందువులకు తప్ప ఇతర మతస్థులకు ప్రవేశం లేదు. గురువాయూర్ దేవస్థానం కట్టుబాట్లను అతిక్రమించిన సదరుయువతిపై కోనేరును అపవిత్రం చేసిందని పోలీసు లకు ఆలయ అధికారులు ఫిర్యాదు చేశారు.కేరళ హైకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా ఆలయప్రాంగణంలోకి ఇతర మతా న్నిఆచరించే ఆ యువతి ఫొటోలు,వీడియోలు చిత్రీ కరిం చటం ఆలయ మర్యాదలను దెబ్బతీసే దురుద్దేశ ప్రయ త్నంగా చెప్పవచ్చు. దేవాలయంలోకి అన్యమత స్థులకు ప్రవేశంలేనప్పుడు హిందువులు కాని వారువచ్చి వీడియో లు తీసుకోవటం ప్రతి హిందువు ఖండించాలి.

- కప్పగంతు వెంకట రమణమూర్తి, సికింద్రాబాద్

## విద్యార్థుల కిరాతకం

**ఇటీవల** ఏపిలో ఒక ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలో చదు వుతున్న విద్యార్థిపై సహచర విద్యార్థులు తోటి దళిత విద్యార్థిపైవ్యవహరించిన తీరువారి రాక్షసతత్వాన్ని, నిర్భ యత్వాన్ని తెలుపుచున్నది.వారు పిల్లలా లేక రౌడీల అని పిస్తోంది.ఆ విధమైన పనులు వారు ఎక్కడ చూస్తున్నారో ఆశ్చర్యం వాటిని ఆ చిన్న వయస్సులో ఎలా చేస్తున్నారో భయం కలుగుతోంది. ఉత్తమ బోధన, సదుపాయాలతో పాటువారి క్రమశిక్షణ,తీరుతెన్నులు వారుభవిష్యత్ రాణిం పునకు మూలమవుతుంది. ఈ విషయం అధ్యాపకులు వారిపై నిఘాఉంచాలి.చిన్న విషయమైన యాజమాన్యా నికి తెలియచేయాలి. లేనిచోట కొందరు ఉపాధ్యాయు లపై కూడా తిరగబడే సంఘటనలు జరిగాయి.

- బొల్లోజు మేఘానాథం, విశాఖపట్నం

## గ్రామీణ రహదారులకి మోక్షం ఎప్పుడు?

గత వైకాపా ప్రభుత్వ హయాంలో రహదారులను పట్టిం చుకోకపోవడంతో పశ్చిమ గోదావరి జిల్లా ఆత్రిలి మండల పరిధిలోనిఈనుదాళ్ళపాలెం గ్రామ ప్రధానరహదారి మీదు గా రహదారులు అధ్వాన్నంగా మారడంతోపాటు తరుచు గుంతలు, తెలిదేం కంకరస్థ వాహనదారులు ప్రయాణం చేస్తూ ప్రమాదాల బారినపడుతున్నారు.

- డి.వెంకటరెడ్డి, ప.గో జిల్లా

## సాంకేతికతతో పెరుగుతున్న నేర ప్రవృత్తి

ప్రపంచ వివాహ దినోత్సవం రోజునే ఓ దుర్మార్గపు భర్త అయి దు నెలలగర్భిణిని క్రూరాతి కూరంగా చంపి శరీరాన్ని ముక్కలు ముక్కలుగా నరికి తీసుకెళ్ళి మూసీ నది ప్రవాహంలో పడవేసి తన భార్య కనిపించడం లేదని అమాయకంగా పోలీసు రిపోర్టు యిచ్చాడు. పోలీసులు తమదైన రీతిలో ఆరా తీయగా నిజాన్ని వెళ్ళగక్కాడు. పురాణాల్లో రాక్షసులు కూడా యింత రాక్షసంగా ప్రవర్తించ లేదేమో. మరొక సంఘటనలలో భార్యలు భర్తలను అనేక నూతన పద్ధతులలో అంతమొందిస్తున్నారు. మొన్న ఒక 14 ఏళ్ళ బాలుడు పక్కింటి 12 ఏళ్ల అమ్మాయిని పదునైన కత్తితో అనేకసార్లు పొడిచి చంపేసాడు. సామాజిక వ్యవస్థలు రానురాను అస్తవ్యస్తం అవుతున్నాయి. పవిత్రమైన బంధాలు కలుషితం అవుతున్నాయి. పెరుగుతున్న సాంకేతికత, పిల్లలకు సెల్‌ఫోన్లకు అలవాటు చేయడం,అందులో వాళ్లేం చూస్తున్నారో తల్లిదండ్రులు గమనించకపోవడంవల్ల నేరప్రవృత్తి పెద్దలలోనూ పిల్లలలోనూ అలవడుతోంది.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చెయ్యాలి

కరీంనగర్ పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలందరికీ ఇవ్వాలని, కొద్దిమందికి మాత్రమే ఇస్తామని ప్రభు త్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే పంపించేసి లబ్ధిదారులకు ఇవ్వాలి.డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వకపోవడం తోలబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు.గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం మూలంగా డబుల్ బెడ్ రూమ్ఇండ్లు శిథిలావస్థలోకి చేరాయని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు చింతకుంట, ఆరెపల్లి, ఎలగందుల ఖాజీపూర్ ఇవ్వాలని కోరారు.

- సింగు లక్ష్మీనారాయణ చింతకుంట, కరీంనగర్

## కార్పొరేట్ వైద్యం అందని ద్రాక్షే

రాష్ట్రాలలో పరిశ్రమలు ఎన్ని ఉన్నాయో అంతకంటే ఎక్కువ చిన్న పెద్దా ఆసుపత్రుల సంఖ్య ఉంది. కార్పొరేట్ హాస్పిటల్స్ అన్నీ ప్రతీరోజు రోగులతో కిటకిటలాడిపోతున్నాయి. ప్రతీ చిన్న నలతకు నవాలక్ష పరీక్షలు చేయించుకు రమ్మని డాక్టర్లు రాస్తు న్నారు. ఈపరీక్షలు, డాక్టర్ల, ఫీజులు అన్నీకలిపి వేలు లక్ష ల్లో బిల్లులు చెల్లించవలసి వస్తోంది. డాక్టర్లు ఎంత బిజీగా ఉన్నా రంటే పేషెంట్లతో ఓపిగ్గా మాట్లాడరు. అర నిముషం లోపలే మందుల చీటీ రాసిచ్చి పంపేస్తారు.

-ఎన్.రామారావు, నల్గొండ

# అణుబాంబు నీడలో మానవ జీవితం!



రామ కిష్టయ్య సంగన భట్ల

ప్రపంచ చరిత్రలో అణుశక్తి మానవ మేధస్సు ఆవిష్కర ణకు ప్రతీకగా నిలిచినప్పటికీ, అదేశక్తి మానవ నాగరికతను నాశ నం చేసే భయంకర శక్తిగా కూడా పరిణమించింది. ప్రపంచ శాంతి, మానవ రక్షణ, పర్యావరణ పరి రక్షణ అనే అంశాలు నేటి యుగం లో అత్యంతప్రాధాన్యం సంతరిం చుకున్నాయి. అణు ఆయుధాలు మానవజాతికి శక్తి, ఆధిపత్యం, సాంకేతిక ప్రగతి చిహ్నాలుగా భావించబడినా వాటి విధ్వం సకర శక్తి ప్రపంచాన్ని పునరావృతంగా ఆలోచించేలా చేస్తోం ది. అందుకే ప్రతి సంవత్సరం ఆగస్టు 29న అంతర్జాతీయ అణుపరీక్షల వ్యతిరేక దినోత్సవం జరుపుకుంటారు. 1991 లో కజిఖిస్తాన్‌లోని సెమిపాలటిన్స్క్ అణు పరీక్షా క్షేత్రం మూతపడిన రోజు గుర్తింపుగా ఐక్యరాజ్య సమితి 2009 డిసెంబర్ 2న తీర్మానం ఆమోదించి ఈ దినోత్సవాన్ని ప్రపంచానికి పరిచయం చేసింది. ఈ నిర్ణయం అణు పరీ క్షలు మానవ జాతిపై మోపిన విపరీతమైన దుష్పరిణామా లను స్మరింపజేయడమే కాక భవిష్యత్తులో అణు ముప్పు లను నివారించే ప్రయత్నాలకు ఒక బలమైన ఆహ్వానం. ప్రపంచ చరిత్రలో అణు పరీక్షల మొదటి దృశ్యం 1945 జూలై 16న అమెరికా న్యూ మెక్సికోలోని అలమోగోర్డోలో ట్రినిటీ పేరిట జరిగిన ప్రయోగమే. తరువాత అదే సంవ త్సరం జపాన్‌పై హిరోషిమా, నాగసాకిపై అణు బాంబులు ప్రయోగించబడినప్పుడు ప్రపంచం అణుశక్తి భయానకతను ప్రత్యక్షంగా చూచింది. ఆ ఘోర వినాశనం లక్షలాది ప్రాణా లను బలి తీసుకున్నదే కాక తరతరాల పాటు ఆప్రాంతాల్లో వికలాంగత్వం, కేన్సర్లు, పర్యావరణ కాలుష్యం వంటి అప రిమిత కష్టాలను మిగిల్చింది. ఆ తర్వాత అమెరికా, సోవి యట్ యూనియన్, ఫ్రాన్స్, బ్రిటన్, చైనా తదితర దేశాలు యుద్ధ కాలంలో ఆధిపత్య పోరులో భాగంగా వందలాది అణు పరీక్షలు జరిపాయి. ఈ పరీక్షలు కేవలం ఎడారులు, సముద్రాలు, భూమి గర్భానికే పరిమితం కాలేదు, వాటి ప్రభావం వాతావరణంలో రేడియోధార్మిక కణాలుగా వ్యాప్తి చెంది మానవ ఆరోగ్యం, పర్యావరణ సమతుల్యంపై తీవ్ర ప్రభావం చూపింది. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటివరకు రెండు వేలకి పైగా అణుపరీక్షలు జరిగాయి. వీటిలో అమెరికా 1,030,సోవియట్ యూనియన్ 715, ఫ్రాన్స్ 210,బ్రిటన్ 45, చైనా 45, భారత్ 6, పాకిస్థాన్ 6, ఉత్తర కొరియా 6 పరీక్షలు జరిపాయి. ప్రతి పరీక్ష వాతావరణంలో విష రసాయనాలు, రేడియేషన్ విడుదల చేస్తూ జీవవైవిధ్యాన్ని ముప్పుకు గురిచేసింది. సంవత్సరాలుగా అణు పరీక్షల వ్యతిరేకంగా ప్రజల నిరసనలు ఉధృతమయ్యాయి. జపాన్ లో అణుబాంబు బాధితులు, శాంతి కార్యకర్తలు ప్రపంచ వ్యాప్తంగా ఉద్యమాలు నడిపారు. ఈనేపథ్యంలో 1963లో



అమెరికా, సోవియట్ యూనియన్, బ్రిటన్‌లు పాక్షిక అణు పరీక్షా నిషేధ ఒప్పందంపై సంతకం చేసి భూమి మీద, వాతావరణంలో, నీటిలో పరీక్షలను నిషేధించాయి. అయితే భూగర్భ పరీక్షలకు మాత్రం అవకాశం ఇచ్చారు.తదనంతరం 1996లో సమగ్ర అణుపరీక్షా నిషేధ ఒప్పందంరూపొందినా అది అమల్లోకి రాలేదు. ఎందుకంటే అణు శక్తివంతమైన కొన్ని దేశాలు దానిని ఆమోదించలేదు. అయినప్పటికీ, ఆ ఒప్పందం అంతర్జాతీయ రాజకీయాల్లో అణు నియంత్రణకు ఒక ప్రధాన పునాది వేసింది.భారతదేశం 1974లో స్మైలింగ్ బుద్ధా పేరిట మొదటి అణుపరీక్ష,1998లో పోఖ్రాన్ పేరిట ఐదు అణుపరీక్షలు నిర్వహించింది.అయితే భారత్ ఎల్లప్పు డూ ప్రథమంగా అణ్వస్త్ర వినియోగం చేయమని స్పష్టంగా ప్రకటించింది. ఈ విధానం ప్రపంచానికి శాంతి సందేశాన్ని ఇస్తుంది. అణు పరీక్షల ప్రభావం మానవ జీవితంలోఅనేక కోణాలలో ప్రతిఫలించింది. భూగర్భ పరీక్షల వల్ల భూకం పాలు, భూగర్భ జలాలకలుషితం, నేల పాడైపోవడం వంటి సమస్యలు ఉత్పన్నమయ్యాయి. సముద్ర పరీక్షలు సముద్ర జీవ సంపదపై ఘోర ప్రభావం చూపాయి.వాతావరణంలో వ్యాపించిన రేడియోధార్మిక కణాలు ఆహార శ్రేణిలోకి చేరి తరతరాలపాటు జన్యు వ్యాధులను సృష్టించాయి. వైద్యపర మైన పరిశోధనల ప్రకారం అణుపరీక్షల పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలలో కేన్సర్, ల్యూకేమియా, థైరాయిడ్ వ్యాధులు అధికంగా కనిపించాయి. కజిఖస్తాన్‌లోని సెమి పాలటిన్స్ ప్రాంతం, పసిఫిక్ మహాసముద్రంలోని బికినీ అటోల్ దీవులు,నెవాడా ఎడారి లాంటిప్రాంతాలు ఈ విషా దానికి సాక్ష్యాలుగా నిలిచాయి. అంతర్జాతీయ అణు పరీక్షల వ్యతిరేక దినోత్సవం నేడుమనిషి అనుభవించిన దుర్ఘటనల జ్ఞాపకమే కాక భవిష్యత్తుపట్ల మానవజాతికి ఒక హెచ్చరిక. ఈ రోజు దేశాలు పరస్పరం నమ్మకం పెంపొందించుకొని, ఆయుధ పోటీకి బదులుగా శాంతి సహకారం వైపు నడవా లని గుర్తుచేస్తుంది. ఐక్యరాజ్య సమితి, అంతర్జాతీయ శాంతి సంస్థలు, శాస్త్రవేత్తలు,పౌరసమాజం అన్నివర్గాలు ఈ రోజు నాడు అణు పరీక్షల ముప్పును సవివరంగా చర్చించి ప్రత్యా మ్నాయ భద్రతా మార్గాలను అన్వేషిస్తాయి. అణు నిరాయు ధీకరణ దిశగా వియన్నా, జెనీవా వంటి నగరాల్లో అనేక చర్చలు జరుగుతాయి.ఇది కేవలం ప్రభుత్వాలకే కాక సాధా రణ పౌరులకూ శాంతి పట్ల బాధ్య తను గుర్తు చేసే రోజు. అణుశక్తిశాంతి ప్రయోజనాలకోసం ఉపయోగపడే శక్తివంతమై న సాధనం కావచ్చు.విద్యుత్ ఉత్పత్తి, వైద్యరంగం, వ్యవసా యం వంటి రంగాల్లో అది సద్వినియోగం అవుతుంది. కానీ దాన్ని ఆయుధాలుగా వినియోగించడం మానవ జాతికి అస్తి త్వపరమైన ముప్పు.అందుకే అంతర్జాతీయ సమాజం అణు నిరాయుధీకరణ పట్ల కట్టుబాటుగా ఉండి అణు పరీక్షలు జరపకుండా నిబద్ధతతో ముందుకు సాగాలి.భవిష్యత్తు తరా లకు ఒక సురక్షితమైన, శాంతియుతమైన ప్రపంచాన్ని అం దించాలంటే అణు ఆయుధాల రహిత భూగోళాన్ని సాధించ డానికి ప్రయత్నాలు ఆగ కూడదు. మానవ జీవన విలువను కాపాడటం, ప్రకృతి సమతుల్యతను పరి రక్షించడం, శాంతి ని నిలబెట్టడం అనే మూడు లక్ష్యాల కోసం ఈరోజుమానవ జాతి ఒకటిగా నిలబడి ఆత్మ పరిశీలన చేయాలి. ●

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపదలచిన రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

గుంటూరు వార్త



# హైవేపనుల పేరుతో భూ ఆక్రమణ.!

**-అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు**
**-టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పరుచూరి అశోక్ బాబు, ఏపీ స్టేట్ బిల్డింగ్, ఇతర కన్స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గొట్టిముక్కల రఘురామరాజు**

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, ఆగస్టు 28:** విశాఖపట్నం చిన్నగదిలి మండలం మధురవాడ గ్రామానికి చెందిన శేశెట్టి సూర్యనారాయణ నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం.296/14 నందు 5.39 సెంట్ల మెట్ట భూమి కలదు. సదరు భూమికి సంబంధించి తన పేరున పట్టాదారు పాస్ పుస్తకం, 1బి మంజూరు కాబడింది. ఖాతా నెం.42 ద్వారా సదరు భూమికి సంబంధించిన రెవెన్యూ శాఖ వారికి చెల్లించాల్సిన పన్నులు చెల్లించి వ్యవసాయం చేస్తున్నాను. కానీ తన పొలమునకు సంబంధించి రికార్డులను ఆన్ లైన్ లో నమోదు చేయడం లేదు. తమయందు దయవుంచి భూమిని తమ పేరుమీద ఆన్ లైన్ లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని నేతలు మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ



కేంద్ర కార్యాలయ కార్యదర్శి పరుచూరి అశోక్ బాబు, ఏపీ స్టేట్ బిల్డింగ్, ఇతర కన్స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజరీ కమిటి చైర్మన్ గొట్టిముక్కల రఘురామరాజులకు అర్జీ ఇచ్చి అభ్యర్థించాడు.

కడప జిల్లా ఒంటిమిట్ట మండలం చెంచుగారిపల్లె గ్రామానికి ఎంవీ అశోక్ కుమార్ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. కడప ఏపీఎమ్ఎస్ఐడీసీ డివిజన్ కింద టెక్నికల్ అసిస్టెంట్/అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా అవుట్ సోర్సింగ్ కింద 2009 నుండి విధులు నిర్వర్తిస్తున్నాను. 2005లో నిర్మించబడిన రిమ్స్ జనరల్ హాస్పిటల్లో ఎలక్ట్రికల్ రిపేర్లు, రీప్లేస్మెంట్లు జరగలేదు. 2021లో గత ప్రభుత్వం రూ.75 కోట్లు మంజూరు చేసి టెండర్లు పిలిచిన పనులు జరగలేదు. 2023 జూలై 23న భారీ వర్షాల కారణంగా పాత అండర్‌గ్రౌండ్ కేబుల్స్ దగ్ధమై పవర్ ఫెయిల్ కాగా తక్షణమే పవర్ పునరుద్ధరించాను. అయినప్పటికీ పవర్ పోవడానికి తనే కారణంగా చూపించి 15 ఏళ్ల సర్వీసును గుర్తించకుండా విధుల నుంచి తప్పించారు. కోర్టును ఆశ్రయించగా 2023 జూలై 28న తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఆదేశించినా ఇప్పటి వరకు అమలు చేయలేదు. కావునా తమయందు దయవుంచి సమస్యను పరిష్కరించాలని అభ్యర్థించాడు.

నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం గోరుమానుకొండ గ్రామానికి చెందిన పీవీ రమేశ్వర్ రమేష్ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో నేషనల్ హైవే 340బీ రోడ్డు పక్కన 20 ఎకరాల వ్యవసాయ భూమి, తన భార్య పీవీ మహాలక్ష్మీ పేరు మీద 4.96 సెంట్ల వ్యవసాయ భూమి ఉంది. ద్వారకామాయి కన్స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు నేషనల్ హైవే 340బీ పనుల కోసం అనుమతి లేకుండా అక్రమంగా హాట్ కంకరతారు మిక్సింగ్ ఫ్యాక్టరీ, సిమెంట్ కంకర మిక్సింగ్ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేశారు. సీనియర్ సర్వేయర్ ముత్తు రామనాయుడు, లక్ష్మి నరసింహన్ కలిసి భూమిని తాత్కాలికంగా మాత్రమే ఉపయోగిస్తారని ఎటువంటి ఫ్యాక్టరీలు ఉండవని నమ్మబలికి, తరువాత మోసపూరితంగా ఫ్యాక్టరీలు ఏర్పాటు చేశారు. వారిపై చర్యలు తీసుకోని తమ భూమిని తమకు ఇప్పించాలని కోరాడు.

## అమరావతి క్వాంటమ్ వ్యాలీ హ్యాకథాన్ పోటీలకు సిద్ధం

**--ఆర్‌విఆర్ జేసి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు**

గుంటూరు విద్య,ఆగష్టు 28,ప్రభాతవార్త : ప్రపంచ దేశాలను ఆకర్షించేలా "అమరావతి క్వాంటమ్ వ్యాలీ" నిర్మాణానికి విద్యార్థులు అద్భుత సాంకేతిక ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆకాంక్షిస్తున్న "ఆవిష్కరణ ఆంధ్ర" విజన్‌కు విజయవంతం చేయాలని ప్రముఖ సాంకేతిక నిపుణులు ప్రొఫెసర్ డాక్టర్ కె.శ్రీనివాస్ పేర్కొన్నారు. క్వాంటమ్ టెక్నాలజీలకు ప్రపంచ



కేంద్రంగా అమరావతిని మార్చాలనే లక్ష్యంతో ఏపి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హాయ్యర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న "అమరావతి క్వాంటమ్ వ్యాలీ హ్యాకథాన్" పోటీలకు విద్యార్థులను సిద్ధంచేయడానికి, కళాశాల్లో నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు క్వాంటమ్ కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్, సైబర్ సెక్యూరిటీ, బ్లాక్ చెయిన్ వంటి సాంకేతిక విభాగాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇందులో సృజనాత్మక పరిష్కారాలను చూపడంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో "అమరావతి క్వాంటమ్ వ్యాలీ" భారతదేశ ఇన్నోవేషన్ శక్తిని ప్రపంచానికి పరిచయం చేసే ప్రధాన వేదిక కానుందన కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని లు అభివర్ణించారు. ఇలాంటి సాంకేతిక పోటీలు విద్యార్థుల సమస్య పరిష్కార నైపుణ్యాలను ఆవిష్కరణాత్మక ఆలోచనలను పెంపొందించేందుకు దోహద పడతాయని కళాశాల సెక్రటరీ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, సిఎస్‌బిఎస్ విభాగాధిపతి డాక్టర్ ఎ.శ్రీనగేష్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## పశ్చిమ..లో అకతాయితనానికి చెక్ పెట్టిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి


గుంటూరు క్రైమ్,ఆగష్టు 28,ప్రభాతవార్త : పశ్చిమ నియోజకవర్గంలో మహిళల భద్రతను కాపాడడమే లక్ష్యంగా ఎమ్మెల్యే గళ్ళామాధవి మరోకసారి తన కర్తవ్య నిబద్ధతను చాటుకున్నారు. స్థానిక రెడ్డి కాలేజీలో గంజాయి సేవిస్తూ మహిళలు, యువతులను వేధిస్తున్న ఆకతాయిలపై ఎమ్మెల్యే ఉక్కుపాదం మోపారు. ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యేకు స్థానిక మహిళలు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే తక్షణమే స్పందించి స్వయంగా రెడ్డి కాలేజి వద్దకు చేరుకొని పరిస్థితిని పరిశీలించారు.



అక్కడకే పోలీసు ఉన్నతాధికారులను పిలిపించి ముగ్గురు అకతాయిలను అదుపులోనికి తీసుకునేలా చేసి, విద్యార్థులు, మహిళలు భయాందోళనలో ఉండకుండా కఠిన చర్యలు తీసుకునేలా ఆదేశించారు. అదేవిధంగా నగరంలో గంజాయి వ్యవసం పెరుగుతున్నర దృష్ట్యా పెట్రోలింగ్‌ను మరింత పెంచాలని, గంజాయి అమ్మకం దారులను గుర్తించి కట్టడి చేయాలన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టి, అకతాయి తనానికి చెక్ పెట్టే కఠిన చర్యలకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే మాధవి చర్యలను స్థానికులు హర్షం వ్యక్తంచేశారు.

## మున్సిపల్ అధికారుల తీరు,నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే మాధవి మండిపాటు

గుంటూరు క్రైమ్,ఆగష్టు 28,ప్రభాతవార్త : పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవి మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశంలో పాల్గొని ప్రజాసమస్యల పై గళమెత్తారు. అధికారులు, ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం ప్రదర్శించడం ప్రజలను మోసం చేయడమేనని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తంచేశారు. నగరంలో వీధి కుక్కల బెడద రోజు రోజుకూ పెరుగుతోందని, చిన్న పిల్లలు వీధి కుక్కల దాడికి బలై ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఉన్నా అధికారులు నిద్రలేచే పరిస్థితి లేదని ఆమె మండిపడ్డారు. "జంతు ప్రేమికులతో సొసైటీ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామని,



అది ఎందుకు ముందుకు కదల్లేదో అధికారులు చెప్పాలని"ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ప్రజల పన్నుల డబ్బుతో జరుగుతున్న అభివృద్ధి పనులు నిజమైన అర్హుల చేతికి వెళ్ళకపోవడం విచారకరం. ప్రజలకు నాణ్యమైన పనులు అందకపోవడమే కాకుండా, బోగస్ కాంట్రాక్టర్ల కారణంగా నగరాభివృద్ధి దెబ్బతింటోందన్నారు. "గత సమావేశంలో అక్రమ హోర్డింగులపై నేను ప్రశ్నించగా 60మంది హోర్డింగ్‌నిర్వాహకులు ఉన్నారని అధికారులే చెప్పారని కానీ ఇప్పుడు ఎలాంటి పారదర్శకత లేకుండా చైతన్య డిజిటల్ మీడియాకు ఏకపక్షంగా హోర్డింగుల హక్కులు కేటాయించామని బయటపెట్టారుని ఎమ్మెల్యే మండిపడ్డారు. డిస్టిలేషన్ జరుగుతోందని చెబుతున్నారు. కానీ మాకు సమాచారం ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాన కాల్వల్లో తూతూ మంత్రం పనులు చేసి తప్పించుకుంటున్నారంటూ ఆమె మండిపడ్డారు.

## గణనాధునికి ప్రత్యేక పూజలు

గుంటూరు క్రైమ్,ఆగష్టు 28,ప్రభాతవార్త : స్థానిక నాజ్‌సెంటర్‌లోని ఆంధ్రప్రైమ్ హాస్పటల్‌లో నిర్వహించిన కార్యసిద్ధ మహాశక్తి గణపతి విగ్రహానికి డేగల ప్రభాకర్ సతీమణి డేగల భువనేశ్వరీ ప్రత్యేక పూజలు నిర్వహించి బొజ్జ గణపయ్యకు పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది. విఘ్నాలు లేకుండా రాష్ట్రాభివృద్ధికి దైవాశీస్సులు ఉండాలని, విఘ్నేశ్వరుడి కరుణాకటాక్షాలతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. కార్యక్రమంలో హాస్పటల డాక్టర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ కార్డు

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, ఆగస్టు 28:** రాష్ట్రంలోని ప్రతీ కుటుంబ సంక్షేమం, కనీస అవసరాలు తెలుసుకునేలా క్షేత్రస్థాయిలో సమాచార వ్యవస్థను పటిష్ట పరచాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో ఫ్యామ్లీ బెనిఫిట్ మానిటరింగ్ వ్యవస్థపై సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.." రాష్ట్రంలో అన్ని సంక్షేమ పథకాలను సంతృప్తి స్థాయిలో అందించాలి. అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించాలి. ప్రతి కుటుంబానికి ఒక ఫ్యామిలీ స్కోరు కేటాయించాలి. ఆయా కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోన్న ప్రయోజనాలపై పారదర్శకంగా ఉండాలి. దీని కోసం ఫ్యామిలీ కార్డును తీసుకురండి.

**త్వరలో పాపులేషన్ పాలసీ... స్కీంల రీడిజైన్..**
**అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలి..**
**ఫ్యామిలీ బెనిఫిట్ మానిటరింగ్ స్కీం సమీక్షలో**
**ముఖ్యమంత్రి చంద్రబాబు**



ప్రతి కుటుంబానికి ఆ ఫ్యామిలీ కార్డు అందించాలి. ప్రభుత్వ పథకాలను ఆ ఫ్యామిలీ కార్డులో పొందుపర్చడంతో పాటు... పూర్తి వివరాలు ఆ కార్డులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. అంతే కాకుండా... కుటుంబంలో ఎంత మంది ఉంటే.. వారందరికీ ఆ కార్డును ఇస్తే.. ఆధార్ కార్డు తరహాలో వారి అవసరాలకు ఉపయోగించుకుంటారు. ఆ కుటుంబాలను ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయాలి." అని సీఎం సూచించారు.

**సమాచార అనుసంధానమే కీలకం :..**

"క్షేత్ర స్థాయిలో వివిధ అంశాలకు సంబంధించిన సమాచారం ప్రభుత్వం వద్ద పూర్తి స్థాయిలో ఉండాలి. ప్రతి శాఖకు సంబంధించిన సమాచారాన్ని క్రోడీకరించుకోవాలి.. వాటిని అనుసంధానం చేసుకోవాలి. అప్పుడే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలం. పదే పదే డేటా గురించి, డేటా అనుసంధానం గురించి మాట్లాడ్డానికి బలమైన కారణం ఉంది. క్షేత్ర స్థాయికి సంబంధించిన పక్కా సమాచారం ప్రభుత్వం వద్ద ఉంటే.. దానికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవచ్చు. ఇప్పుడు సోషల్ రీ ఇంజినీరింగ్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది. బీసీ, ఎస్సీల్లో ఉన్న కొన్ని కులాలు చాలా వెనుకబడి ఉన్నాయి. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వారికి లబ్ధి అందడం లేదు. ఓసీల్లో కూడా ఇంకా ఆర్థికంగా వెనుకబడి వారున్నారు. వారి అవసరాలను గుర్తించాలి. అలాంటి వారిని గుర్తించాలన్నా... వారి వెనుకబాటుతనాన్ని రూపుమాపాలన్నా... సమాచారం అవసరం. రాజకీయంగా పార్టీ యంత్రాంగం నుంచి నేను చేయాల్సింది చేస్తున్నాను. వారిని ఆర్థికంగా, సామాజికంగా ఆదుకోవాలంటే ప్రభుత్వ యంత్రాంగం సమర్థవంతంగా పని చేయాలి. దాని కోసమే సమాచారాన్ని అనుసంధానించే అంశం మీద ఫోకస్ పెట్టాలని చెబుతున్నాను." అని చంద్రబాబు వెల్లడించారు.

**ఉమ్మడి కుటుంబాలే ఆస్తి :..**

ప్రజలే ఆస్తి. వారి ద్వారానే రాష్ట్రాభివృద్ధి, దేశాభివృద్ధి. జనాభా పెరిగితే... సంపద పెరిగే రోజులు వచ్చాయి. ఇది కొనసాగాలంటే.. చక్కటి కుటుంబ వ్యవస్థ ఉండాలి. కలిసి ఉంటే కలదు సుఖం అనే మన సంస్కృతిని మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. కానీ ప్రభుత్వ పథకాల కోసం కుటుంబాలు విడిపోయే పరిస్థితి కొన్ని చోట్ల కనిపిస్తోంది. అలా జరగడం బాధాకరం. ప్రతి కుటుంబ సంతోషాన్ని కోరుకుంటున్న ప్రభుత్వమిది. పథకాల కోసం కుటుంబాలు విచ్ఛిన్నమయ్యే పరిస్థితిని తప్పించాలని భావిస్తున్నాం. దీని కోసం పాపులేషన్ పాలసీని త్వరలో తెస్తాం. అధికారులు ఆ దిశగా కసరత్తు చేయాలి. ఉమ్మడి కుటుంబాలు ఉంటే.. పథకాలు రావనే ఆందోళన లేకుండా ఉండేందుకు అవసరమైతే ప్రభుత్వ సంక్షేమ పథకాలను రీడిజైన్ చేస్తాం. లబ్దిదారులకు మరింత మేలు చేకూర్చడంతోపాటు... కుటుంబాలు విడిపోకుండా చూస్తాం." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీఎస్ విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఉల్లి రైతుల నుంచి క్వింటాకు రూ.1200 చెల్లించి కొనుగోలు

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, ఆగస్టు 28:** అమరావతి, ఆగస్టు 28: ఇబ్బందుల్లో ఉన్న ఉల్లి రైతును ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. రైతుల నుంచి ఉల్లిని తక్షణమే కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. గురువారం నుంచే క్వింటాకు రూ.1200 చెల్లించి ఉల్లిని కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్ర సచివాలయంలో రైతుల నుంచి ఉల్లి కొనుగోళ్లపై గురువారం ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్, మార్కెటింగ్ విభాగం అధికారులు హాజరయ్యారు. ఉల్లి రైతుల పరిస్థితి, ఉల్లి ధరలు ఏ మేరకు ఉన్నాయనే అంశంపై చంద్రబాబు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు ఉల్లి పంటకు సంబంధించిన క్రయ విక్రయాలపై అంశంపై చర్చించారు. ఉల్లి పంట దెబ్బ తిన్న కారణంగా.. మహారాష్ట్ర ఉల్లి పంట ఎక్కువగా ఉన్న

**ఉల్లి రైతులు నష్ట పోకూడదు...కష్ట పడకూడదు**
**కొనుగోలు చేసిన ఉల్లిని రైతు బజార్లకు తరలించండి**
**ఉల్లి రైతుల ఇబ్బందులపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష**

కారణంగా ధరల విషయంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులు తెలిపారు. వచ్చే పది రోజుల్లో 5 వేల మెట్రిక్ టన్నుల ఉల్లి పంట వచ్చే అవకాశం ఉందని సీఎంకు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.."ఉల్లి రైతులకు నష్టం వాటిల్లకూడదు. క్వింటా ఉల్లిని రూ. 1200 చొప్పున కొనుగోలు చేయండి. తక్షణం కొనుగోళ్లు ప్రారంభించాలి. మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ నుంచి నష్టాన్ని భరించాలి. కమ్యూనిటీ హాళ్లల్లో అద్దెకు తీసుకుని ఆరబెట్టాలి. ఆరబెట్టిన ఉల్లిని రైతు బజార్లకు పంపిణీ చేయాలి. ఉల్లికి రేటు వచ్చేంత వరకూ కమ్యూనిటీ హాళ్లల్లో నిల్వ చేసుకునేందుకు రైతులకు అవకాశం కల్పించాలి. రైతు నష్టపోకూడదు.. వినియోగదారుడు ఇబ్బంది పడకూడదు. అన్ని పంటల ధరల స్థిరీకరణ కోసం వేర్ హౌసింగ్ సదుపాయం కల్పించాలి." అని ముఖ్యమంత్రి అన్నారు. రైతు బజార్ల ఆధునీకరణకు చర్యలురాష్ట్రంలోని రైతు బజార్ల సంఖ్యను పెంచేందుకు చర్యలు చేపట్టాలని సీఎం మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న రైతు బజార్ల సంఖ్యను పెంచాలని సూచించారు. వీటిని 150 నుంచి 200 వరకూ చేసేలా ప్రణాళిక చేయాలని అన్నారు. దీనిపై సీఎం మాట్లాడుతూ "రైతు బజార్లను నెక్స్ట్ లెవల్ కు తీసుకెళ్లాలి. మార్కెట్ యార్డుల్లోని 23 ఎకరాల భూమిని వినియోగించుకుని కొత్తగా ఆధునిక రైతు బజార్లను ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ చేపట్టాలి. మార్కెట్ యార్డుల్లో వేర్ హౌసింగ్, కోల్డ్ చైన్ లను కూడా ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు చేయండి. రైతులకు, వినియోగదారులకు ఉపయోగపడేలా మార్కెట్ యార్డు స్థలాలు వినియోగించాలి. ధరల నియంత్రణకు.. ద్రవ్యోల్బణం పెరగకుండా ఈ చర్యలు ఉపకరిస్తాయి." అని సీఎం అన్నారు.

## డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ పురస్కారానికి రఫీ ఎంపిక



గుంటూరు విద్య,ఆగష్టు 28,ప్రభాతవార్త : మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు తమ తల్లిదండ్రుల పేరున స్థాపించిన కె.వి.ఆర్ అండ్ జయలక్ష్మీ ఎడ్యుకేషనల్ ట్రస్ట్, సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్ అండ్ టీచర్స్ ఆర్గనైజేషన్ సమితి ఆధ్వర్యంలో స్థానిక లామ్ చలపతి ఇంజనీరింగ్ కళాశాల్లో జరిగే "డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ - 2025"జాతీయ పురస్కారానికి తనను ఎంపిక చేసినట్లు స్థానిక ప్రభుత్వ మహిళా కళాశాల చరిత్ర అధ్యాపకులు షేక్ మహ్మద్ రఫీ తెలియజేశారు. గత మూడు దశాబ్దాలుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకునిగా ఏపిపిఎస్సీ, టిఎస్పీఎస్సీ, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ వంటి పోటీ పరీక్షల శిక్షణకోసం విద్యార్థులకు చరిత్ర పుస్తకాలను రాసి వందలాదిమంది ఉద్యోగార్థులు అయ్యేందుకు కృషిచేశానని చెప్పారు. ఈ సందర్భంగా ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.ఆర్.జ్యోత్స్న కుమారి, సహచర చరిత్ర అధ్యాపకులు ఎస్ఎం రఫీకి ముందస్తు శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.

## ఉమ్మడి గుంటూరు జిల్లా డిఎస్సీ-25 సర్టిఫికెట్ల వెరిఫికేషన్ గందరగోళం


గుంటూరు విద్య,ఆగష్టు 28,ప్రభాతవార్త : ఉమ్మడి గుంటూరు జిల్లా డిఎస్సీ-25 సర్టిఫికేట్స్ వెరిఫికేషన్ సందర్భంగా రిజర్వేషన్ అభ్యర్థులు చాలామంది తమకు ఎటువంటి మెసెజెస్ రాలేదని వెరిఫికేషన్ సెంటర్ ఏసి కళాశాల ప్రాంగణం వద్ద తమ ఆవేదనను తెలియజేశారని ఏపిటిఎఫ్ 1938 జిల్లా ప్రధాన కార్యదర్శి కె.నరసింహారావు పేర్కొన్నారు. అసలు ఏ కేటగిరి వారికి ఎంత కటాఫ్ అనేది ప్రభుత్వం అధికారికంగా ప్రకటించి, దాని ప్రకారం వెరిఫికేషన్‌కు అభ్యర్థులను పిలిస్తే వారికి ఎటువంటి అనుమానం, ఇబ్బంది ఉండదు. కానీ మెసెజెస్ వచ్చినవారు మాత్రమే సర్టిఫికేట్స్ వెరిఫికేష్ రావాలని ప్రభుత్వం చెప్పడం రిజర్వేషన్ అభ్యర్థులకు అనేక అనుమానాలు కలిగి ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఏ కేటగిరిలో ఎంత కటాఫ్, ఎవరు అర్హులు అనేది అధికారికంగా ప్రకటించి అభ్యర్థుల్లో నెలకొన్న గందరగోళానికి తెర తీయాలని ఏపిటిఎఫ్ 1938 గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.నరసింహారావు డిమాండ్ చేశారు. అదేవిధంగా ఒక అభ్యర్థి రెండు లేదా అంతకంటే ఎక్కువ పోస్టుల్లో సెలెక్ట్ అయితే ఆ అభ్యర్థి తనకు నచ్చిన పోస్టు సెలెక్ట్ చేసుకునే వెసులుబాటు ప్రభుత్వం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏపిటిఎఫ్ 1938 సంఘం నాయకులు జిల్లా విద్యాశాఖ అధికారి సివి రేణుకను కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డిఎస్సీ 2025సకాలంలో పూర్తి చేసినందులకు గాను గౌరవ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



**అమరావతి నిర్మాణానికి భూములిచ్చిన పెనుమాక జరీబు రైతులకు రిటర్నబుల్ ప్లాట్లకు**

## నేడు 'ఇ లాటరీ'

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, ఆగస్టు 28:** ప్రజా రాజధాని అమరావతి నిర్మాణం కోసం ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఏపీ సిఆర్డీఏ) పరిధిలో భూ సమీకరణ పథకంలో భూములను ఏపీ సిఆర్డీఏ వారికి అప్పగించిన పెనుమాక జరీబు రైతులకు రిటర్నబుల్ ప్లాట్లు





కేటాయించేందుకు 2025 ఆగస్టు 29వ తేదీ శుక్రవారం సాయంత్రం 4 గంటల నుంచి విజయవాడ లెనిన్ సెంటరులోని ఏపీ సిఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో ఈ లాటరీ జరుగుతుంది. ఈ లాటరీలో భాగంగా 52 మంది రైతులకు 84 ప్లాట్లను ఆన్‌లైన్ ర్యాండమ్ సిస్టమ్ ద్వారా కేటాయించడం జరుగుతుంది. వీటిలో 51 రెసిడెన్షియల్ ప్లాట్లు కాగా 33 కమర్షియల్ ప్లాట్లు. సంబంధిత రైతులు ఈ లాటరీ కార్యక్రమానికి హాజరుకావాలని కోరుతున్నామని పేర్కొన్నారు.

## దూరవిద్య పీజీ పరీక్షల ఫలితాలు విడుదల

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఆగస్ట్28, ప్రభాతవార్త: ఏఎన్‌యు దూరవిద్యా కేంద్రం జూలై/ఆగస్ట్ నెలల్లో నిర్వహించిన యం.ఏ ఇంగ్లీష్ 4వ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను సిడిఇ డైరెక్టర్ ఆచార్య వి.వెంకటేశ్వర్లు, పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య డి.రామచంద్రన్‌లు గురువారం విడుదల చేశారు. రీవాల్యూయేషన్‌కు దరఖాస్తు చేసుకునే వారు వచ్చే నెల 10వ తేదీలోగా ఒక్కో పేపర్‌కు రూ.960చెల్లించి 15వ తేదీలోగా పరీక్షల కోఆర్డినేటర్ కార్యాలయానికి దరకాస్తులను పంపాలని అసిస్టెంట్ రిజిస్ట్రార్ డి.కోదండపాణి తెలిపారు. ఈ సందర్భంలో ఏసిటిఏ శివప్రసాద్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ కృష్ణవేణి, సూపరింటెండెంట్ జె.శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాల్లో పాల్గొన్న వర్సిటీ యంత్రాంగం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఆగస్ట్28, ప్రభాతవార్త: వర్సిటీ ఎదురుగా గణేష్ ఉత్సవ కమిటీ ఏర్పాటుచేసిన వేడుకల్లో భాగంగా గురువారం ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణేష్ ఉత్సవాల్లో మట్టి ప్రతిమను ఏర్పాటుచేయడంపై ఆయన కమిటీని అభినందించారు. అలాగే ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య యం.సురేష్‌కుమార్ సతీసమేతంగా పాల్గొనగా, సోషియాలజీ అండ్ సోషల్‌వర్క్ విభాగాధిపతి ఆచార్య యం.త్రిమూర్తిరావు, సిడిఇ డైరెక్టర్ ఆచార్య వి.వెంకటేశ్వర్లు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య దివ్యతేజోమూర్తి, బాలుర, బాలికల హాస్టల్స్ చీఫ్ వార్డెన్‌లు ఆచార్య మల్లిఖార్జున, డాక్టర్ మాధవి, సిఎస్ఆర్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ యం.వి.రమణ తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు.



## క్వాంటం వ్యాలీపై ఇంటర్నల్ హాకథాన్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఆగస్ట్28, ప్రభాతవార్త: వర్సిటీలోని ఇంజనీరింగ్ కళాశాలలో సివిల్‌మెకానికల్ భవనంలో గురువారం క్వాంటం వ్యాలీపై ఇంటర్నల్ హాకథాన్ నిర్వహించారు. ఇందులో 66మంది విద్యార్థులు 11టీమ్‌లుగా ఏర్పడి 13 నూతన ఐడియాలను ప్రదర్శించారు. విద్యార్థుల ప్రదర్శనలు, ఐడియాలు ఇన్నోవేటివ్‌గా ఉండటంతో వాటిల్లో 5ఉత్తమ ఐడియాలను ఎంపికచేసి జోనల్ లెవల్ పోటీలను పంపనున్నట్లు ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎండి.తౌసిఫ్ అహ్మద్ తెలిపారు. 5ఉత్తమ ఐడియాల ప్రదర్శనలో ప్రతిభ కనబర్చిన వాటిల్లో రెండింటిని రాష్ట్ర ఉన్నత విద్యామండలి సెమీఫైనల్‌కు ఎంపికచేస్తారని పేర్కొన్నారు. ఈ



హాకథాన్‌కు జ్యూరీ మెంబర్స్‌గా ప్రొఫెసర్ వి.రవికుమార్, డాక్టన్ ఎన్.అనుపమలు వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి వీసి ఆచార్య కె.గంగాధరరావు, ఇన్‌చార్జి రెక్టార్ ఆచార్య కె.రత్నషీలామణి, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం తదితరులు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్.లింగరాజు, అసిస్టెంట్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ యం.గోపీకృష్ణ, డాక్టర్ డి.చంద్రమౌళి, కోఆర్డినేటర్లు పూర్ణచంద్రశేఖర్, ఉమామహేశ్వరి, అఖిలాజాన్, సతీష్, చైతన్య, సునీత తదితరులు పాల్గొన్నారు.

## కారంపూడి నుంచి అక్రమంగా తరలిపోయిన ఎరువులు

### - వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యం

### - బోర్డర్ చెక్‌పోస్టు వద్ద పట్టుబడిన ఎరువుల వాహనాలు

కారంపూడి, ఆగస్టు 28 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు యూరియా కొరత లేకుండా చూస్తామని చెబుతూ ప్రతి రైతుకు ప్రభుత్వం నిర్వహించిన ధరలకు అమ్మకాలు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచనలు ఇచ్చినప్పటికీ వ్యవసాయ అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. రూ.266 కేటాయించిన యూరియా బస్తా సుమారు రూ.400 నుంచి రూ.500 వరకు వ్యాపారులు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవడంతో రైతులు తమ పంటలపై దృష్టిపెట్టారు. పత్తిపంట సాగు చేసుకుంటూనే ఇటీవల సాగర్ కుడికాలువకు నీరు రావడంతో ఆయకట్టులో ఉన్న రైతులు సుమారు 100 హెక్టార్లలో వరి పంటను నారుమళ్ల ద్వారా నాట్లు వేసుకుంటున్నారు. 2000 హెక్టార్లలో మిర్చిపంట కూడా ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు నర్సరీల నుంచి మిర్చినారు తీసుకెళ్లి నాటుకుంటున్నారు. అయితే మండలంలో ఇప్పటివరకు పొలం పనులపై దృష్టిపెట్టిన రైతులు పొలాల పుష్టికి ఎరువులు తీసుకెళ్లేందుకు ఎరువుల షాపులపై దృష్టిపెట్టారు. రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువుల అమ్మకాలు జరపాలన్న నిర్ణయాలను వ్యాపారస్తులు తుంగలో తొక్కారు. వ్యవసాయ శాఖ అధికారులు కూడా నామమాత్రపు తనిఖీలు చేసి మమ అనిపిస్తున్నారు. బుధవారం రాత్రి కారంపఊూడిలోని ఎరువుల షాపులోని యూరియాను తెలంగాణ రాష్ట్రానికి తరలిస్తుండగా బోర్డర్ చెక్‌పోస్టు వద్ద విజిలెన్సు అధికారులు తనిఖీలు నిర్వహించి పట్టుకున్నారు. వాహనం ఎక్కడ నుంచి వస్తుందన్న దానిపై ఆరా తీశారు. దీనికి సంబంధించి కారంపూడిలోని వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యదర్శి సాంబశివరావుకు ఫోన్లో సంప్రదించారు. తమకు ఎలాంటి ఎరువుల నిల్వలు ప్రభుత్వం నఉుంచి రాలేదని ప్రస్తుం ఇప్పుడే గోడౌన్ ఏర్పాటు చేసి రైతులకు ప్రభుత్వం అందించే ధరలకు అందజేస్తామని అన్నారు. కారంపూడిలో రైతుల పొట్టకొట్టి ఎరువుల వ్యాపారి లక్షల రూపాయల ఆదాయం పెంచుకుంటున్నాడనేది అక్షరసత్యం. నీరజా లక్ష్మీ వెంకట సత్యనారాయణ కమర్షియల్ కార్పొరేషన్ అనే ఎరువుల షాపులో విజిలెన్సు అధికారులు వ్యవసాయ శాఖ అధికారులు రికార్డును పరిశీలిస్తున్నట్లు తెలుస్తుంది. ఇటీవల మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మండల వ్యవసాయ అధికారులతో సమావేశం నిర్వహించారు. రైతులకు యూరియా కొరత ఉందా అని వ్యవసాయ శాఖ అధికారి నరసింహారావును అడగ్గా ఆయన సమాధానం ఇస్తూ అధిక ధరలు అమ్మకాలు జరగడం లేదని, గిడ్డంగులలో ఽకూడా నిల్వలు లేవని సమాధానం ఇచ్చారు. అయితే తెలంగాణ రాష్ట్రానికి తరలిపోతున్న యూరియా కట్టలు ఎక్కడి నుంచి వచ్చాయని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఎమ్మెల్యే కూడా అధికారి తప్పుడు సమాచారం ఇచ్చిన వ్యవసాయ శాఖ అధికారిపై ఉన్నతాధికారులు ఎ లాంటి చర్యలు తీసుకుంటారన్నది వేచి చూడాలి



## గణేశుని విగ్రహ నిమజ్జనాలకు పోలీసుశాఖ ముందస్తు చర్యలు

కారంపూడి, ఆగస్టు 28 ప్రభాతవార్త: వినాయక చవితి సందర్భంగా మండలంలో పలు గ్రామాల్లో వినాయకుని విగ్రహాలను భక్తులు, ప్రజలు ఏర్పాటు చేశారు. మండలంలో ఎక్కువగా నిమజ్జన కార్యక్రమం కారంపూడి వినుకొండ రోడ్డులోని కుడి కాలువ వంతెన వద్ద జరుగుతుంది. నిమజ్జన సమయంలో ప్రమాదాలు చోటు చేసుకోకుండా కారంపూడి పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. సీఐ టీవీ శ్రీనివాసరావు, ఎస్సై వాసుల ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది కాలువ వంతెన వద్ద బారికేడ్లను ఏర్పాటు చేశారు. పోలీసు శాఖ ముందస్తుగా చేపట్టిన చర్యల పట్ల కారంపూడి మండల ప్రజలు, మండలంలోని పలు గ్రామాల గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేసి పోలీసులను అభినందిస్తున్నారు.





## శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బస్‌షెల్టర్ ప్రారంభం

వినుకొండ,ఆగస్టు28,ప్రభాతవార్త: శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక నర్సరావుపేట రోడ్డు నందు నూతనంగా నిర్మించిన బస్ షెల్టర్‌ను ఫౌండేషన్ వ్యవస్థాపకులు,ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు, ఆయన కుమారుడు ఫౌండేషన్ డైరెక్టర్ గోనుగుంట్ల హరీష్ సత్యకృష్ణ దంపతులు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సొంత నిధులతో పట్టణంలో బస్‌షెల్టర్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా సీఎం చంద్రబాబు స్ఫూర్తిగా పీ-4 ద్వారా దత్తత తీసుకున్న 100 బంగారు కుటుంబాలకు పక్కా గృహాలు నిర్మించి ఇస్తామన్నారు. అలాగే దత్తత కుటుంబాల్లోని పిల్లల చదువులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలందరికీ సంక్షేమ పథకాలు ఇస్తున్నామని రాష్ట్రం అభివృద్ధిలో పయనిస్తుందన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయని చెప్పారు. ఘాట్ నిర్మాణానికి నిధులు మంజూరు కావడం జరిగిందని త్వరలోనే టెండర్లు పిలిచి పనులు చేపడతామని చెప్పారు. గోనుగుంట్ల హరీష్ మాట్లాడుతూ శివశక్తి ఫౌండేషన్ ద్వారా గత 25ఏళ్ళుగా పేద ప్రజలకు ఎనలేని సేవలు అందించామని భవిష్యత్‌లో కూడా సేవా కార్యక్రమాలు నిరాటంగా కొనసాగుతాయని తెలిపారు. వినుకొండ నియోజకవర్గం యువతకు ఉపాధి,ఉద్యోగాలు కల్పించే విధంగా త్వరలో పరిశ్రమల స్థాపన కూడా చేయడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, మున్సిపల్ కమీషనర్ సుభాష్‌చంద్రబోస్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## నేడు చీఫ్‌విప్ జీ.వీ ఆధ్వర్యంలో ప్రజాదర్బార్



వినుకొండ,ఆగస్టు28,ప్రభాతవార్త: నేడు ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ఆధ్వర్యంలో పట్టణంలోని కొత్తపేట నందు గల కార్యాలయం వద్ద ప్రజాదర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని కార్యాలయ వర్గాలు గురువారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజా వినతులను జీ.వీ స్వీకరిస్తారని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన ప్రజలు ఏమైనా సమస్యలు ఉంటే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.

## బొల్లా.. నీ బెదిరింపులకు భయపడం......కూటమి నాయకుల హెచ్చరిక

వినుకొండ,ఆగస్టు28,ప్రభాతవార్త: మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఐదేళ్ళు అధికారం అడ్డుపెట్టుకుని వినుకొండ నియోజకవర్గంలో అనేక అక్రమాలకు పాల్పడ్డారని కూటమి నాయకులు విమర్శించారు. తెదేపా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బొల్లా



అధికారంలో ఉన్నప్పుడు అనేక మందిపై తప్పుడు కేసులు పెట్టి వేధించారని ఆరోపించారు. అలాంటి వ్యక్తి చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ,డీసీసీబీ ఛైర్మన్ మక్కెనపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. వైకాపా నాయకులు లాయర్ ఎం.ఎన్ ప్రసాద్‌కు కూటమి నాయకులను విమర్శించే స్థాయి లేదన్నారు. కూటమి పాలనలో జరుగుతున్న అభివృద్ధిని ఓర్వలేక వైకాపా అరాచక శక్తులు గ్రామాల్లో గొడవలు సృష్టిస్తున్నారని తెదేపాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని బెదిరింపులకు భయపడేది లేదని హెచ్చరించారు. సమావేశంలో జనసేన నాయకులు ఎన్. శ్రీనివాసరావు,తెదేపాకు చెందిన లాయర్లు పి. సైదారావు, సిద్ధయ్య, బి.శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో రెండవ రోజు వినాయకునికి ప్రత్యేక పూజలు

నకరికల్లు, ఆగస్టు 28 ప్రభాతవార్త : పట్టణంలోని పలు ప్రాంతాలలో వినాయకునికి ప్రత్యేక పూజలను భక్తులు, గణపతి మండపాల కమిటీల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. టెలిఫోన్ ఎక్స్చేంజి వద్ద ఉన్న మహావీర గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలను కన్వీనర్ వనమా పవన్ కుమార్ తదితరులు ప్రత్యేకంగా జరుపుతున్నారు. తొలిరోజు 1108 ఉండ్రాల్లతో సహస్రఅష్టోత్తర పూజా కార్యక్రమం జరిగింది. రెండవ రోజు 1108 వెలపండ్లతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదే విధంగా సాయంత్రం గరికతో సహస్రనామార్చన పూజ, చతుర్దశ మహామంగళ హారతులు ఇచ్చారు. పూజాల్లో పాల్గొన్న భక్తులకు ప్రసాద వితరణ చేసారు.



# పల్నాడు జిల్లా వార్త



## రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్‌కు స్వాగతం పలికిన ఎమ్మెల్యే, టిడిపి నాయకులు

నరసరావుపేట, ఆగస్టు 28 ప్రభాతవార్త : విదేశీ పర్యటన ముగించుకుని నియోజకవర్గానికి గురువారం వచ్చిన రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్‌గోనుగుంట్ల కోటేశ్వరరావుకు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు నాయకత్వంలో పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా వారు నకరికల్లు అడ్డరోడ్డు వద్ద ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కూటమి నాయకులు భారీ సంఖ్యలో వాహనాలతో పట్టణం వరకు ర్యాలీ చేసారు. స్దానిక టౌన్‌హాల్ లో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ రాష్ట్ర చైర్మన్‌గా ఉన్న కోటేశ్వరరావు తెలుగుదేశం పార్టీకి అందించిన సేవలను గుర్తు చేసారు. ఎన్నో ఎళ్లుగా వారు పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేసారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వారి సేవలను గుర్తించి సముచిత స్దానం అందించారని పేర్కొన్నారు. గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ తమ పై అభిమానంతో ర్యాలీ కార్యక్రమానికి హాజరైన పార్టీ శ్రేణులకు కృతఘ్ను తలు తెలిపారు.



## జిల్లాలో పెన్షన్‌లు యధాతథంగా కొనసాగించాలి : జాయింట్ కలెక్టర్

నరసరావుపేట, ఆగస్టు 28 ప్రభాతవార్త : పల్నాడు జిల్లాలో పెన్షన్‌లు యధాతథంగా కొనసాగించాలని జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరేఅన్నారు. గురువారం అధికారులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. పెన్షన్ అర్హత నోటీసులపై అప్పిలు తుది నిర్ణయంవచ్చే వరకు వారికి ప్రతి నెల పెన్షన్ అందించాలని సూచించారు. ఎంపిడివో వద్ద అప్పిలు చేసుకునేందుకు ఇంకా అవకాశం ఉందన్నారు.తాత్కాలిక వికలాంగత్వం సర్టిఫికేట్లు ఉన్న అర్హులకు కూడా పింఛన్లు అందించాలని సూచించారు. నోటీస్‌లు అందుకుని ఇప్పటి వరకు ఎవరైన అప్పిలు చేయనివారు ఉంటే మండల అభివృద్ధి కార్యాలయాల్లో అప్పిటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్‌తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




## మండలంలో అధికారుల తనిఖీ

నకరికల్లు, ఆగస్టు 28 ప్రభాతవార్త : మండలంలోని ఎరువుల దుకాణాలను గురువారం అధికారులు తనిఖీ చేసారు. తహశీల్దార్ కె పుల్లారావు, ఎస్ఐ సురేష్, డిప్యూటీ తహశీల్దార్ కోటిరెడ్డి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. దుకాణాలలో ఉన్న బిల్లు పుస్తకాలు,స్టాకు రిజిస్టర్, భౌతిక ఎరువుల వివరాలు వాటి ధరలను పరిశీలించారు. ఎమ్మార్పీ ధరకు మించి విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తీసుకొంటామని, కృతిమ కొరత ఎవ్వరూ సృష్టించవద్దన్నారు. రైతులకు విక్రయించిన ఎరువుల వివరాలు ఐఎఫ్ఎంఎస్ మిషన్లో ఏ రోజుకా రోజు డిబిటి ద్వారా రైతుల సేల్ అప్డేట్ చేయవల్సిందిగా డీలర్లను ఆదేశించారు. మండల వ్యవసాయాధికారి కే దేవదాసు వివిధ రకాల ఎరువుల నిల్వలను మండలానికి సంబంధించి తెలిపారు.



## పల్నాడు జిల్లాకు గుర్రం జాషువా పేరు పెట్టాలి

ఫిరంగిపురం, ఆగస్టు 28 ప్రభాతవార్త : పల్నాడు జిల్లాకు నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా పేరు పెట్టాలని సాధన సమితి నాయకులు డిమాండ్ చేసారు. గురువారం స్దానిక విగ్రహం వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. తొలుత వారు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి సంతకాల సేకరణ కార్యక్రమం జరిపారు. నాయకులు అడపా మోహన్, నాగేశ్వరరావులు మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి తమ వంతు మద్దతు తెలిపాల్సిన అవసరం ఉందన్నారు. తన రచనల ద్వారా సమాజాన్ని చైతన్యవంతులను చేసి ఎన్నో సేవలందించారని పేర్కొన్నారు. దీని పై ఇప్పటికే జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబుకు వినతిపత్రం అందించామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పేర్లు మార్పుకు సిద్దమైన నేపథ్యంలో తమ డిమాండ్‌ను ఆమోదించాలని నాయకులు కోరారు. కార్యక్రమంలో నాయకులు సతీష్, మరియదాసు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యమం కొనసాగుతుంది : వామపక్షాల నాయకులు

రొంపిచర్ల, ఆగస్టు 28 ప్రభాతవార్త : విద్యుత్ ఉద్యమం కొనసాగుతుందని వామపక్షాల నాయకులు అన్నారు. గురువారం స్దానిక గాంధీపార్క్ వద్ద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2000లలో ఆగస్టు 28న బషీర్‌బాగ్ విద్యుత్ ఉద్యమంలో అశువులు బాసిన అమర వీరుల సంస్మరణ సభను నిర్వహించారు. నాయకులు మారుతీ వరప్రసాద్, ఆంజనేయులు, ముప్పాళ్ల నాగేశ్వరరావు, కాసా రాంబాబు, ఏడు కొండలు,నల్లపాటి రామారావు, షేక్ సిలార్, రంగయ్య,వెంకట్, శివకుమారి తదితరులు పాల్గొని మాట్లాడారు. విద్యుత్ పోరాటంలో అశువులు బాసిన విష్ణువర్దన్‌రెడ్డి, రామకృష్ణ, బాలస్వామి చిత్ర పటాలకు తొలుత నాయకులు పూలమాలలు వేసి నివాళి తెలిపారు. అమరవీరులత్యాగం వృధా కాకూడదని , విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ఉద్యమం కొనసాగించాలని నాయకులు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే స్మార్ట్ మీటర్లు రద్దు చేస్తామని, బకాయిలను ప్రజలపై వేయకుండా చెల్లిస్తామని చెప్పి ప్రస్తుతం అదానీ బినామీ కంపె నీకి మేలు చేసే విధంగా చర్యలు అమలు చేస్తుందన్నారు.



## హెచ్ఐవి, ఎయిడ్స్,మత్తు పదార్ధాల పై అవగాహన

రొంపిచర్ల, ఆగస్టు 28 ప్రభాతవార్త : స్దానిక సమగ్ర శిశు అభివృద్ధి కార్యాలయంలో గురువారం హెచ్ఐవి, ఎయిడ్స్, మత్తు పదార్ధాల వినియోగం తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ సంస్ద, హ్యాండ్స్ అఫ్ కంపాషన్ సంస్దల ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రత్యేకంగా ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి సూపర్ వైజర్లు జోజమ్మ, గౌస్య, షమీమ్, సుల్తానా పాల్గొని మాట్లాడారు. గర్భిణి స్త్రీలకు సబంధించి ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కొందరు యువత మాదక ద్రవ్యాలతో తమ భవిష్యత్‌ను అంథకారం చేసుకొంటున్నారని వారిని రక్షించాలని సూచించారు. పిపిటిసి కౌన్సిలర్ జ్యోతి, శివా, మీరా, మేరీలు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సహాయం, టోల్ ఫ్రీ నెంబర్లు 1097 గురించి వివరించారు. కార్యక్రమలో పిఈలు బాజీ, జ్యోతి, రజని తదితరులు పాల్గొన్నారు.



## యువత కొరకు అవగాహన ర్యాలీ ...

నకరికల్లు, ఆగస్టు 28 ప్రభాతవార్త : హెచ్ఐవీ, ఎయిడ్స్ నివారణకు అవగాహన ర్యాలీ యువత కొరకు గురువారం మాచర్లజూనియర్ కళాశాలలో నిర్వహించారు. జిల్లా ఎయిడ్స్ నివారణ సంస్ద, రీడ్స్ టార్గెటెడ్ ఇంటర్వెన్షన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఐసిటిసి కౌన్సిలర్ శ్రీనివాస్ విద్యార్దులకు రిస్క్ ఫ్యాక్టర్స్, నివారణ చర్యలు, ప్రభుత్వ ఆరోగ్య సేవ లైన ఐసిటిసి, ఏఆర్‌టి సెంటర్లు, ఎస్‌టిఐ క్లినిక్స్ గురించి వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ శివ భాస్కర్, నాగూర్‌వలి, రీడ్స్ ప్రతినిధి మౌలాబీ, రమాదేవి, మస్తాన్‌బి అశాలు ర్యాలీకి సహకారం అందించారు. విద్యార్దులలో ఉన్న అనేక సందేహాలకు వారు సమాధానాలు తెలిపారు. ఐఈసీ మెటీరియల్స్ ప్రదర్శించారు.




## పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకుడిని పూజించాలి

నగర పంచాయతీ కమిషనర్ శివన్నారాయణ

గురజాల, ఆగస్టు 28 ప్రభాతవార్తః పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుని ప్రతిమలను పూజించాలని గురజాల నగర పంచాయతీ కమిషనర్ శివన్నారాయణ అన్నారు. వినాయక చవితిని పురస్కరించుకొని బుధవాంర పట్టణంలోని శ్రీపాత పాటేశ్వరి అమ్మవారి ఆలయం వద్ద శ్రీనివాస రైస్ ఇండస్ట్రీ ఆధ్వర్యాన మట్టి వినాయకుని ప్రతిమలను పంపిణీ చేశారు. కమిషనర్ శివన్నారాయణ చేతుల మీదుగా ఈ పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతికి హాని కలుగని మట్టి వినాయకుని ప్రతిమలను అందించడం ఎంతో అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో వినాయక చవితి పండుగను జరుపుకోవాలన్నారు. ప్రశాంత వాతావరణంలో నిమజ్జన వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. పట్టణ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస రైస్ ఇండస్ట్రీస్ ప్రొప్రయిటర్ గుండా లింగయ్య, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.



## అనధికార లేఅవుట్లను రెగ్యులైజ్ చేసుకోవాలి

గురజాల, ఆగస్టు 28 ప్రభాతవార్తః పట్టణంలోని అనధికార లేఅవుట్లను రెగ్యులైజ్ చేసుకోవాలని నగర పంచాయతీ కమిషనర్ శివన్నారాయణ అన్నారు. గురువారం పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నగర పంచాయతీ పరిధిలో ఏడు లేఅవుట్లను గుర్తించామన్నారు. జూన్ 30వ తేదీలోగా వేసిన అనధికార లేఅవుట్ల క్రమద్దీకరణకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ఈ పథకలో భాగంగా 14 శాతం ఓపెన్ స్పేస్ చార్జెస్‌లో 7 శాతం తీసుకోవడం జరుగుతుందన్నారు. వెంటనే దరఖాసఉ్తు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో నగర పంచాయతీ చైర్మన్ బడేజాని, వైస్ చైర్మన్ మన్నెం ప్రసాద్, టౌన్ ప్లానింంగ్ సిబ్బంది, రియల్ ఎస్టేట్ వ్యాపారులు పాల్గొన్నారు.




## రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా పర్యావరణహిత గణేశుని విగ్రహాలు

మాచర్ల, ఆగస్టు 29 ప్రభాతవార్త: వినాయక చవితి సందర్భంగా మాచర్ల రోటరీక్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణ హిత మట్టి గణేశుని విగ్రహ ప్రతిమలు పార్కు సెంటర్లో పట్టణ ప్రజలకు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా రోటరీ మాచర్ల అధ్యక్షులు తుమ్మల సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రజలు జలకాలుష్యానికి మూల కారణమైన ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు వాడకుండా రోటరీక్లబ్ తరపున 500 విగ్రహాలు పంపిణీ చేశామని తెలిపారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి ఆలేటి కోటేశ్వరరావు, కోశాధికారి యనమదల వెంకట్రామయ్య, రొటేరియన్లు డాక్టర్ రామకోటయ్య, నాగూర్‌వలి, సిద్ధంరాజు, రామ్మూర్తి, శంకర్, సత్యనారాయణ, గుండా నాగేశ్వరరావు, పోలూరి శ్రీను, మేడం నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, ఎస్.నరసింహారావు, జేవీకేఎస్ ప్రసాద్, చెరుకూరి నరసింహారావు, లీలా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## రోటరీ డిసిగ్నేషన్‌డే సందర్భంగా 100 మొక్కలు నాటిన సభ్యులు

మాచర్ల, ఆగస్టు 29 ప్రభాతవార్త: మాచర్లలో 3150 రోటరీ డిసిగ్నేషన్ డేను పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణలో భాగంగా మాచర్ల ప్రభుత్వ వైద్యశాలలో 100 మొక్కలు నాటినట్లు రోటరీ సభ్యులు తెలిపారు. ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రోటరీక్లబ్ సేవలను పలువురు పట్టణ ప్రజలు కొనియాడారు. రోటరీక్లబ్ ప్రెసిడెంట్ తుమ్మల ప్రసాద్, కార్యదర్శి ఆలేటి కోటేశ్వరరావు, కోవాధికారి యనమదల వెంకట్రామయ్య కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ సభ్యులు డాక్టర్ రామకోటయ్య, నాగూర్‌వలి, సిద్ధంరాజు, రామ్మూర్తి, శంకర్, సత్యనారాయణ, గుండా నాగేశన్వరరావు, పోలూరు శ్రీను, మేడం నాగేశ్వరరావు, తిర్లికా శ్రీనివాసరావు, ఎస్.నరసింహారావు, జేవీకేఎస్ ప్రసాద్, చెరుకూరి నరసింహారావు, లీలా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## పాడిరైతుల ఆర్థికాభివృద్ధే సంగం డైరీ ధ్యేయం: డైరెక్టర్ శ్రీనివాసరావు

మాచర్ల, ఆగస్టు 29 ప్రభాతవార్త: పాడిరైతుల అభివృద్ధికి సంఘం డైరీ కృషి చేస్తుందని గురజాల సంగం డైరీ డైరెక్టర్ పి.శ్రీనివాసరావు అన్నారు. గురువారం మాచర్ల మండలం గన్నవరం గ్రామంలో 2024-25 సంవత్సరానికి పాడి రైతులకు బట్వాడా రూ.1,78,50,795 గాను రూ.11,60,301 బోనస్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డైరీ మేనేజరు శ్రీనివాసరావు మాట్లాడుతూ పాడి పరిశ్రమ అభివృద్ధికి సంగం డైరీ ఎంతో కృషి చేస్తుందని, అందులో భాగంగా ప్రతి సంవత్సరం పాడి రైతులకు ప్రతి వంద రూపాయల పాల ఉత్పత్తికి 6.5 రూపాయలు బోనస్ పంపిణీ చేస్తుందన్నారు. అలానే పశువులకు సంబంధించిన బలం మందులు, దాణా కట్టలు, గడ్డి విత్తనాలు వంటికి వారికి సబ్సిడీపై అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శివరామకృష్ణ, పశువైద్యులు డాక్టర్ రవితేజ, సూపర్‌వైజర్ శివ, మట్టారెడ్డి, కందుల రామకృష్ణారెడ్డి, పాడి రైతులు పాల్గొన్నారు.



## స్త్రీశక్తి పథకం విజయోత్సవ సభను జయప్రదం చేయండి: ఎమ్మెల్యే

మాచర్ల, ఆగస్టు 29 ప్రభాతవార్త: స్త్రీశక్తి పథకాన్ని దిగ్విజయంగా అమలు చేసిన సందర్భంగా కారంపూడి మండల కేంద్రంలో నియోజకవర్గ మహిళామణులతో నిర్వహించే విజయోత్సవ సభను జయప్రదం చేయాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 29న శుక్రవారం ఉదయం 10 గంటలకు కారంపూడి ఆర్‌అండ్‌బీ బంగ్లా ఎదురుగా నిర్వహించే ఈ సభకు నియోజకవర్గ స్థాయిలోని మహిళలందరూ పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే మహిలలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పార్టీ శ్రేణులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారన్నారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ముఖ్యఅతిథులు హాజరవుతారని ఎమ్మెల్యే తెలిపారు.




## కారంపూడిలో జరిగే విజయోత్సవ సభను జయప్రదం చేయండి: మున్సిపల్ వైస్ చైర్మన్

మాచర్ల, ఆగస్టు 29 ప్రభాతవార్త: ఏపీ సీఎం చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్‌సిక్స్ హామీల్లో కీలక పథకమైన స్త్రీశక్తి పథకాన్ని విజయవంతంగా అమలు చేసి మహిళా మణులందరికీ ఆర్థిక భరోసాను చేకూర్చిన కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబుకు, నారా లోకేష్‌కు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డికి కృతజ్ఞతలు తెలిపేందుకు మహిళలచే కారంపఊూడిలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని మాచర్ల మున్సిపల్ వైస్‌చైర్మన్ కలివెల జ్యోతికిషోర్ కోరారు. ఈ సందర్భంగా జ్యోతికిషోర్ మాట్లాడుతూ సూపర్‌సిక్స్ హామీలన్నీ 90 శాతం అమలయ్యాయని, ఏడాది కాలంలోనే ప్రజలకు సంతృప్తికరమైన సంక్షేమాన్ని చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అందించిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికివందనం వంటి పథకాలను అమలు చేసి, ఆడపడుచుల ఆర్థిక ప్రగతికి చేయూతనందిస్తున్నామని వైఎస్ ఛైర్మన్ జ్యోతి అన్నారు. ఈ భారీ బహిరంగ సభకు మాచర్ల నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో పెద్దఎత్తున మహిళలు తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.



## ఘనంగా వినాయక చవితి వేడుకలు

కారంపూడి, ఆగస్టు 28 ప్రభాతవార్త: మండలంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామాల్లో ఉత్సాహంగా వినాయకుని విగ్రహాలు ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నచిన్న మండపాల నుంచి పెద్ద మండపాలను ఆయా కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు. వినాయక చవితి పండుగను ఘనంగా జరుపుకున్నారు. ప్రజలు గణనాథుని విగ్రహాలను కళాత్మకంగా అలంకరించి ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. కారంపూడిలోని టూటౌన్ సెంటర్‌లో గణేష్ నవరాత్రి మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. గాంధీబొమ్మ సెంటర్లోని శ్రీవాసవీ ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో 49వ గణేష్ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఎన్ఎస్‌పీ కాలనీలో గణేష్ గుడి వద్ద కాలనీవాసుల గణేష్ ఉత్సవాలు జరిగాయి. అంకాలమ్మ గుడి వద్ద కాపు సంఘం ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరిగాయి. చింతపల్లి, ఒప్పిచర్ల, పెద్దకొదమగుండ్ల, ఇనుపరాజుపల్లె, కాచవరం తదితర గ్రామాల్లో గణేష్ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. గణనాథుని పత్రితో అలంకరించి పూజలు చేశారు.



బాపట్ల జిల్లా వార్త



## విఘ్నేశ్వరుని పూజా కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొన్న జిల్లా ఎస్పీ తుషార్ డూడి

బాపట్ల,ఆగస్టు28,ప్రభాతవార్త: బాపట్ల జిల్లా పోలీసులు సంయుక్తంగా జిల్లా ఏఆర్ కార్యాలయంలో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి వినాయక చవితి పర్వదినం సందర్భంగా బుధవారం విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విఘ్నేశ్వరుని పూజా కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపిఎస్ సాంప్రదాయ వస్త్రధారణలో కుటుంబ సమేతంగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. వేదమంత్రాల నడుమ, శాస్త్రోక్తంగా విఘ్నేశ్వరుని ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొనడానికి కుటుంబ సమేతంగా విచ్చేసిన జిల్లా ఎస్పీ శ్రీ తుషార్ డూడి ఐపిఎస్ గారిని, వేదమంత్రోచ్చారణల నడుమ పూర్ణకుంభంతో ఏఆర్ డీఎస్పీ పి.విజయ సారధి సాదరంగా ఆహ్వానించారు. పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించబడి విజయవంతంగా ముగిసిన అనంతరం జిల్లా ఎస్పీ దంపతులకు, ఎస్పీ తల్లిదండ్రులకు ఏఆర్ డీఎస్పీ దంపతులు వస్త్రాదులు అందజేసి సత్కరించారు. జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజ కార్యక్రమాన్ని నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ విధంగా పండుగలను ఒక కుటుంబ వాతావరణంలో జరుపుకోవడం ద్వారా పోలీస్ సిబ్బంది మధ్య స్నేహభావం, ఐక్యత మరింతగా పెంపొందుతుందన్నారు. ప్రజల రక్షణ, భద్రత కోసం నిరంతరం విధుల్లో నిమగ్నమై ఉన్న పోలీస్ సిబ్బంది పండుగలను ఉత్సాహభరితంగా జరుపుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమన్నారు. వినాయక చవితి వంటి పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాల ప్రతీకలుగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ పి.విజయ సారధి, ఎస్బి ఇన్స్పెక్టర్ నారాయణ, రిజర్వ్ ఇన్స్పెక్టర్ మొలుద్దీన్, బాపట్ల టౌన్ ఇన్స్పెక్టర్ ఆర్.రాంబాబు, రూరల్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాసరావు, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.హరికృష్ణ ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పూండ్ల బాధిత కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటాం

బాపట్ల,ఆగస్టు28,ప్రభాతవార్త: బాపట్ల మండలం పూండ్ల గ్రామంలో చెరువులో పడి ఇద్దరు విద్యార్థులు కలువ పూలు కోసం వెళ్లి మృత్యువాత పడిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది.ఇద్దరుచిన్నారు మృతి వార్త తెలుసుకున్న బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విషాద సంఘటన తనను కలచి వేసిందన్నారు. కలువ పూల కోసం చెరువులో దిగి గ్రామానికి చెందిన సైకం నాగభూషణం(17),సుద్దపల్లి శ్రీమంత్(15) అనే విద్యార్థులు మృత్యువాత పడిన సంఘటన హృదయ విదారకరమన్నారు. సంతోషంగా పండుగ వేడుకలు జరుపుకుంటున్న తరుణంలో ఈ సంఘటన రెండు కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపడం బాధాకరం మన్నారు. ఆ కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని , ఆ కుటుంబాలను అన్ని విధాలుగా అదుకుంటామని భరోసా ఇచ్చారు. మృతుల కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ తరఫున ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నామన్నారు.జరిగిన దురదృష్టకర సంఘటనతో తల్లడిల్లి పోతున్న ఆ కుటుంబాలకు కొండంత ధైర్యాన్ని ఇవ్వాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నామని ఆయన తెలిపారు.



## గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన వేగేశన

బాపట్ల,ఆగస్టు28,ప్రభాతవార్త: బాపట్ల పట్టణం మున్నవారిపాలెంలో వినాయక చవితి పర్వదినం సందర్భంగా ఏర్పాటుచేసిన వినాయక మండపాన్ని సందర్శించి స్వామివారికి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గురువారం ప్రత్యేకపూజలు నిర్వహించారు.గణనాధుని అశ్వీస్సులు అందరిపై ఉండాలని భగవంతుడిని కోరుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, వార్డు ప్రెసిడెంట్ ధర్మేందర్ రెడ్డి, శివారెడ్డి, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు



## వినాయక విగ్రహాల నిమజ్జన సమయంలో ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలి

బాపట్ల,ఆగస్టు28,ప్రభాతవార్త: వినాయక విగ్రహాల నిమజ్జన సమయంలో ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లాఎస్పీ తుషార్‌డూడి తెలిపారు.స్థానికజిల్లా ప్రధానపోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ తుషార్‌డూడి గురువారం మాట్లాడుతూ ఉధృతంగా ప్రవహించే కాలువలు, వాగులు, నదులలో నిమర్జనాలు నిర్వహించకూడదన్నారు.పోలీస్ శాఖ సూచించిన సురక్షితమైన ప్రదేశాలలోనే నిమర్జనాలు నిర్వహించాలని ఊరేగింపు సమయంలో డీజే, అసభ్యకర నృత్య ప్రదర్శనలు నిర్వహించకూడదని ఆయన తెలిపారు.బాపట్ల జిల్లా వ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్న నేపథ్యంలో, రాబోయే రోజుల్లో జరగబోయే వినాయక నిమజ్జన కార్యక్రమాలు శాంతియుతంగా, సురక్షితంగా, సాంప్రదాయబద్ధంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసులు తగిన భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు.వినాయకుని నిమజ్జన కార్యక్రమాలను దృష్టిలోపెట్టుకొని ప్రజలకు, ఉత్సవ కమిటీ నిర్వాహకులకు ముఖ్య సూచనలు, హెచ్చరికలు జారీ చేయడం జరిగిందన్నారు.పొంగి పొర్లుతున్న నదులు, వాగులు, వంకల్లో నిమజ్జనానికి దూరంగా ఉండాలన్నారు.ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా జిల్లా వ్యాప్తంగా అనేక చోట్ల వాగులు, వంకలు, నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో భక్తులు వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న నదులు, వాగులు, వంకల్లో దిగకూడదన్నారు. కల్వర్టులు, చప్టాలపై వరద నీరు పొంగి ప్రవహిస్తున్నప్పుడు వాటిని దాటే ప్రయత్నం ఎట్టి పరిస్థితుల్లోనూ చేయకూడదన్నారు. ఇటువంటి నిర్లక్ష్యం వలన ప్రాణాలకు ముప్పు కలిగే ప్రమాదం ఉంది. అందువలన ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా పాటించాలి. పోలీసులు సూచించిన సురక్షిత ప్రదేశాల్లోనే వినాయక నిమర్జనాలు నిర్వహించాలన్నారు.ఊరేగింపు సమయంలో పాటించవలసిన నియమాలను పాటించాలన్నారు. వినాయక నిమజ్జన ఊరేగింపులు శాంతియుతంగా, సాంప్రదాయ బద్ధంగా నిర్వహించుకోవాలని ఆయన హెచ్చరించారు. ఇతర మతాలు, వర్గాలు, వ్యక్తులను కించపరిచే విధంగా వ్యాఖ్యలు, నినాదాలు చేసే ఊరుకునేది లేదన్నారు. ప్రజా శాంతికి భంగం కలిగించే విధంగా ఎవరూ ప్రవర్తించకూడదన్నారు. ఊరేగింపులో ఉపయోగించే వాహనాలు మంచి కండిషన్లో ఉండాలని వాటి వివరాలను ముందుగానే సంబంధిత పోలీసులకు తెలియచేయాలన్నారు.మద్యం సేవించిన వారు ఊరేగింపులో, నిమజ్జన కార్యక్రమాల్లో పాల్గొనకుండా కమిటీ సభ్యులే తగు చర్యలు తీసుకోవాలన్నారు. నిమజ్జన ఊరేగింపుల్లో డీజే సౌండ్ సిస్టమ్స్ వినియోగించడం నిషేధమన్నారు. అసభ్యకర వేషధారణలు, నృత్య ప్రదర్శనలు నిర్వహించరాదు. వృద్ధులు, చిన్నారులను నిమజ్జన కార్యక్రమాలకు దూరంగా ఉంచాలన్నారు. ఊరేగింపు సమయంలో రంగులు చల్లడం, బాణాసంచా పేల్చడం వంటివి మానుకోవాలని ఆయన సూచించారు. నిమజ్జన ప్రదేశంలో అధికారులు ఇచ్చే మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలి.వినాయక నిమజ్జనాలు సక్రమంగా, సురక్షితంగా జరిగేందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమని, ప్రజలు భక్తిశ్రద్ధలతో, శాంతియుతంగా ఉత్సవాలు నిర్వహించాలని, ఎటువంటి వివాదాలు, అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూసుకోవాలన్నారు. నదులు, వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్న తరుణంలో అధికారులు సూచించిన ప్రదేశాల్లోనే వినాయక విగ్రహాల నిమజ్జనాలు చేయాలన్నారు. పోలీసుల సూచనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఏమైనా అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకునే అవకాశం ఉన్నా, పోలీస్ శాఖ సహకారం అవసరమైనా వెంటనే స్థానిక పోలీస్ అధికారులకు లేదా టోల్ ఫ్రీ నెంబర్ 112 కు కాల్ చేసి సమాచారం అందించాలని, ప్రజలకు భద్రత కల్పించేందుకు పోలీస్ శాఖ సంసిద్ధంగా ఉందన్నారు.



## జిల్లాలో అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందజేయాలి

బాపట్ల,ఆగస్టు28,ప్రభాతవార్త: జిల్లాలో అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందజేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. గురువారం అమరావతి సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, ఎంఐ ట్యాంకులు, గ్రౌండ్ వాటర్, పీఎం కుసుమ్ కు సంబంధించిన భూ సమస్యలు, పెన్షన్లు, సానుకూల ప్రజా దృక్పథం, యూరియా లభ్యత, ధర నిర్ణయం, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మాట్లాడుతూ, పి. ఎం కుసుమ్ పథకం కింద జిల్లాలోని 22 ఫీడర్లకు 7 సబ్ స్టేషన్ల పరిధిలో 17 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తికి 82.5 ఎకరాల భూమిని రైతుల వద్ద నుండి తీసుకుంటున్నట్లు అయన తెలిపారు. సూర్యలంక బీచ్ దగ్గర గల ఇండియన్ ఎయిర్ ఫోర్స్ కేంద్రమునకు నీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేవని, 2015 సంవత్సరంలో మంజూరు చేసిన పనులలో 70 పనులు పూర్తయినట్లుగా, మిగిలిన 30 పనులను త్వరలో పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవడమైనదని ఆయన తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద పెన్షన్ పొందుతున్న ఆరోగ్య మరియు వికలాంగుల పింఛన్లలో వారి సదరం ధ్రువీకరణ పత్రాల పునః పరిశీలనలో భాగంగా అర్హత ఉండి పింఛన్ నిలుపుదల అయినటువంటి లబ్ధిదారులు ఎంపీడీవోలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు పింఛన్ ఇవ్వడం జరుగుతుందని, వారి సదరం ధ్రువీకరణ పత్రాలను మరోసారి పునః పరిశీలన చేయడం జరుగుతుందన్నారు. ఆ దశలో అనర్హులుగా తేలిన ఎడల వారికి పింఛన్ నిలుపుదల చేయడం జరుగుతుందన్నారు. మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల మరమ్మతులు కాలువలలో పూడిక తీత తదితర పనులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు చేపట్టాలని అధికారులకు సూచించారు. భూగర్భ జలాలు పెంచేందుకు నీటి సంరక్షణ పనులను విరివిగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సంయుక్త కలెక్టర్ జి.గంగాధర్ గౌడ్, డి ఆర్ డి ఎ పి డి శ్రీనివాసరావు, ఏపీ సీపీడీసీఎల్ ఎస్సీ ఆంజనేయులు, హౌసింగ్ పీడీ వెంకటేశ్వరరావు, డిఎం మార్క్ఫెడ్ కరుణశ్రీ,మహిళా శిశు సంక్షేమ అధికారి రాధా మాధవి, ఏ ఏ ఓ అనురాధ మరియు తదితరులు పాల్గొన్నారు.

## సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో మన రాష్ట్రం ముందుండాలి

బాపట్ల,ఆగస్టు28,ప్రభాతవార్త: సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముందుండాలని విస్తరణ శిక్షణా కార్యాలయ ప్రిన్సిపాల్ డి. వెంకట్రావు అన్నారు.స్థానిక విస్తరణ శిక్షణా కేంద్రం లో రెండు రోజుల పాటు జరగనున్న శిక్షణా కార్యక్రమాన్ని గురువారం ప్రిన్సిపల్ వెంకటరావు ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక అభివృద్ధి మరియు సామాజిక న్యాయము సాధించడానికి ప్రణాళికల తయారీ మరియు అమలును స్థానిక ప్రభుత్వాలకు అప్పగిస్తూ రాజ్యాంగ బద్ధతను కల్పించబడిందన్నారు. రెండు రోజుల పాటు జరగనున్న శిక్షణా కార్యక్రమంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, స్థానికీకరణ ప్రత్యేక, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో మన రాష్ట్రం ముందుండే విధంగా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. పంచాయతీ పురోభివృద్ధి సూచిక2.0 లో వచ్చిన మార్పులను పిఎఐ లాగిన్ వినియోగించి ఆయా గ్రామ పంచాయతీలు సాధించిన స్కోర్ల ను పరిశీలించి తక్కువ స్కోర్ సాధించుటకు గల కారణాలను గుర్తించి వెనుకబడిన సూచికలను మేరుగుపడుటకు ప్రజా భాగస్వామ్యముతో అందుబాటులో ఉన్న ఆర్థిక, సామాజిక మానవ వనరులతో పారదర్శకంగా గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలను రూపొందించుకునే విధముగా, అత్యుత్తమ ఫలితాల సాధనే లక్ష్యంగా శిక్షణలు ఉండాలన్నారు. ఈ శిక్షణ అనంతరం పంచాయతీ పురోభివృద్ధి సూచికలలో స్పష్టమైన మార్పుతో కూడిన పురోభివృద్ధి తీసుకురావాలని సూచించారు. సుస్థిర అభివృద్ధి,లక్ష్యాలు స్థానీకరణ ప్రత్యేక టివోటి ఓరియెంటేషన్ శిక్షణా కార్యక్రమంలో నెల్లూరు, ప్రకాశం,గుంటూరు,కృష్ణ జిల్లాలనుంచి సుమారు 48మంది మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ లలిత, ఎన్.ఐ.ఆర్.డి సీనియర్ కన్సల్టెంట్ మరియు రిసోర్స్ పర్సన్ లు గా విస్తరణ శిక్షణ కేంద్రం ఫ్యాకల్టీ సిబ్బంది పాల్గొన్నారు.




## ప్రతి జిల్లా కేంద్రంలోనూ తెలుగు అకాడమీ శాఖలను ఏర్పాటు చేయాలి

బాపట్ల,ఆగస్టు28,ప్రభాతవార్త: సుదీర్ఘ పోరాటాల అనంతరం తెలుగుకు ప్రాచీన భాష హోదా దక్కినప్పటికీ ఆ గౌరవాన్ని నిలుపుకోవడం క్లిష్టతరంగా మారిందని, ఆంగ్ల భాషా వ్యామోహమే అందుకు ప్రధాన కారణమని బాపట్ల జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు, రచయిత తిమ్మన శ్యామ్ సుందర్ అన్నారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ మొట్టమొదటి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆవిర్భవించేందుకు దోహదపడిన తెలుగు భాష మనుగడ ప్రశ్నార్థకంగా మారకముందే భాషాభిమానాన్ని పెంపొందించేందుకు క్షేత్రస్థాయిలో కృషి జరగాలని ఆయన అవేదన వ్యక్తంచేశారు. పీజీ స్థాయి వరకు తెలుగును ఒక ఖచ్చితమైన పాఠ్యాంశంగా చేరిన నాడే మార్పుకు అవకాశం ఉంటుందన్నారు. నేటి తరం విద్యార్థులకు తెలుగు పుస్తకాల పట్ల ఆసక్తి లేకపోవడంతో తెలుగులో తప్పులు లేకుండా చదవలేని దుస్థితి ఏర్పడిందన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలోనూ తెలుగు అకాడమీ శాఖలను ఏర్పాటు చేసి మాతృభాష ఆవశ్యకత పట్ల అవగాహన కల్పిస్తే ఈ సమస్య కొంతవరకు పరిష్కారం అవుతుందన్నారు. ముఖ్యంగా తెలుగు తల్లికి జన్మస్థానమైన బాపట్లలో అకాడమీ తొలి శాఖను ఏర్పరచాలని విజ్ఞప్తి చేశారు. తొలి తెలుగు భాషా మూలాలు కలిగిన బాపట్ల జిల్లా కేంద్రంలో ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి, అనువాద రచనల ప్రచురణ, గ్రంథాలయాల అభివృద్ధితోపాటు బాల సాహిత్యాన్ని వెలువరించడం ద్వారా భాషను పరిరక్షించుకోవలసిన ఆవశ్యకత అందరి పై ఉందన్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించాలి

-తెనాలి డిఎస్పీ జనార్ధనరావు

పొన్నూరు, ఆగస్టు 28,ప్రభాతవార్త: వినాయక చవితి ఉత్సవాలను ప్రతి ఒక్కరూ ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని తెనాలి డిఎస్పీ జనార్ధనరావు సూచించారు. మండల పరిధిలోని కసుకర్రు, పచ్చలతాడిపర్రు తదితర గ్రామాల్లో ఆయన పర్యటించి వినాయక ఉత్సవ కమిటి నిర్వాహకులతో మాట్లాడారు. గతంలో ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో చిన్న చిన్న ఘర్షణలు ఏర్పడ్డ నేపథ్యంలో ఈసారి కౌన్సిలింగ్ ఇచ్చేందుకు ఆయా గ్రామాల్లో సందర్శించారు. ఉత్సవాల సందర్భంగా డిజెలను ఏర్పాటు చేయరాదన్నారు. ఎలాంటి గొడవలు జరిగినా కఠిన చర్యలు తీసుకొంటామన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించబోమని హెచ్చరించారు. ప్రధానంగా రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. ఉత్సవాలు నిర్వహించేవారు ఎప్పుడు స్వామివారిని నిమజ్జనోత్సవానికి తీసుకెళాతారు, ఎక్కడికి వెళతారు తదితర వివరాలను పోలీసులకు తెలియజేయాలన్నారు. డిఎస్పీ వెంట అర్బన్, రూరల్ సిఐలు లావూరి వీరానాయక్, యాదల కోటేశ్వరరావు, రూరల్ ఎస్సై గండు కిరణ్‌బాబు తదితరులున్నారు.




## 31న ప్రతిభా అవార్డులు అందజేత

పొన్నూరు, ఆగస్టు 28,ప్రభాతవార్త: ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 31వ తేదీన సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్, కెవిఆర్ జయలక్ష్మి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ నేషనల్ ప్రతిభా అవార్డులు-2025 అందజేయనున్నట్లు నిర్వాహకులు డాక్టర్ పి.నాగయ్య, మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు లక్ష్మీపురంలోని చలపతి ఇంజనీరింగ్ కళాశాలలో మధ్యాహ్నం 2గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి చలపతి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ ఛైర్మన్ వైవి ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు. ఇప్పటికే ప్రతిభా అవార్డులకు ఎంపికైన వారికి సంబంధిత పత్రాలను పంపినట్లు చెప్పారు. ఎంపికైనవారందరూ కార్యక్రమానికి హాజరై అవార్డులను అందుకోవాలని వారు కోరారు. ప్రైవేట్ రంగంలోని వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.



## విఘ్నాధిపతి వినాయకస్వామి

పొన్నూరు, ఆగస్టు 28,ప్రభాతవార్త: విఘ్నాలకు అధిపతి గణపతి అని, ఆయన ఆశీస్సులు అందకొంటే అంతా శుభమే జరుగుతుందని టిడిపి నాయకులు అన్నారు. పట్టణంలోని శాంతినగర్‌లో ఏర్పాటు చేసిన గణపతి ఉత్సవంలో టిడిపి నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలిపూజలు అందుకునే స్వామివారుగా వినాయకుడిని పూజిస్తుంటారన్నారు. వినాయక ఉత్సవాలను మతాలు, కులాలు, ప్రాంతాలకు అతీతంగా నిర్వహిస్తుంటారన్నారు. ఒకరకంగా చెప్పాలంటే వినాయక ఉత్సవాలు మత సామరస్యానికి ప్రతీకలన్నారు. ఉత్సవ కమిటి సభ్యులంతా ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సవాలను జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు పఠాన్ ఫిరోజ్‌ఖాన్, కత్తుల రవికిరణ్, మాకాని బలరాం, హరిత పర్నీచర్ అధినేత సంజారావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలి

పొన్నూరు, ఆగస్టు 28,ప్రభాతవార్త: ప్రజా వ్యతిరేక విధానాలైన విద్యుత్ చార్జీల భారాన్ని ఉపసంహరించుకోవడం, ట్రూఅప్ చార్జీలను ఎత్తివేయడం, స్మార్ట్ మీటర్ల విధానాన్ని రద్దు చేయడం వంటివాటిపై ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోవాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో గురువారం బషీర్‌బాగ్ విద్యుత్ పోరాటంలో అమరలైన వారికి సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యుత్ పోరాటంలో అమరులైన రామకృష్ణ, విష్ణువర్ధనరెడ్డి, బాలస్వామిల స్ఫూర్తితో మరో విద్యుత్ పోరాటానికి సిద్ధమవుతున్నట్లు చెప్పారు. సిపిఎం మండల కార్యదర్శి నిమ్మకూరి రమేష్‌బాబు మాట్లాడుతూ విద్యుత్ సంస్కరణల పేరుతో రాష్ట్ర ప్రజానీకంపై కూటమి ప్రభుత్వం మోపుతున్న విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ప్రజలు మరో విద్యుత్ పోరాటానికి సిద్ధం కావాలని కోరారు. 25సంవత్సరాల క్రితం విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా హైదరాబాదులోని బషీర్‌బాగ్‌లో ప్రదర్శన నిర్వహిస్తున్న వారిపై అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వం పోలీసులతో కాల్పులు జరిపించడంతో రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామి మృతి చెందారన్నారు. విద్యుత్ చార్జీల భారాన్ని ఎత్తివేయాలని, స్మార్ట్ మీటర్లను, ట్రూ అప్ చార్జీలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ అమరవీరులను స్మరించుకుంటూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రాంబ్రహ్మాచారి, సెల్వం రాజు, ఆంటోని తదితరులు పాల్గొన్నారు.





## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

పొన్నూరు, ఆగస్టు 28,ప్రభాతవార్త: సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెనాలి డిఎస్పీ జనార్ధనరావు సూచించారు. పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఎరుకలవాడలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం సైబర్ నేరాలు ఎక్కువయ్యాయన్నారు. మారుతున్న ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకొని సులభంగా డబ్బులు సంపాదించేందుకు సైబర్ మోసాలకు పాల్పడుతున్నారన్నారు. ఇలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. లేదంటే నష్టపోయే ప్రమాదముందన్నారు. అక్రమ మద్యం విక్రయాలు, గంజాయి విక్రయాలు, గంజాయి సేవించడాలు, పేకాట, ఇతర జూదాలు అన్నీ చట్టరీత్యా నేరమన్నారు. మీ ప్రాంతంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగినా వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి యొక్క వివరాలను పోలీసులు గోప్యంగా ఉంచుతారన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించబోమన్నారు. మీ వాడలో ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరించినా పోలీసులకు తెలియజేయాలన్నారు. ఫోన్ చేసి మీ ఫోన్‌కు ఓటీపి వస్తుంది. చెప్పండి అని అడిగితే మీరు ఓటీపీని చెప్పవద్దన్నారు. ఓటీపి చెప్తే మన ఖాతాలోని నగదు మాయం అయ్యే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సిఐ లావూరి వీరానాయక్, ఎస్సై వాగాల శ్రీహరి తదితరులున్నారు.



## పెదవడ్లపూడి సాయి మందిరంలో చవితి పూజలు

మంగళగిరి, ఆగస్టు 28, ప్రభాతవార్త : పెదవడ్లపూడి భగవాన్ శ్రీ సత్య షిరిడి సాయిబాబా మందిరం ఆవరణలోని శ్రీ వరసిద్ధి వినాయకుని ఉపాలయం వద్ద వినాయక చవితిని పురస్కరించుకొని మందిరం ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన గణనాధునికి భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. మందిరం చైర్మన్ పాతూరి నాగభూషణం, సుధారాణి దంపతులు, గోమాత గోశాల కన్వీనర్ పాతూరి శ్రీనివాసరావు, రాధిక దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మందిరం చైర్మన్ పాతూరి నాగభూషణం మాట్లాడారు. హిందూ సాంప్రదాయంలో ఎటువంటి విఘ్నాలు జరగకుండా పనులు జరగడానికి తొలుత వినాయకుడుని పూజిస్తామన్నారు. వర్షాలు పడుతున్నప్పటికీ మండపాల వద్దకు భక్తులు హాజరై భక్తి శ్రద్ధలతో పూజలు ఆచరించారన్నారు. వినాయకుడి మండపాల వద్ద గతంలో నాలుగు రకాల టాక్స్ లు వసూలు చేసే వారని, మంత్రి నారా లోకేష్ చొరవతో కూటమి ప్రభుత్వం మండపాలపై టాక్స్ లు తొలగించి, మండపాలకు ఉచితంగా విద్యుత్ ఇవ్వడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మందిరం గోమాత గోశాల కన్వీనర్ పాతూరి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు అన్నే శరత్, వల్లూరి శ్రీనివాసరావు, సాంబయ్య, నాగళ్ళ సుబ్బయ్య, జవ్వాది సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## వినాయక పుస్తకాలు పంపిణీ

మంగళగిరి, ఆగస్టు 28, ప్రభాతవార్త : వినాయక చవితి సందర్భంగా సీనియర్ టిడిపి నాయకులు సేవారత్న మునగపాటి హనుమంతరావు జ్ఞాపకార్థం వారి కుమారులు టిడిపి యువ నాయకులు మునగపాటి ప్రసన్న వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం మిద్దె సెంటర్లో గల వినాయకుడు దేవస్థానం వద్ద వినాయక పుస్తకాలను, అగరబత్తులు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రసన్న వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మునగపాటి నాగరాజు, మునగపాటి పూర్ణచంద్రరావు, భాష, ఆలీ, శంకర్, సుబ్బారావు, నాగేశ్వరావు పాల్గొన్నారు.



## మానసిక ఒత్తిడి నివారణకు కెఎల్‌యులో అవగాహన సదస్సు

తాడేపల్లి,ఆగష్టు 28,ప్రభాతవార్త : విద్యార్థుల్లో ఒత్తిడిని తగ్గించేందుకు కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ సరికొత్త ప్రయత్నం మొదలెట్టింది.మానసిక కౌన్సిలర్ల ద్వారా విద్యార్థులకు మానసిక ఒత్తిడి నుంచి బయట పడడం ఎలా అనే అంశంపై అవగాహన కల్పిస్తున్నారు,చేయిస్తున్నారు.దీనివల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత పెరగడంతోపాటు ఆత్మవిశ్వాసం కూడా పెరుగుతుందని భావిస్తున్నారు.సదస్సుకు విజయవాడలోని లలితా సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ మానసిక వైద్యురాలు డాక్టర్ మీనా ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థినులకు అవగాహన కల్పించారు.ఉమెన్ డెవలప్‌మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ కె.రూత్ రమయ్య మాట్లాడుతూ విద్యార్థుల్లో ఏకాగ్రత పెంచడమే ఈ కార్యక్రమం ముఖ్యఉద్దేశ్యమని తెలిపారు.ఈ సదస్సులో వర్సిటీ వైస్ చాన్సలర్ జి.పార్ధసారధివర్మ,ప్రొపెసర్ వైస్ చాన్సలర్లు డాక్టర్ ఎన్.వెంకట్‌రామ్,డాక్టర్ ఏవిఎస్ ప్రసాద్,డాక్టర్ కె.రాజశేఖరరావు,రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు,విద్యార్థి సంక్షేమ విభాగం డీన్ డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్,డీన్ సలహాదారు డాక్టర్ హబీబుల్లా ఖాన్,ఉమెన్ డెవలప్‌మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ రూత్ రమ్య తదితరులు పాల్గొన్నారు.





## రోడ్లపై.. గుంతల్లో... నీరు

తాడేపల్లి,ఆగష్టు 28,ప్రభాతవార్త : పట్టణ పరిధిలోని నులకపేటలోని చైతన్య ఆశ్రయం ఎదురుగా రోడ్డు గుంతల మయం కావడంతో ఇటీవల వర్షాలకు ఆ గుంతల్లో వర్షపు నీరు నిలిచింది.దీంతో పాఠశాలకు పంపాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు తల్లిదండ్రులు వాపోతున్నారు.ప్రతిరోజు ఈ రహదారి గుండా ఎక్కువ సంఖ్యలో ఇసుక లారీలు,మట్టి లారీలు,డంపింగ్ వెహికల్స్ నిత్యం వెళ్తుంటాయి.వాహనాలు వెళ్ళే సమయంలో గుంతల్లోని నీరు తమపై పడుతోందని విద్యార్థులు వాపోతున్నారు.రోడ్లు గుంతలమయం కావడంతో వాహనదారులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.కొంతమంది ఆ గుంతల్లో పడి ప్రమాదాలకు గురవుతున్నారు.పలుమార్లు ఆర్ అండ్ బి,కార్పొరేషన్ అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రోడ్డుపై పడిన గుంతలను పూడ్చాలని నులకపేట స్థానికులు విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.



## జై గణేషా..జైజై:గణేషా: భారీగా తరలివచ్చిన భక్తులు

కొల్లిపర,అగష్టు 28 ప్రభాతవార్త: జై గణేషా..జైజై గణేషా...గణపతిపప్పా మోరియా..అంటూ భక్తులు గ్రామాల్లో మారు మ్రోగించారు.మండలంలోని వివిధ గ్రామాల్లో గత రెండు రోజుల నుంచి ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.కుడుములు,ఉండ్రాళ్ళు,పొంగళ్ళు,పానకం వంటివి గణేష్ మహరాజ్‌కు ప్రతిరోజూ నైవేద్యం పెట్టి,ప్రతి పూట ఒక దంపతులు పూజలలో





పాల్గొంటూ అత్యంత ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు.గణపతి ఉత్సవాల్లో భక్తులు అధికసంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు చేస్తున్నారు.ఇదేవిధంగా మండలంలోని వల్లభాపురం,మున్నంగి, దావులూరు,తూములూరు,చక్రాయపాలెం,అత్తోట,హనుమాన్‌పాలెం తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను సుందరంగా తీర్చిదిద్ది ఘనంగా పూజలు నిర్వహించారు.కొల్లిపర శ్రీషిర్డి సాయిబాబా మందిరంలో మహిళలు పూజలు నిర్వహించి భజనలు చేసారు.ఇదేవిధంగా మండల కేంద్రం కొల్లిపర బ్రహ్మణ ఐక్య వేదిక భవనం నందు నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కల్వకుంట్ల వీరభద్రయ్య దంపతులు,పోగుల రామలింగేశ్వరశర్మ దంపతులు,పరాశరం జగన్నాధాచార్యులు దంపతులు గణేష్ విగ్రహానికి ప్రత్యేక పూజలు జరిపారు.రెండవ రోజున మండలంలోని కొన్ని గ్రామాల్లో గణేష్ విగ్రహాలను ట్రాక్టరుపై ఊరేగించి కృష్ణానదిలో నిమజ్జనం చేసారు.ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్ల బిగింపును తక్షణమే నిలుపుదల చేయాలి

కొల్లిపర,అగష్టు 28 ప్రభాతవార్త: స్మార్ట్ మీటర్ల బిగింపును తక్షణమే నిలుపుదల చేయాలని ఏపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి అన్నారు.గురువారం మండల పరిధిలోని దావులూరు,తూములూరు గ్రామాల్లో రైతు సంఘం నాయకులు పర్యటించి పెంచిన విద్యుత్ చార్జీలు ..స్మార్ట్ మీటర్ల బిగింపుపై గ్రామస్తులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా శివసాంబిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో కరెంటు చార్జీలు తగ్గించకపోగా మరింత పెరగటం ఆందోళన కలిస్తుందన్నారు.పాతమీటర్లనే కొనసాగించాలన్నారు.కార్యక్రమంలో జిలుగు ముక్కంటి,పిల్లి బాబూరావు,బేతాళ శేఖర్,కాబోతు క్రాంతి,పల్లె మధుసూధనరావు,పీకా విజయరావు,అంబటి సుధాకర్,కోలాటి రవి తదితరులు పాల్గొన్నారు.



## మెగా డిఎస్సీ ఎంపిక అభ్యర్థుల ధృవపత్రాల పరిశీలన ప్రారంభం

గుంటూరు విద్య,ఆగష్టు 28,ప్రభాతవార్త : ప్రభుత్వ జిల్లా పరిషత్ మున్సిపల్ గురుకులాలు తదితర పాఠశాలల్లో ఉపాధ్యాయుల పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన మెగా డిఎస్సీ-2025 సంబంధించి ఎంపికైన అభ్యర్థుల ధృవపత్రాల పరిశీలన కార్యక్రమం గురువారం స్థానిక ఏసి కళాశాలలో ప్రారంభమైంది.కాల్ లెటర్ అందుకున్న అభ్యర్థుల నిర్ణీత ధృవపత్రాల పరిశీలన కార్యక్రమానికి ముఖ్య పరిశీలకులుగా రాష్ట్ర పాఠశాల విద్య జాయింట్ డైరెక్టర్ పి.శైలజ కార్యక్రమానికి హాజరయ్యారు.గుంటూరు రీజనల్ జాయింట్ డైరెక్టర్ బి.లింగేశ్వరరెడ్డి,జిల్లా విద్యాశాఖాధికారి సి.వి.రేణుక,పల్నాడు జిల్లా విద్యాశాఖాధికారి చంద్రకళ,బాపట్ల విద్యాశాఖ అధికారి పురుషోత్తం తదితర అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి ధృవపత్రాల పరిశీలన కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.మొత ం 19టీమ్‌లను ఏర్పాటుచేసి ప్రతి టీమ్ కూడా 50మంది అభ్యర్థుల ధృవపత్రాలను పరిశీలించే విధంగా కార్యక్రమాన్ని రూపకల్పన చేశారు.ప్రతి టీమ్‌లో ఒక ప్రధానోపాధ్యాయులు,ఒక ఎంఈవో,ఒక రెవెన్యూ అధికారి, క్లరికల్ ఉద్యోగి,కంప్యూటర్ ఆపరేటర్లు ఉండేలా ఏర్పాటు చేశారు.గురువారం ధృవపత్రాల పరిశీలన ప్రశాంతంగా జరిగినట్లు అధికారులు పేర్కొన్నారు.అభ్యర్థులు సర్టిఫికేట్లు పరిశీలన కొరకు కళాశాల్లో ఆయా టీమ్‌లు ఏ రూములో ఏ ప్రదేశంలో ఉన్నాయో అనే అంశాలను ఆయా టీమ్‌ల సంఖ్యల వారీగా డిస్ప్లే బోర్డుల ద్వారా ప్రదర్శించి అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలక్కుంగా అధికారులు తగిన చర్యలు చేపట్టారు.ఒక మెడికల్ క్యాంపును కూడా అభ్యర్థుల సౌకర్యార్థం కోసం ఏర్పాటు చేశారు.అభ్యర్థులు వేచి ఉండడానికి తగిన ఏర్పాట్లను అధికారులు పూర్తి స్థాయిలో చేపట్టారు.







## మెగా డిఎస్సీ ఎంపిక విభిన్న ప్రజ్ఞావంతులకు విద్యాశాఖ అధికారుల సూచన

గుంటూరు విద్య,ఆగష్టు 28,ప్రభాతవార్త : మెగా డిఎస్సీ 2025 కు సంబంధించి ధృవపత్రాల పరిశీలనకు హాజరైన విభిన్న ప్రజ్ఞావంతుల కేటగిరికి సంబంధించిన అభ్యర్థులు గుంటూరు గవర్నమెంట్ హాస్పటల్ నందు శనివారం అనగా 30.08.2025న వారి వద్దనున్న అన్ని ధృవపత్రాలతో మెడికల్‌బోర్డు నందు పరీక్షకు హాజరై వారి సామర్థ్యమునకు సంబంధించిన ధృవపత్రాలను పొందవలెను.అలాగే సామర్థ్య పరీక్ష నిమిత్తం ఒక్కొక్క అభ్యర్థి రూ.1500లు గుంటూరు గవర న్నమెంట్ హాస్పటల్ వారికి పరీక్ష నిమిత్తం చెల్లించవలెనని తెలియజేయడమైంది.

## అవార్డుకు ఎంపికైన పి.ఏ.యస్ కళాశాల ప్రిన్సిపాల్

పెదనందిపాడు ఆగస్టు 28 ( ప్రభాతవార్త).తమిళనాడు విల్లుపురం లో స్థాపించబడిన "సైంటిఫిక్ లారెల్స్ " ప్రముఖ అంతర్జాతీయ శాస్త్రీయ అవార్డులను విశిష్ట పండితులకు, నిపుణులకు మరియు పరిశోధకులకు ఆందిస్తుంది. ముఖ్యంగా సైన్స్ టెక్నాలజీ లో విశేష కృషి చేసిన వారికీ సైంటిఫిక్ లారెల్స్ అవార్డులను అందిస్తుంది. ఇది భారత ప్రభుత్వ కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (లీదితి) ఆమోదం పొందిన సంస్థ. "సైంటిఫిక్ లారెల్స్ " 2025 అవార్డ్స్ నామినేషన్స్ లో డా. జి వీర రాఘవయ్య కు కంప్యూటర్ సైన్స్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ లో డిస్టింగ్విష్డ్ ఎకడమీషియన్ అవార్డుని అందిచడం జరిగినది.దాదాపు మూడు దశాబ్దాల విద్యా బోధన, సురక్షి త వ్యవస్థలు మరియు కృత్రిమ మేధస్సులో ప్రభావవంతమైన పరిశోధన మరియు అనేక జాతీయ మరియు అంతర్జాతీయ గుర్తింపులతో, ప్రొఫెసర్ డాక్టర్ గుర్రం వీర రాఘవయ్య సైంటిఫిక్ లారెల్స్ కింద "విశిష్ట విద్యావేత్త అవార్డు"కు ఎంపిక చేయడం జరిగినది.వారు పబ్లిష్ చేసిన పేపర్స్ భవిష్యత్ తరాల కంప్యూటర్ సైన్స్ నిపుణులను మరియు క్వాంటం క్రిప్టోగ్రఫీ, తి. అప్లికేషన్లు మరియు డిజిటల్ భద్రత వంటి అత్యాధునిక రంగాలలో అధునాతన జ్ఞానాన్ని పెంపొందించుటకు తోడ్పాడతాయని భావించి సైంటిఫిక్ లారెల్స్ కింద "విశిష్ట విద్యావేత్త అవార్డును అందించడం జరిగినది. ఈ మేరకు గురువారం అవార్డుకి ఎంపికైనట్లు పెదనందిపాడు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి వీరరాఘవయ్యకు ఉత్తర్వులు అందాయి. ఈ సందర్భంగా కళాశాల పాలకవర్గ అధ్యక్షులు విశ్రాంత విజిలెన్స్ ఎస్పి కాళహస్తి సత్యనారాయణ. కళాశాల సెక్రటరీ విజ్ఞాన సంస్థల అధినేత డాక్టర్ లావు రత్తయ్య. మాజీ ఎంపీపీ నర్రా బాలకృష్ణ. పారిశ్రామికవేత్త దాసరి శేషగిరిరావు తదితరులు. అవార్డు గ్రహీత వీర రాఘవయ్యకు అభినందనలు తెలియజేశారు.



## ఎరువుల దుకాణాల్లో తనిఖీ

కాకుమాను ఆగస్టు 28 (ప్రభాత వార్త)మండల పరిధి వల్లూరు, మండల కేంద్రం కాకుమాను గ్రామాలలో ఎరువుల దుకాణాలను రీజనల్ విజిలెన్సు ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తనిఖీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి వి. సుధాకర్ గురువారం తెలిపారు.వల్లూరు , కాకుమాను నందు గుంటూరు రీజనల్ విజిలెన్సు ఎన్ఫోర్స్మెంట్ అధికారులు మరియు స్తానిక వ్యవసాయ అధికారులతో కలసి యూరియా ఎక్కువగా సప్లై అవుతున్న షాప్ లపై తనిఖీ నిర్వహించి అక్కడ అందుబాటు లో ఉన్న స్టాక్ వివరాలను పరిశీలించారు. అలాగే ఎక్కడైనా రైతాంగం నుంచి యూరియా ను అధిక ధరలకు అమ్మినట్లుగా పిర్యాదులు ఉన్నా లేదా యూరియా నిల్వ ఉండికూడా రైతులు అడిగితే ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని పట్ల కఠినంగా వ్యవహరిస్తామని అని సంభందిత ఎరువుల షాపుల యజమానులకు తెలియజేసినారు.స్థానిక అగ్రికల్చర్ అధికారుల ద్వారా యూరియా అక్రమ నిల్వలు ఉంచి కృత్రిమ డిమాండ్ సృష్టించే వారిపై తగు చర్యలు తీసుకోవలసినదిగా తెలియజేయడమైనది. తనిఖీచేసిన షాపులలో ఉన్నటువంటి యూరియా నిల్వలను రైతులకు తెలిసే విధముగా బహిరంగ పరచాలి అని నిర్ణయించడమైనది. వల్లూరు గ్రామంలో సాయి ట్రేడర్స్ షాపు నందు"శ్రీ ఫారమ్స్ లేకుండా వ్యాపారము చేయుట వలన అనుమతులు లేని 9.45 ఎమ్ . టి.ఎస్(189 బస్తాలు) ఎరువుల విలువ రూ.2,55,150/ కు "స్టాప్ సేల్" నోటీసులను ఇచ్చినారు.కాకుమాను గ్రామంలో లక్ష్మీ ప్రసాద్ ఫెర్టిలైసర్స్ షాపు నందు"శ్రీ ఫారమ్స్" లేకుండా వ్యాపారము చేయుట వలన అనుమతులు లేని 1.05 ఎమ్. టి.ఎస్(21 బస్తాలు) సింగిల్ సూపర్ పాస్పేట్ ,గ్రోమోర్ కంపెనీ ఎరువుల విలువ రూ.12,915/ కు స్టాప్ సేల్ నోటీసులను ఇచ్చినారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ ఎన్ఫోర్స్ మెంట్ ఇన్స్పెక్టర్ కె. చంద్ర శేఖర్, వ్యవసాయ అధికారి సి హెచ్. ఆదినారాయణ మరియు ఇతర సిబ్బంది పాల్గొనారు.



## విద్యుత్ అమరవీరులకు నివాళి

పెదనందిపాడు ఆగస్టు 28 (ప్రభాతవార్త)2000 సంవత్సరం ఆగస్టు 28 విద్యుత్ చార్జీల వ్యతిరేక ప్రదర్శన సందర్భంగా హైదరాబాద్ బషీరాబాగ్ వద్ద పోలీసులు జరిపిన కాల్పుల్లో అమరులైన వారి 25వ వర్ధంతి సందర్భంగా పెదనందిపాడు తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పలువురు ప్రజా సంఘాల నాయకులు గురువారం నివాళులర్పించారు. తోటంశ సీనియర్ సభ్యులు జంపని రామారావు, విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు నూర్ భాష సుభాని సాహెబ్ అమరులకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు, సిపిఎం మండల సహాయ కార్యదర్శి కొత్త వెంకటశివరావు, సభ్యులు జంపని రామారావు, ముద్దన వెంకటేశ్వర్లు, కావు వెంకట సుబ్బారావు, మత్ర లక్ష్మి, అన్నలదాసు ఆశీర్వాదం, పసుపులేటి శేషగిరిరావు, కొర్రపాటి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పత్తి పైరుపై తెల్ల దోమ.. రైతులు జాగ్రత్తలు పాటించాలి

పెదనందిపాడు ఆగస్టు 28 (ప్రభాతవార్త) మండలంలోని అన్నపర్రు గ్రామంలో పొలం పిలుపులో కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ. ప్రత్తి పొలంలో పచ్చ దోమ పేనుబంక మరియు తెల్ల దోమ ఉన్నట్లు గమనించామని దాని నివారణకు మోనోక్రోటోఫాస్ 2 మిల్లీలీటర్లు ఒక లీటర్ నీటికి కలిపి లేదా ఎసిటమాప్రైడ్ 1.5 లీటర్ నీటిని కలిపి పైరుపై పిచికారీ చేయాలని సూచించారు. రైతులు తమ పైరులు పై అధిక వల్ల ప్రశ్నలకు వ్యవసాయ అధికారి సుబ్రహ్మణ్యం సమాధానాలు చెప్పి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ కే ఇంచార్జ్ మల్లికార్జున, గ్రామరైతులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న చిన్నారుల భరతనాట్యం

పెదనందిపాడు ఆగస్టు 28 (ప్రభాతవార్త) పెదనందిపాడు ప్రాంతంలో వాడ వాడలా గణపతి నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. స్థానిక శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ సోమేశ్వర స్వామి ఆలయంలో గీతా ప్రార్థనా సంఘం వారి 40వ గణపతి నవరాత్రుల మహోత్సవాల సందర్భంగా. గుంటూరు దేవీనాట్యారాధన నృత్యాల య బృందం.కూచిపూడి నాట్య ఉపాధ్యాయురాలు కే హిమబిందు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 14 మంది చిన్నారులు తొ ఏర్పాటుచేసిన భరతనాట్య కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నవి. కార్యక్రమం అనంతరం ఉపాధ్యాయ రాలు కే హేమ బిందును. నిర్వాహణ కమిటీ సభ్యులు తదపర్తి సురేష్ బాబు. అరవపల్లి రామ సుబ్బారావు ఉడుములక్ష్మి రాయపూడి అర్జున్ రావు సుజాత .నున్నా ఆంజనేయ గుప్త సీతా మహాలక్ష్మి దంపతులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో, నాగలక్ష్మి నాగేశ్వర స్వామి. రమాదేవి. కళావతి. పోతుగ్రి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## యార్డ్ చైర్మన్, వైస్ చైర్మన్లకు సిపిఐ నాయకుల అభినందన

చిలకలూరిపేట,ఆగస్టు28,ప్రభాతవార్త: చిలకలూరిపేట మార్కెట్‌యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, వైస్ చైర్మన్ పిల్లి కోటిని బుధవారం సిపిఐ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపిలో 40 సంవత్సరాల సుధీర్ఘకాలంలో ఎన్నో ఒడిదుడుకులు, ఎన్నో ఆటుపోట్లు ఎదురైనా నిలబడి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆశీస్సులతో కరిముల్లా,పిల్లి కోటేశ్వరరావులు యార్డ్ చైర్మన్, వైస్ చైర్మన్‌లుగా నియమితులయ్యారని తెలిపారు. వీరిదిరిని వారు సత్కరించి అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి తాళ్లూరి బాబూరావు, చెరుకుపల్లి నిర్మల, సుభాని, టిడిపి బీసి సెల్ పట్టణ ప్రధాన కార్యదర్శి యం శివరాం తదితరులు పాల్గొని అభినందనలు తెలియచేశారు.



## రోడ్డు ప్రమాదంలో భాస్కర్ మృతి

చిలకలూరిపేట,ఆగస్టు28,ప్రభాతవార్త: మండలంలోని కావూరు గ్రామం వద్ద గురువారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో పట్టణంలోని మమ్మీడాడీ డ్రెస్సెస్ యజమాని కొత్తమాసు భాస్కర్ మృతిచెందారు. రెండు బైక్‌లు, మరొక వాహనం ఢీ కొన్న ఘటనలో కొత్తమాసు భాస్కర్ మృతిచెందగా మరొక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. చిలకలూరిపేట నుంచి నరసరావుపేటలో పనినిమిత్తం వెళుతున్న కొత్తమాసు భాస్కర్ ఈ ప్రమాదంలో మృతి చెందడంతో పట్టణంలోని పలు వ్యాపార వర్గాలకు చెందిన నాయకులు, షాపుల యజమానులు తీవ్ర సంతాపం వెలిబుచ్చారు.



## బిజెపి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన హనుమంతరావుకు అభినందన

చిలకలూరిపేట,ఆగస్టు28,ప్రభాతవార్త: బిజెపి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన మేకల హనుమంతరావును గురువారం పల్నాడుజిల్లా అధ్యక్షులు శశికుమార్, జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల శివనాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి గట్టా హేమకుమార్, పట్టణ అధ్యక్షుడు పవన్‌కుమార్, కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు నెల్లూరి ఈశ్వర రంజిత్‌లు కలసి అభినందనలు తెలియచేశారు.



## ఎరువుల గౌడౌన్‌ను తనిఖీ చేసిన తహసిల్దార్

చిలకలూరిపేట,ఆగస్టు28,ప్రభాతవార్త: మండల ప్రత్యేక అధికారి ఆర్ రమేష్‌బాబు ఆధ్వర్యంలో తహసిల్దార్ షేక్ మహ్మద్ హుస్సేన్, మండల వ్యవసాయ అధికారి సరిత, పట్టణ ఎస్ఐలు గురువారం పట్టణంలోని ఇంటిలిజెన్స్ టీంతో కలసి ఎరువుల దుకాణాలను, గౌడౌన్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియా, డిఎపి, కాంప్లెక్స్ ఎరువులు అన్ని రైతులకు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఎరువులను బ్లాక్‌చేసి అధిక ధరలకు అమ్మాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులందరికి తప్పనిసరిగా ఈపాస్ ద్వారానే ఎరువులు అమ్మాలని, ఈపాస్ మిషన్‌లోని స్టాక్‌ను, గౌడాన్‌లోని స్టాక్‌ను పరిశీలించారు రైతులు తమకు అవసరమైన మేరకే ఎరువులు కొనుగోలు చేయాలని, ముందు జాగ్రత్తతో అధిక మొత్తంలో కొనుగోలు చేసి ఇంటివద్ద దాచుకోవలసిన అవసరం లేదని తెలిపారు. అన్ని ఎరువులను రైతులకు అందుబాటులో ఉండేవిధంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు



## నియోజకవర్గ టిడిపి మహిళా విభాగం అధ్యక్ష,కార్యదర్శులుగా అద్దంకి అనితాబాయి, గుదె అంజలి ఎన్నిక

చిలకలూరిపేటటౌన్,ఆగస్టు28,ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలలో బాగంగా పార్టీ నియోజకవర్గస్థాయి కార్యవర్గాల ఎన్నికల ప్రక్రియను గత కొద్ది రోజులుగా నిర్వహిస్తున్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ ఎన్నికలలో బాగంగా నియోజకవర్గ మహిళ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నియోజకవర్గ తెలుగుమహిళ అధ్యక్షురాలుగా అద్దంకి అనితాబాయి, ప్రధాన కార్యదర్శిగా గుదె అంజలి, ఉపాధ్యక్షురాలిగా షేక్ షామీనా, ఎన్ కనికరం, ఎన్ నాగలక్ష్మీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నిక కాబడిన నేతలు మాట్లాడుతూ తమ నియమకానికి సహరించిన మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుకు ధన్యవాదాలు తెలియచేశారు. ఎన్నిక కార్యక్రమంలో పార్టీ నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, పఠాన్ సమద్‌ఖాన్, మద్దుమాల రవి,జవ్వాజి మదన్‌మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, మురకొండ మల్లిబాబు, క్లస్టర్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.



## నాదెండ్ల మండల తెలుగురైతు, తెలుగు మహిళ అధ్యక్ష, కార్యదర్శులుగా సూర్యనారాయణ, చిన్నపరెడ్డి, జ్యోతి, శిరీష ఎన్నిక

నాదెండ్ల,ఆగస్టు28,ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలలో బాగంగా నాదెండ్ల మండల తెలుగురైతు, తెలుగు మహిళ నూతన కార్యవర్గాలను గురువారం పార్టీ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలుగురైతు అధ్యక్షులుగా యనమదల సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా గోపు చిన్నపరెడ్డి, తెలుగు మహిళ అధ్యక్షురాలుగా తోట జ్యోతి, ప్రధాన కార్యదర్శిగా ఆరె శిరీషలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికకాబడిన నేతలు మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుకు ధన్యవాదాలు తెలియచేశారు. ఈ ఎన్నిక కార్యక్రమంలో పార్టీ నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, బండారుపల్లి సత్యనారాయణ, మండల సమన్వయకమిటి సభ్యులు పాల్గొన్నారు.



## విఘ్నేశ్వర కృపతోనే కార్యసిద్ధి, జయం : ప్రత్తిపాటి

నాదెండ్ల,ఆగస్టు28,ప్రభాతవార్త: విఘ్నేశ్వరుని భక్తిశ్రద్ధలతో పూజించేవారికి సకల శుభాలు అందించి వారు చేపట్టే పనులలో, సత్కార్యాలలో ఎలాంటి విఘ్నాలు లేకుండా చూసే భక్త వరదుడు విఘ్నేశ్వరుడని, వినాయకుని పూజించకుండా, స్మరించకుండా చేపట్టే ఏ కార్యమూ సఫలం కాదని, కార్యసిద్ధితో కూడిన విజయం లభించదని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు





స్పష్టం చేశారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం నాదెండ్ల గ్రామంలోని నందికుంట విఘ్నేశ్వరుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి, స్వామివారి విశిష్టత, ఆలయంలోని లోటు పాట్లపై అర్చకులు, దేవస్థాన కమిటితో చర్చించారు. అనంతరం నాదెండ్లలో గ్రామస్తులు, గణేష్ ఉత్సవకమిటి సభ్యులు ఏర్పాటుచేసిన అన్నదానాన్ని ప్రారంభించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. అదేవిధంగా పట్టణంలో పలుచోట్ల ఏర్పాటుచేసిన వినాయకమండపాలను ప్రత్తిపాటి సందర్శించి వివిధరూపాలలో ఉన్న గణనాధుని దర్శించుకున్నారు. అనంతరం మండపాల నిర్వాహకులతో మాట్లాడారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా వినాయక చ వితి నవరాత్రి ఉత్సవాలు, వేడుకలు నిర్వహించాలని, ఊరేగింపులు జరిపేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. ప్రభుత్వ యంత్రాంగం వినాయకచవితి వేడుకలపై ప్రత్యేక శ్రద్ద పెట్టాలని, ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన వినాయకమూర్తులను దర్శించుకునే ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, టిడిపి నాయకులు నల్లమోతు హరిబాబు, మురకొండ మల్లిబాబు, కందుల రమణ, పఠాన్ సమద్‌ఖాన్, పావులూరి శ్రీనివాసరావు, మద్దుమాల రవి, ఈవూరి బ్రహ్మానందం, గట్టినేని రమేష్, తూబాటి శ్రీహరి, జాష్టి కృష్ణహరీష్, బేరింగ్ మౌలాలి, నాగేశ్వరరావు, మధు, కరణం విజయ, జానీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూజలు అందుకుంటున్న గణనాథులు

యడ్లపాడు, అగస్టు 28, ప్రభాతవార్త : మండల పరిధిలోని వివిధ గ్రామాలలో గణపతి నవరాత్రులను ఘనంగా బుధవారం ప్రారంభించారు. రోజువారీ పూజలను గణనాధులు అందుకుంటున్నారు. భక్తులు తమకు తోచిన విధంగా వివిధ రకాల ప్రసాదములను సమర్పించి స్వామివారిని భక్తిశ్రద్ధలతో కొలుస్తున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వాటర్ ప్రూఫ్ మ ండపాలను ఏర్పాటుచేసి వాటిల్లో వివిధ రకాల రంగులతో మరియు విద్యుత్ దీపాలతో అకర్షణీయంగా వాటినితీర్చిదిద్దారు. ఉదయం సాయంత్రం భక్తులువిచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మండపాల వద్ద భారీగా విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తులకు ప్రసాదాల పంపిణీ నిర్వహించారు. ప్రతి గ్రామంలోను భారీగా చలువ పందిర్లు వేసి గణనాధులకు ప్రత్యేక పూజలు, కార్యక్రమాలను నిర వ్హహిస్తున్నారు. పోలీసుల అనుమతితో 83వినాయ విగ్రహాలు ఏర్పాటు చేశారు. గురువారం నిమర్జనానికి యడ్లపాడు, లింగారావుపాలెం, వంకాయలపాడు గ్రామాల్లోని మూడు విగ్రహాలు బయలు దేరాయి.





## పండరీపురం గణనాధుని పూజల్లో ప్రత్తిపాటి సతీమణి వెంకటకుమారి

చిలకలూరిపేట,ఆగస్టు28,ప్రభాతవార్త: చిలకలూరిపేట: ఆదిదేవుడు,గణనాధుని ప్రత్యేక పూజలలో ముఖ్య అతిధిగా ప్రత్తిపాటి సతీమణి వెంకటకుమారి పండరీపురంలో ఏర్పాటుచేసిన గణనాధుని మండపంలో పాల్గొన్నారు. ప్రత్యేక అలంకరణలో ఏర్పాటుచేసిన మండపంలో ప్రతిష్టించిన గణనాధుని విగ్రహం వద్ద ప్రత్తిపాటి వెంకటకుమారి విగ్రహ నిర్వాహకులతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వెంకట కుమారి పుట్టినరోజు సందర్భంగా పండరీపురం యూత్ సభ్యులు కేక్ కట్‌చేసి శుభాకంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా వెంకటకుమారి మాట్లాడుతూ ఏ కార్యక్రమం చేపట్టినా తొలి పూజలు అందుకునే గణనాధునికి వినాయకచవితినాడు భక్తి శ్రద్దలతో ఆదిదేవుడిని పూజించుకొని, ఆయన ఆశీస్సులు అందుకొని సర్వవిఘ్నాలు తొలగి ఆనందంగా ఉండాలని విఘ్నేశ్వరుని కోరుకుంటున్నాననిఆమె తెలిపారు.



## దుష్ప్రచారం చేయకుంటే జగన్‌కు, వైసిపి నేతలకు నిద్ర పట్టదు : ప్రత్తిపాటి

చిలకలూరిపేట,ఆగస్టు28,ప్రభాతవార్త: సంక్షేమ పథకాల అమలులో కూటమి ప్రభుత్వం దేశంలోనే అగ్రస్దానంలో నిలిచిందని, ప్రజల సంతోషం కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికష్టాలున్నా ఇచ్చిన మాటకు కట్టుబడి సూపర్‌సిక్స్ పథకాలను పక్కాగా అమలు చేశారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ప్రభుత్వం నుంచి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్దిదారులకు అందచేశారు. 29మంది లబ్దిదారులకు రూ21లక్షల విలువైన చెక్కులను ప్రత్తిపాటి అందచేశారు. పరిపాలన ముసుగులో జగన్ ఐదేళ్లలో రాష్ట్రాన్ని అయినకాడికి దోచేసి ఖజానా ఖాళీ చేశాడని ప్రత్తిపాటి తెలిపారు. అధికారంలోకి వచ్చాక నిధుల సమస్య ఉన్నాకూడా ప్రజలు ఇబ్బందులు పడకూడదనే సమస్యతోనే చంద్రబాబు ఏడాదిలోనే పథకాలన్ని అమలుచేశాడని అన్నారు. ప్రజల దీవెనలు, దేవుని అనుగ్రహంపై రాష్ట్రం త్వరితగిన అభివృద్ధి చెందితే చంద్రబాబు మరిన్న విన్నూత్న పథకాలు ప్రవేశపెడతారని ప్రత్తిపాటి చెప్పారు. ప్రజల బాధలు, కష్టాలు తనవిగా భావించే ముఖ్యమంత్రి దొరకడం నిజంగా ఆంధ్రరాష్ట్ర ప్రజల అదృష్టమని అన్నారు. చంద్రబాబు పట్టుదల, సంకల్పంతో ప్రజలకోసం పనిచేయడాన్ని జగన్, వైసిపి నేతలు తట్టుకోలేక పోతున్నారని అన్నారు. ప్రతిరోజు ప్రభుత్వంపై, ముఖ్యమంత్రిపై ఏదోరకంగా దుష్ప్రచారం చేయకుంటే వారికి నిద్ర పట్టదని, చివరకుతిన్న తిండికూడా అరగదని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు. గురువారం సియంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ అనంతరం పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాల ప్రకారం చెప్పిన సమయానికి పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఇటీవల రూ1.22 కోట్లతో ప్రారంభించిన మాంసం,చేపట విక్రయ దుకాణ సముదాయ నిర్మాణ పనులను ప్రత్తిపాటి పరిశీలించారు. వర్షాల వల్ల పనులకు ఆటంకం లేకుండా చూడాలని, ఆవసరమైతే అదనపు పనివారిని నియమించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రయంలో టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, టిడిపి నాయకులు పఠాన్ సమద్‌ఖాన్, జవ్వాజి మదన్‌మోహన్, కామినేని సాయిబాబు, మద్దుమాల రవి, గంగా శ్రీనివాసరావు, మురకొండ మల్లిబాబు పిల్లి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## మార్కెట్ యార్డ్ డైరక్టర్ నెల్లూరి శాంతిప్రియకు సత్కారం

చిలకలూరిపేట,ఆగస్టు28,ప్రభాతవార్త: చిలకలూరిపేట మార్కెట్‌యార్డ్ నూతన డైరక్టర్‌గా భారతీయజనతా పార్టీకి చెందిన నెల్లూరి శాంతిప్రియ ఇటీవల ప్రమాణస్వీకారం చేశారు. కాగా గురువారం శాంతిప్రియ, ఆమె భర్త బిజెపి నాయకుడు నెల్లూరి ఈశ్వరరంజిత్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల శివనాగేశ్వరరావు, 18వ వార్డు టిడిపి అధ్యక్షుడు ఆరెకట్ల కోటేశ్వరరావులు మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో బాగంగా బిజెపికి ఒక డైరక్టర్ పదవి ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నెల్లూరి శాంతిప్రియను ప్రత్తిపాటి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియచేశారు.



## రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ బాబ్జీకి అభినందన

చిలకలూరిపేట,ఆగస్టు28,ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ పిలుపునిచ్చే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో వలవల బాబ్జీ తనకు తానే సాటి అని, తన పనితీరుతో ఆయన అధిష్టానం మెప్పు పొందారని, మాజీమంత్రి, శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. రాష్ట్ర భవననిర్మాణ మరియు ఇతర నిర్మాణ విభాగాల కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్‌గా నియమితులైనవ వలవల బాబ్జీ( మల్లికార్జునరావు) ప్రమాణ స్వీకారోత్సవ సభలో ప్రత్తిపాటి పాల్గొని అభినందించారు. తాడేపల్లి శ్రీశ్రీనివాస కన్వెన్షన్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొని బాబ్జీని ప్రత్తిపాటి సత్కరించారు. అందరి క్షేమం కోరే మంచిమనిషి బాబ్జీ అని, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్‌లకు ఇష్టమైన నాయకుడు బాబ్జీ అని ప్రత్తిపాటి అన్నారు. తాను గతంలో గోదావరి జిల్లాలో సమన్వయకర్తగా ఉన్నప్పుడు పార్టీ కార్యక్రమాలలో బాబ్జీ పనితీరును గమనించినట్లు ప్రత్తిపాటి తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను ఆయన సమర్ధవంతంగా నిర్వహించి భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులు చేపడతారని ప్రత్తిపాటి ఆశాభావం వ్యక్తం చేశారు.



## కొల్లి బసివిరెడ్డి పేరుతో బుద్ధిజంలో గోల్డ్ మెడల్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఆగస్ట28, ప్రభాతవార్త: వర్సిటీలోని పీజి బుద్దిస్ట్ స్టడీస్ విభాగంలో అత్యధిక మార్కులు పొందిన వారికి ఇక ప్రతీఏడాది కొల్లి బసివిరెడ్డి పేరుతో గోల్డ్ మెడల్ బహుకరించనున్నారు. ఈ మేరకు కొల్లి బసివిరెడ్డి తమ్ముని కుమార్తె డాక్టర్ ముల్లంగి అరుణకుమారి గురువారం రూ.3లక్షల చెక్కును ఇన్‌చార్జి వీసి ఆచార్య కె.గంగాధరరావు సమక్షంలో ఇన్‌చార్జి రిజిస్ట్రార్‌కు అందజేశారు. బుద్ధిజంపై ఎంతో మక్కువతో ఉన్న అరుణకుమారి సౌత్ సెంట్రల్ రైల్వేలో సీనియర్ మెడికల్ ఆఫీసర్‌గా పదవీవిరమణ చేశారు. గుంటూరు, కృష్ణా జిల్లాలో అనేక విద్యాలయాలకు ఆమె ఆర్థిక సహకారం అందజేశారు. కొల్లి బసివిరెడ్డి గుంటూరు లో న్యాయవాదిగా విధులు నిర్వహించి పేదలకు ఉచితంగా న్యాయసేవలు అందించారు. వీధికుక్కల సంరక్షణ సంఘం ' జీవరక్ష ' సంఘానికి ఆయన అధ్యక్షునిగా పనిచేశారు. ఆనాటి కళ తోలు బొమ్మలాట ద్వారా సాంఘీక అసమానతలు రూపుమాపడానికి ఎంతో కృషిచేశారు. ఈ సందర్భంగా దాత అరుణకుమారిని వీసి అభినందించారు. ఈ కార్యక్రమంలో అరుణకుమారి కుటుంబ సభ్యులు మాజీ సెంట్రల్‌బ్యాంక్ జి.ఎం నాగార్జు, ఇన్‌చార్జి రెక్టార్ ఆచార్య కె.రత్నషీలామణి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య యం.సురేష్‌కుమార్, బుద్ధిజం విభాగాధిపతి ఆచార్య ఎల్.ఉదయకుమార్, ఇంగ్లీష్ విభాగం ఆచార్యులు ఆచార్య జి.చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



29-8Pg5 9TH_29-8Pg5.qxd 8/28/2025 11:25 PM Page 1



# 'నోబెల్' కోసం ట్రంప్ స్వయంగా లాబీయింగ్!

## ఆయనను శాంతి దూతగా చిత్రించేందుకు నడుం బిగించిన కేబినెట్ సభ్యులు



**వాషింగ్టన్, ఆగస్టు 28:** ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతి కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఆయన కేబినెట్‌సభ్యులు మునుపెన్నడూ లేని విధంగా తీవ్రంగా ప్రయత్నిస్తుండటం ఇప్పుడు అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. బహుమతి కోసం ఏకంగా అధ్యక్షుడే రంగంలోకి దిగి బహిరంగంగా లాబీయింగ్ చేయడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అక్టోబర్‌లో విజేతను ప్రకటించేందుకు నోబెల్ కమిటీ చర్చలు జరుపుతున్న తరుణంలో ఈ పరిణామాలు చోటుచేసుకోవడం గమనార్హం.
ట్రంప్‌ను ఒక శాంతి దూతగా చిత్రీకరించేందుకు ఆయన కేబినెట్ సభ్యులు నడుం బిగించారు. అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్‌కాఫ్ మాట్లాడుతూ నోబెల్ బహుమతికి మీరే అత్యంత అర్హులైన అభ్యర్థిఅని ట్రంప్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. మరోవైపు, లేబర్‌సెక్రటరీ లోరి ఛావేజ్ డి రేమర్ తన కార్యాలయంలో ట్రంప్ భారీ ఫ్లెక్సీని ఏర్పాటుచేసి ఆయనను అమెరికా కార్మికుల కోసం వచ్చిన పరివర్తనాత్మక అధ్యక్షుడని కొనియాడారు. ట్రంప్ ప్రభుత్వం ప్రజల్లో విశ్వాసాన్ని పునరుద్ధరించిందని ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ పేర్కొన్నారు. ఈ ప్రశంసల వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ లాబీయింగ్ మరో స్థాయికి చేరింది అనడానికి ట్రంప్‌స్వయంగా చేసిన ఫోన్ నిదర్శనం. గతనెలలో ఆయన నార్వే ఆర్థిక మంత్రికి ఫోన్ చేసి టారిఫ్ చర్చల మధ్యలో నోబెల్ నామినేషన్ గురించి నేరుగా ప్రస్తావించినట్లు నార్వేజియన్ మీడియా కథనాలు వెల్లడించాయి. మరోవైపు, ట్రంప్ తీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాలిఫోర్నియా గవర్నర్ గావిన్ న్యూసమ్ ఘాటుగా స్పందిస్తూ అమెరికన్ పౌరులపై మెరైన్లను ప్రయోగించిన వ్యక్తికి శాంతి బహుమతి ఇవ్వడం సరికాదు. ఆయన దేశానికి శాంతిని కాదు, యుద్ధ వాతావరణాన్ని తెచ్చారని ఆరోపించారు. ఇజ్రాయెల్ జర్నలిస్ట్ గిడియాన్ లేవీ మరో అడుగు ముందుకేసి ట్రంప్ స్థానం నోబెల్ అవార్డు వేదికపై కాదు, అంతర్జాతీయ క్రిమినల్ కోర్టులోనని ఎద్దేవాచేశారు. ఈ విమర్శలకు బలం చేకూరుస్తూ, నార్వే నోబెల్ కమిటీలోని ఐదుగురిలో ముగ్గురు సభ్యులు ట్రంప్‌పై తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. ట్రంప్ తన రెండవ సారిపదవీకాలంలో అమెరికాలో ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తున్నారు, మీడియాపై వందకు పైగా దాడులు చేశారని కమిటీచైర్మన్ జోర్గెన్ ఫ్రైడ్నెస్ పేర్కొన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో ట్రంప్‌కు శాంతి బహుమతి దక్కే అవకాశాలు దాదాపు లేనట్లేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, ఒక బహుమతి కోసం అధ్యక్ష పదవిలో ఉన్న వ్యక్తి, ఆయన కేబినెట్ ఇంత బహిరంగంగా లాబీయింగ్ చేయడం మాత్రం చరిత్రలో నిలిచిపోతుందని వారు వ్యాఖ్యానిస్తున్నారు.

## 17వ బిడ్డకు జన్మనిచ్చిన రాజస్థాన్ మహిళ

**జైపూర్, ఆగస్టు 28:** ఒక మహిళ 55 ఏళ్ల వయస్సులో 17వ బిడ్డకు జన్మనిచ్చింది. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఆడ బిడ్డను ప్రసవించింది. ఆమెకు 17వ కాన్పు అని తెలుసుకుని డాక్టర్లు షాకయ్యారు. అయితే 17 మంది సంతానంలో పుట్టిన వెంటనే ఐదుగురు పిల్లలు మరణించారు. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. లీలావాస్ గ్రామానికి చెందిన కవారా రామ్ భార్య అయిన 55 ఏళ్ల రేఖ బుధవారం జాడోల్ బ్లాక్‌లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో 17వ బిడ్డకు జన్మనిచ్చింది. దీంతో ఆమె కుటుంబ సభ్యులు ఆనందంలో మునిగిపోయారు. కాగా, కవారా, రేఖ దంపతులు ఇప్పటి వరకు 17 మంది పిల్లలను కన్నారు. అయితే నలుగురు మగ, ఒక ఆడ బిడ్డపుట్టిన వెంటనేమరణించారు. ప్రస్తుతం ఈ దంపతులకు 12 మంది పిల్లలు ఉన్నారు. ఏడుగురు కుమారులు, ఐదుగురు కుమార్తెలు. 11 మందికి పెళ్లిళ్లు కావడంతోపాటు ఒక్కొక్కరికి ఇద్దరు నుంచి ముగ్గురు పిల్లలు ఉన్నారు. దీంతో 17వ బిడ్డకు రేఖ జన్మనివ్వకముందే ఆమెకు మనవళ్లు, మనవరాళ్లు ఉన్నారు.

## బీహార్ మంత్రిని వెంటాడిన గామస్తులు!

**పాట్నా, ఆగస్టు 28:** మంత్రి తీరుపై జనం ఆగ్రహించారు. గ్రామ సందర్శనకు వచ్చిన ఆయనపై దాడికి ప్రయత్నించారు. తప్పించుకుని పారిపోయిన మంత్రిని కిలోమీటరు దూరం వరకు వెంబడించి తరిమారు.ఎన్డీయే పాలిత బీహార్‌లో ఈ సంఘటన జరిగింది. గతవారం రోడ్డు ప్రమాదంలో 9 మంది వ్యక్తులు మరణించారు. ఈ నేపథ్యంలో గ్రామీణాభివృద్ధి మంత్రి శ్రావణ్ కుమార్, స్థానిక ఎమ్మెల్యేతో కలిసి బుధవారం ఉదయం జోగిపూర్ మలవాన్ గ్రామాన్ని సందర్శించారు. బాధిత కుటుంబాలను పరామర్శించి సంతాపం తెలిపేందుకు వారి ఇళ్ల వద్దకు వెళ్లారు. కాగా, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో అక్కడకు చేరుకున్నారు. మంత్రి శ్రావణ్ కుమార్, స్థానిక ఎమ్మెల్యేను వారు చుట్టుముట్టారు. గ్రామాన్ని ఆలస్యంగా సందర్శించడం, బాధిత కుటుంబాలపట్ల సానుభూతి చూపకపోవడం,ఎలాంటి పరిహారం ఇవ్వకపోవడంపై జనం ఆగ్రహించారు. అధికారజెడియూనేతలపై దాడికి ప్రయత్నించారు. జనందాడినుంచి మంత్రి తప్పించుకోగా ఆయన బాడిగార్డు గాయపడ్డాడు. అనంతరం మంత్రి శ్రావణ్ కుమార్ తన కాన్వాయ్ వరకు పరుగెత్తారు. వాహనాల్లో పారిపోతున్న మంత్రి, ఎమ్మెల్యేను కిలోమీటరు దూరం వరకు గ్రామస్తులు వెంబడించి తరిమారు. అప్రమత్తమైన పోలీసులు జనాన్ని చెదరగొట్టారు. భద్రతను కట్టుదిట్టం చేశారు.

## విదేశీ విద్యార్థులకు నాలుగేళ్లవరకే అనుమతి!

### స్టూడెంట్ వీసాలపై ఆంక్షలు పెంచిన అమెరికా

**వాషింగ్టన్, ఆగస్టు 28:** అమెరికాలో చదువుకుంటున్న, ఉన్నత చదువుల కోసం వెళ్లే ప్రయత్నాల్లో ఉన్న విద్యార్థులకు ట్రంప్ సర్కారు మరో షాక్ ఇచ్చింది. ఇప్పటికే వీసాలపై పలు ఆంక్షలు అమలు చేస్తున్న అమెరికా తాజాగా మరో కీలక సవరణకు ప్రతిపాదనలు చేసింది. విదేశీ విద్యార్థులు తమ దేశంలో ఎక్కువ కాలం ఉండిపోకుండా కట్టడి చేసేందుకు ప్రయత్నం చేస్తోంది. విద్యార్థులు, ఎక్స్చేంజ్ విజిటర్లు, మీడియా ప్రతినిధులకు జారీచేసే వీసాలకు పరిమిత కాల గడువు విధిస్తూ ప్రతిపాదనలను సిద్ధం చేసింది. స్టూడెంట్ వీసాపై వచ్చిన వారు నాలుగేళ్లకు మించి అమెరికాలో ఉండకుండా నిబంధనలకు సవరణ చేయనుంది. ప్రస్తుతం ఎఫ్1, జే-1 వీసాలకున్న 'డ్యూరేషన్ ఆఫ్ స్టే' వెసులుబాటును కుదించనున్నట్లు సమాచారం. ఈ ఫ్లెక్సిబుల్ స్టూడెంట్‌వీసాలకు కూడా గడువు విధించేలా 'పరిమిత కాల నివాస అనుమతి'తో కూడిన వీసాలను మంజూరు చేయాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం ప్రతిపాదించింది. విదేశీ విద్యార్థులకు డ్యూరేషన్ ఆఫ్ స్టే వెసులుబాటు వల్ల భద్రతాపరమైన ఇబ్బందులు, అమెరికన్ల ప్రయోజనాలకు విఘాతం కలుగుతుందని పేర్కొంది.

## కీవ్‌పై 598 డ్రోన్లతో విరుచుకుపడిన రష్యా



**కీవ్, ఆగస్టు 28:** ఉక్రెయిన్‌పై రష్యా దాడులు ఆగడం లేదు. ఆ రెండు దేశాల మధ్య శాంతి ఒప్పందం కుదిర్చేందుకు ఓ వైపు అమెరికా ప్రయత్నం చేస్తున్నప్పటికీ.. ఫలితం పెద్దగా కనిపించడం లేదు. ఉక్రెయిన్ రాజధాని కీవ్ నగరంపై గురువారం రష్యా డ్రోన్లతో విరుచుకుపడింది. ఏకంగా 598 డ్రోన్లు, 31 తేలికపాటి క్షిపణులను ప్రయోగించినట్లు ఉక్రెయిన్ ఎయిర్ ఫోర్సు వర్గాలు వెల్లడించాయి. ఈ దాడుల్లో 12మంది ప్రాణాలు కోల్పోగా.. 48 మందికి గాయాలైనట్లు ఉక్రెయిన్ పేర్కొంది. మృతుల్లో 2, 14, 17 యేళ్ల వయసున్న ముగ్గురు చిన్నారులుకూడా ఉన్నట్లు తెలుస్తోంది. మూడేళ్లుగా కొనసాగుతున్న ఉక్రెయిన్-రష్యా యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్ర ప్రయతానలు చేస్తున్నారు. ఇరు దేశాల అధ్యక్షులతో మంతనాలు సాగిస్తున్నారు. ఇరు దేశాల మధ్య శాంతి ఒప్పందం దిశగా అడుగులు పడుతున్న క్రమంలో ఇటీవల రష్యా చేపట్టిన అతిపెద్ద దాడి ఇదే. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశమున్నట్లు ఉక్రెయిన్ వర్గాలు తెలిపాయి. తాజా ఘటనను ఆదేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తీవ్రంగా ఖండించారు. చర్చలకు రాకుండా రష్యా బాలిస్టిక్ క్షిపణులను వినియోగిస్తోందని మండిపడ్డారు. 'శాంతిని కోరుకునే యావత్ ప్రపంచం తాజా ఘటనపై స్పందించారు. గతంలో చాలామంది శాంతి మంత్రం జపించారు. ఇప్పుడు మాత్రం మిన్నకుండిపోతున్నారు.' అంటూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు.
కీవ్ నగరంలోని దాదాపు 20 ప్రాంతాల్లో డ్రోన్ దాడులు జరిగినట్లు తెలుస్తోంది. సుమారు 100 భవనాలు పూర్తిగా లేదా పాక్షికంగా దెబ్బతిన్నట్లు సమాచారం. మరోవైపు 563 డ్రోన్లను, 26 క్షిపణులను విజయవంతంగా నేల కూల్చినట్లు ఉక్రెయిన్ ఎయిర్‌ఫోర్స్ వెల్లడించింది. తాజా పరిస్థితుల నేపథ్యంలో రష్యా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసేలా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాల పెంపు సహా, మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటారని ఉక్రెయిన్ భావిస్తోంది. ఇదే విషయాన్ని జెలెన్‌స్కీ కూడా ప్రస్తావించారు. 'యుద్ధాన్ని ముగించేందుకు ఇచ్చిన అన్ని గడువులను రష్యా ఇప్పటికే అతిక్రమించింది. ఇరు దేశాల మధ్య శాంతి కుదిర్చేందుకు చేసిన దౌత్య ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి' అని అన్నారు. జెలెన్‌స్కీతో ప్రత్యక్షంగా శాంతి చర్చలు జరిపేందుకు అమెరికా చేసిన ప్రతిపాదనను పుతిన్ తిరస్కరించడంపై ఇటీవల ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ప్రత్యక్ష చర్చలకు షెడ్యూలు ఖరారు కాకపోతే రెండు వారాల్లో నిర్ణయం తీసుకుంటానని గత శుక్రవారం ట్రంప్ వ్యాఖ్యానించారు.
మరోవైపు గురువారం రాత్రి ఉక్రెయిన్‌కు చెందిన 102 డ్రోన్లను నేల కూల్చినట్లు రష్యా రక్షణ శాఖ వెల్లడించింది. రష్యాలోని నైరుతి భాగమే లక్ష్యంగా ఉక్రెయిన్ డ్రోన్ దాడులకు దిగుతున్నట్లు పేర్కొంది. క్రాస్నోడార్ ప్రాంతంలోని అఫిప్‌స్కీ చమురుశుద్ధి కర్మాగారంపై డ్రోన్ దాడికారణంగా మంటలు చెలరేగినట్లు స్థానిక అధికారులు తెలిపారు. సమర రీజియన్‌లోని మరో చమురు శుద్ధి కేంద్రంపైనా ఉక్రెయిన్ డ్రోన్‌తో దాడి చేసినట్లు తెలుస్తోంది. రష్యా ఆర్థిక వ్యవస్థను దెబ్బ తీసేందుకు..చమురుశుద్ధి కేంద్రాలనే ఉక్రెయిన్ ప్రధానంగా ఎంచుకుంటోంది.

## గల్వాన్ తర్వాత తొలిసారి జిన్‌పింగ్, మోడీ ద్వైపాక్షిక భేటీ!



**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** భారత్, చైనా సంబంధాలలో ఒక కీలక పరిణామం చోటుచేసుకోనుంది. సరిహద్దుల్లోని గల్వాన్ లోయలో 2020లో జరిగిన ఘర్షణల అనంతరం, ఏడేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తొలిసారిగా చైనాలో పర్యటించనున్నారు. చైనాలోని టియాంజిన్‌లో జరగనున్న షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ఆయన చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక సమావేశంలో పాల్గొంటారు. ఆదివారం ఈ ద్వైపాక్షిక భేటీ జరగనుంది. జపాన్‌లో తన రెండు రోజుల పర్యటన ముగించుకుని ప్రధాని మోడీ నేరుగా చైనాకు వెళ్లనున్నారు. అధ్యక్షుడు జిన్‌పింగ్ ప్రత్యేక ఆహ్వానం మేరకు మోడీ ఈ సదస్సుకు హాజరవుతున్నారు. గత నాలుగేళ్లుగా వాస్తవాధీన రేఖ (ఎల్ఏసి) వెంబడి నెలకొన్న ప్రతిష్టంభనకు తెరదించుతూ, పెట్రోలింగ్ నిర్వహించడంపై ఇరు దేశాలు ఇటీవలే ఒక ఒప్పందానికి వచ్చిన విషయం తెలిసిందే. ఈ సానుకూల వాతావరణంలో ఈ పర్యటన జరగనుండటం ప్రాధాన్యతను సంతరించుకుంది. గతేడాది రష్యాలోని కజాన్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సులో కూడా ఇరువురు నేతలు సమావేశమయ్యారు. ఈ నెల 19న చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ ఢిల్లీలో ప్రధాని మోదీతో భేటీ అయి, ఎస్సీఓ సదస్సుకు రావాల్సిందిగా జిన్‌పింగ్ పంపిన ఆహ్వాన పత్రాన్ని స్వయంగా అందజేశారు.
ఈ సమావేశం అనంతరం ప్రధాని మోడీ స్పందిస్తూ, గతేడాది అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో భేటీ అయినప్పటి నుంచి ఇరు దేశాల ప్రయోజనాలకు, సున్నితత్వాలకు పరస్పరం గౌరవం ఇచ్చుకుంటూ సంబంధాలు స్థిరంగా ముందుకు సాగుతున్నాయి. టియాంజిన్‌లో జరగబోయే సమావేశం కోసం ఎదురుచూస్తున్నానని 'ఎక్స్' (ట్విట్టర్)లో పోస్ట్‌చేశారు. ప్రధాని మోడీ పర్యటన ఇరు దేశాల సంబంధాల మెరుగుదలకు, అభివృద్ధికి కొత్త ఊపునిస్తుందని భారత్‌లో చైనా రాయబారి జూఫెయిహాంగ్ ఈ నెల 21న ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో వ్యాఖ్యానించారు. ఈ పర్యటనను విజయవంతం చేయడానికి ఇరు దేశాల బృందాలు తీవ్రంగా కృషి చేస్తున్నాయని ఆయన తెలిపారు. సరిహద్దుల్లో శాంతి, ప్రశాంతతను కాపాడటం అత్యంత ముఖ్యమని, సరిహద్దు సమస్యకు న్యాయబద్ధమైన, పరస్పరం ఆమోదయోగ్యమైన పరిష్కారానికి భారత్ కట్టుబడి ఉందని ప్రధాని మోడీ స్పష్టం చేసినట్లు పిఎంఒ వెల్లడించింది.

## భారత్‌పట్ల ట్రంప్ వైఖరిపై డెమొక్రాట్ల ఫైర్!

**వాషింగ్టన్, ఆగస్టు 28:** రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న విధానాలపై స్వదేశంలోనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రష్యా నుంచి అత్యధికంగా చమురు కొనుగోలు చేస్తున్న చైనా వంటి దేశాన్ని వదిలేసి, కేవలం భారత్‌ను మాత్రమే లక్ష్యంగా చేసుకోవడంపై డెమొక్రాటిక్ పార్టీకి చెందిన హౌస్ ఫారిన్ అఫైర్స్ కమిటీ తీవ్రంగామండిపడింది. ట్రంప్‌నిర్ణయాలు అమెరికా ప్రయోజనాలకు, భారత్‌తో దశాబ్దాలుగా నిర్మించుకున్న సంబంధాలకు హానికరమని ఆరోపించింది. భారత దిగుమతులపై ట్రంప్ విధిస్తున్న టారిఫ్‌లు అమెరికన్లనే నష్టపరుస్తున్నాయని, రెండు దశాబ్దాలుగా ఇరు దేశాలు నిర్మించుకున్న బలమైన సంబంధాలను దెబ్బతీస్తున్నాయని డెమొక్రాట్లు ఆరోపించారు. ఇదంతా చూస్తుంటే అసలు సమస్య ఉక్రెయిన్ కాదేమో అనిపిస్తోందంటూ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ వేదికగా ఒక ప్రకటనలో విమర్శించారు. రష్యా నుంచి అత్యధికంగా ఇంధనాన్ని కొనుగోలు చేస్తున్న చైనాను వదిలేసి, కేవలం భారత్‌పైనే దృష్టి పెట్టడం గందరగోళ విధానమని వారు వెల్లడించారు. చైనా ఇప్పటికీ రాయితీధరలకు రష్యా చమురును కొనుగోలు చేస్తూనే ఉందని, కానీ ఆ దేశంపై ఎలాంటి చర్యలు లేవని వారు గుర్తుచేశారు. రష్యా చమురు వాణిజ్యానికి ముడిపెడుతూ ట్రంప్ ప్రభుత్వం భారత్‌పై అదనంగా 25 శాతం సుంకాలను విధించడంతో మొత్తం టారిఫ్‌లు 50 శాతానికి చేరాయి.
ఈ నిర్ణయంతో సుమారు 48.2 బిలియన్‌డాలర్ల విలువైన భారత ఎగుమతులపై తీవ్ర ప్రభావం పడుతుందని మోదీ ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఈ చర్య వల్ల అమెరికాకుజరిగే ఎగుమతులు వాణిజ్యపరంగా లాభదాయకం కావని, ఇది దేశంలో ఉద్యోగ నష్టాలకు, ఆర్థిక వృద్ధి మందగమనానికి దారితీయవచ్చని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే, ఈ ఒత్తిళ్లకు తలొగ్గే ప్రసక్తే లేదని భారత ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా, ఫార్మాస్యూటికల్స్, ఎలక్ట్రానిక్ వస్తువుల వంటి కొన్ని కీలక రంగాలకు ఈ అదనపు సుంకాల నుంచి అమెరికా మినహాయింపు ఇవ్వడం భారత్‌కు కొంత ఊరటనిచ్చేఅంశం. గత కొన్నేళ్లుగా భారత్‌అమెరికా వాణిజ్య సంబంధాలు విస్తరిస్తున్నప్పటికీ, మార్కెట్ యాక్సెస్ వంటి అంశాలపై వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా వ్యవసాయ, డెయిరీ రంగాల్లో తమకు మరింత ప్రాధాన్యత కల్పించాలని అమెరికా డిమాండ్ చేస్తుండటంతో వాణిజ్య ఒప్పంద చర్చలు నిలిచిపోయాయి.

## ఓట్లను దొంగిలిస్తే బీహార్ ప్రజలు సహించబోరు

### 'ఓటర్ అధికార్ యాత్ర'లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ



**పాట్నా, ఆగస్టు 28:** 'ఓట్ చోర్ - గద్దీ ఛోడ్' అనే నినాదంతో 'ఓటర్ అధికార్‌యాత్ర' చేపట్టిన కాంగ్రెస్‌అగ్రనేత రాహుల్ గాంధీ బిజెపి, ఎన్నికల సంఘంపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. తమ ఓట్లను దొంగిలిస్తే బీహార్ ప్రజలు సహించబోరన్నారు. ఓటర్ల జాబితా నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 65 లక్షల మంది ఓటర్ల పేర్లను తొలగించారని ఆక్షేపించారు. అందులో ఎక్కువ మంది బడుగు బలహీన వర్గాల వారే ఉన్నారని అన్నారు. సీతామఢీలో నిర్వహించిన ఓటర్ అధికార్ యాత్రలో ఆయన మాట్లాడుతూ 'ఓట్ చోరీ' గురించి రానున్న రోజుల్లో మరిన్ని ఆధారాలు బయటపెడతానని అన్నారు. ఎన్నికల సంఘం, బిజెపి కుమ్మక్కైఓట్లను దొంగిలించాయి. గతంలో మహారాష్ట్ర, హర్యానా, కర్ణాటకలో ఇదే పంథా కొనసాగించారు. ఇప్పుడు బీహార్ వంతు. కానీ, ఇక్కడి ప్రజలు దీన్ని సహించరు అని అన్నారు. యాత్రలో భాగంగా స్థానిక సీతాదేవి ఆలయాన్ని రాహుల్ సందర్శించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం దొంగిలించిన ఓట్లతో ఏర్పడిందంటూ రాహుల్ విమర్శించారు. ప్రధాన మంత్రి కూడా ఓట్ల తస్కరణకు పాల్పడ్డారని ఆరోపించారు.



# భారత్ సరే అంటే 25 శాతం సుంకాలే!

## రష్యానుంచి చమురు కొనుగోలును నిలిపివేయాలంటున్న అమెరికా

**వాషింగ్టన్, ఆగస్టు 28:** రష్యానుంచి ముడిచమురు కొనుగోలు చేస్తున్న భారత్‌పై ఒత్తిడి తీసుకొచ్చేందుకు సుంకాల మోత మోగిస్తున్న అమెరికా తన అక్కసు వెళ్లగక్కింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం సుదీర్ఘకాలం కొనసాగేందుకు ఇండియానే కారణమని శ్వేతసౌధం సలహాదారు పీటర్ నవారో విమర్శించారు. దీనిని 'మోడీ యుద్ధంగా' అభివర్ణించారు. రాయితీపై భారత్ ముడిచమురు కొనుగోలు చేయడమే మాస్కో దూకుడుకు ఆజ్యం పోసిందని ఆయన విమర్శించారు. భారత్ చర్యల వల్ల అమెరికా పన్ను చెల్లింపుదారులు నష్టపోవాల్సి వస్తుందన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలును భారత్ నిలిపివేస్తే.. అమెరికా విధిస్తున్న సుంకాలను 25శాతం తగ్గించుకోవచ్చని చెప్పారు. భారత్‌పై అమెరికా విధించిన 50 శాతం సుంకాలు బుధవారం నుంచి అమలులోకి వచ్చిన నేపథ్యంలో బ్లూమ్‌బెర్గ్ టెలివిజన్‌తో పీటర్ నవారో మాట్లాడారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం గురించి ప్రస్తావిస్తూ.. ఇరు దేశాల మధ్య ప్రశాంత వాతావరణం నెలకొనాలంటే.. భారత్ కూడా అందుకు సహకరించాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. ఒకవేళ రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలును నిలిపివేస్తే.. 25 శాతం సుంకాలను పునరుద్ధరిస్తారా? అని ప్రశ్నించగా.. భారత్ ఆ దిశగా చర్యలు తీసుకున్న తర్వాతి రోజు నుంచే 25 శాతం సుంకాలు అమలు చేస్తామని స్పష్టం చేశారు. భారత్ తీరు ఆశ్చర్యంగా ఉందని, ప్రధాని మోడీ వంటి పరిణతి చెందిన నాయకుడు ఎందుకలా వ్యవహరిస్తున్నారో అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు.
ఉక్రెయిన్‌తో యుద్ధానికి రష్యాకు భారత్ పరోక్షంగా సాయం చేస్తోందని పీటర్ ఆరోపించారు. రాయితీపైపెద్ద మొత్తంలో ఇండియా చమురు కొనుగోలు చేస్తోందని, ఆ మొత్తాన్ని మాస్కో ఉక్రెయిన్‌ను అణిచివేసేందుకు ఉపయోగిస్తోందని విమర్శించారు. పీటర్ భారత్‌పై అక్కసు వెళ్లగక్కడం ఇదే తొలిసారి కాదు. రష్యా ముడి చమురును శుద్ధి చేస్తూ న్యూఢిల్లీ రిఫైనరీ భారీ లాభాలను ఆర్జించిందని గతవారం నవారో విమర్శించారు. భారత్ అమెరికాకు విక్రయిస్తున్న వస్తువుల ద్వారావచ్చిన సొమ్మును రష్యా నుంచి చమురు కొనుగోలు చేసేందుకు వినియోగిస్తోందని తద్వారా భారీ లాభాలు ఆర్జిస్తోందని ఆరోపించారు. రష్యా ఆ సొమ్మును ఉక్రెయిన్ వినాశనానికి వాడుతోందని దుయ్యబట్టారు.

## స్కూటీపై పడిన కంటైనర్.. ముగ్గురు మృతి

**అహ్మదాబాద్, ఆగస్టు 28:** హైవేపై వేగంగా వెళ్తున్న కంటైనర్ ట్రాలీ అదుపుతప్పి అటుగా వెళ్తున్న స్కూటర్‌పై పడింది. దీంతో స్కూటర్‌పై ఉన్న ముగ్గురు యువకులు దానికింద నలిగి నుజ్జయి మరణించారు. గుజరాత్‌లోని కచ్‌జిల్లాలో ఈ సంఘటన జరిగింది. గురువారం మధ్యాహ్నం ముంద్రా-అంజార్ హైవేలోని ఖేడోయ్ గ్రామం సమీపంలో వేగంగా వెళ్తున్న కంటైనర్ ట్రాలీ బోల్తా పడింది. ట్రాలీ వాహనంనుంచి ఊడిన కంటైనర్ అటుగావెళ్తున్న యాక్టివా స్కూటర్‌పై పడింది. దానిపై ప్రయాణిస్తున్న ముగ్గురు యువకులు భారీ కంటైనర్ కింద నలిగి నుజ్జునుజ్జయి మరణించారు. కాగా, ఈ ప్రమాదం గురించి తెలిసిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకున్నారు. క్రేన్‌ను రప్పించి కంటైనర్‌ను తొలగించారు. దాని కింద పడి నలిగి మరణించిన ఇద్దరిని నాయిక్తి, అభిషేక్‌గా గుర్తించారు.

# సంక్షిప్తంగా..

## నేపాల్‌లో పెరుగుతున్న కలరా కేసులు



**ఖాట్మండు:** నేపాల్‌లోని పార్సా జిల్లాలో కలరా వ్యాధి వ్యాపిస్తున్నది. వారం నుంచి ఆ కేసులు ఎక్కువయ్యాయి. ఇప్పటి వరకు ముగ్గురు మృతిచెందారు. సుమారు 300 మంది అతిసారంతో అస్పత్రి పాలయ్యారు. కొందరి పరిస్థితి విషమంగా ఉన్నది. శుక్రవారం నుంచి బిర్‌కుంజ్ మెట్రోపాలిటన్ సిటీ ఆస్పత్రిలో డయేరియా వ్యాధి లక్షణాలతో చేరుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. ర్యాపిడ్ టెస్టుల ద్వారా కలరా వ్యాపిస్తున్నట్లు గుర్తించారు. యాంటీజెన్ పరీక్షలో విబ్రియో కలరా 01 పాజిటివ్‌గా వస్తున్నారు. కాఠ్మాండులోని సెంట్రల్ ల్యాబ్ కూడా ఈ వ్యాధిని ధ్రువీకరించింది. కలరాకు చెందిన సీరో టైప్ బ్యాక్టీరియా వల్ల బంగ్లాదేశ్‌లోనూ తీవ్ర స్థాయి పరిస్థితులు తలెత్తే అవకాశం ఉన్నట్లు బిర్‌గుంజ్ ఆస్పత్రి డాక్టర్లు అంచనా వేశారు. బిర్‌గుంజ్‌లోని కొన్ని వార్డుల్లో కేసులు అధికంగా ఉన్నాయి. కొందరు కిడ్నీ సంబంధిత వ్యాధికి గురవుతున్నట్లు తెలుస్తోంది.

## అమెరికా ఉత్పత్తుల విక్రయాలపై పంజాబ్ వర్సిటీ బ్యాన్!

**అమృత్‌సర్, ఆగస్టు 28:** అమెరికా విధించిన భారీ దిగుమతి సుంకాలకు వ్యతిరేకంగా పంజాబ్‌కు చెందిన ఓ ప్రముఖ విశ్వవిద్యాలయం సంచలన నిర్ణయం తీసుకుంది. తమ క్యాంపస్‌లో కోకాకోలా, పెప్సీ వంటి అమెరికన్ శీతల పానీయాల అమ్మకాలను తక్షణమే నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏకపక్ష వైఖరికి నిరసనగా దీనిని స్వదేశీ 2.0 ఉద్యమంగా అభివర్ణించింది. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారతీయ వస్తువులపై అమెరికా ఏకంగా 50 శాతం సుంకాలను విధించింది. పెంచిన ఈ సుంకాలు నిన్నటి నుంచి అమల్లోకి వచ్చాయి. ఈ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ పంజాబ్‌లోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ (ఎల్‌పియూ) ఈ నిరసనకు పిలుపునిచ్చింది. దేశంలోని అతిపెద్ద ప్రైవేట్ వర్సిటీలలో ఒకటైన ఎల్‌పియూ తీసుకున్న ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. వర్సిటీ ఛాన్సలర్, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఎంపీ అశోక్ కుమార్ మిట్టల్ స్పందించారు. అమెరికా చర్యను ఆర్థిక దౌర్జన్యంగా ఆయన అభివర్ణించారు.

## కిడ్నాప్ కేసులో కేరళ నటికి ఊరట!

**తిరువనంతపురం, ఆగస్టు 28:** కిడ్నాప్, దాడి కేసులో ప్రముఖ నటి లక్ష్మీ మీనన్‌కు కేరళ హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. ఓ ఐటీ ఉద్యోగిని అపహరించి, దాడి చేశారన్న ఆరోపణలపై ఆమెతో పాటు మరో ముగ్గురిపై కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 17 వరకు ఆమెను అరెస్ట్ చేయవద్దని పోలీసులను ఆదేశిస్తూ ఉన్నత న్యాయస్థానం గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. కొచ్చిలోని వెలాసిటీ అనే పబ్‌లో లక్ష్మీమీనన్ స్నేహితులకు, ఓ ఐటీ ఉద్యోగికి మధ్య వాగ్వివాదం జరిగింది. అనంతరం పబ్ నుంచి బయటకు వచ్చిన ఆ ఉద్యోగి కారును రైల్వే బ్రిడ్జి సమీపంలో అడ్డగించి, వాహనంలో నుంచి బలవంతంగా బయటకు లాగారని బాధితుడు తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. తనను దుర్భాషలాడుతూ వారి కారులోకి ఎక్కించుకుని, దాడికి యత్నించి, ఆ తర్వాత అర్ధరాత్రి వదిలిపెట్టారని ఆరోపించాడు. ఈ ఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు లక్ష్మీమీనన్‌తో పాటు మరో ముగ్గురిపై కేసు నమోదు చేశారు. అదే సమయంలో ఈ గొడవకు సంబంధించిందంటూ ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## బిక్షాటనను నిషేధించిన మిజోరం

**ఐజ్వాల్, ఆగస్టు 28:** మిజోరం రాష్ట్రాన్ని యాచకులు లేని ప్రాంతంగా మార్చే దిశగా అక్కడి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో భిక్షాటనను పూర్తిగా నిషేధిస్తూ రూపొందించిన మిజోరం యాచక నిషేధ బిల్లు, 2025ను అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది. కేవలం నిషేధించడమే కాకుండా, యాచకులకు పునరావాసం కల్పించడం ఈ చట్టం ప్రధాన ఉద్దేశమని ప్రభుత్వం స్పష్టం చేసింది. రాష్ట్రంలో త్వరలో ప్రారంభం కానున్న సైరంగ్‌సిహ్ము రైల్వే లైన్ ఈ నిర్ణయానికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. సెప్టెంబర్ 13న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రైలు మార్గాన్ని ప్రారంభించనున్నారు. కొత్త రైల్వే లైన్ అందుబాటులోకి వస్తే ఇతర రాష్ట్రాల నుంచి యాచకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే ప్రమాదం ఉందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే ముందస్తు చర్యగా ఈ చట్టాన్ని తీసుకొచ్చింది. ఈ కొత్త చట్టం ప్రకారం, ప్రభుత్వం ఒక రిలీఫ్ బోర్డును, ఒక రిసీవింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తుంది. భిక్షాటన చేస్తూ పట్టుబడిన వారిని ఈ కేంద్రంలో తాత్కాలికంగా ఉంచి, 24 గంటల్లోగా వారి స్వస్థలాలకు లేదా వారి కుటుంబ సభ్యుల వద్దకు పంపిస్తారు. పునరావాసం కల్పించి, రాష్ట్రాన్ని యాచక రహితంగా మార్చడమే తమ లక్ష్యమని వివరించారు.

29-08pg6exHMNWJQEP 10_29-08pg6exHMNWJQEP.qxd 8/29/2025 12:12 AM Page 1



# బసవ ఎక్స్‌ప్రెస్‌కు శాశ్వత పరిష్కారం చూపని డిఆర్ఎస్ఓ

## - బ్రేకింగ్ సమస్యతో గంటలకొద్ది ఆలస్యం
## - ప్రశ్నల వర్షం కురిపిస్తున్న ప్రయాణికులు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 28,ప్రభాతవార్త:** రాయలసీమ జిల్లాల మీదుగా మైసూరు-బాగల్‌కోట్-మైసూరు మధ్య తిరిగే బసవ ఎక్స్‌ప్రెస్‌లో ఏర్పడుతున్న బ్రేక్ ప్రెషర్ డ్రాపింగ్ సమస్య నాలుగు వారాలుగా ప్రయాణికులకు, రైల్వే యంత్రాంగానికి ఆందోళనలను గురిచేస్తోంది. రైల్వే శాఖ ఇంతవరకు యాంత్రిక లోపాన్ని పరిష్కరించకుండా కనీసం గుర్తించకపోవడాన్ని ప్రయాణిఇకులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ఈ నెల 5న మైసూరు నుండి బాగల్‌కోట్‌కు బయలుదేరిన నెంబర్ 17307బసవ ఎక్స్‌ప్రెస్‌కు మాండ్యా, మద్దూరు స్టేషన్‌ల మధ్య రైలుకు చెందిన బ్రేక్ ప్రెషర్ డ్రాపింగ్ సమస్య తొలిసారిగా ఆటంకం వెలుగులోకి వచ్చింది. నాటి నుంచి ఈ రైలుకు అడపాదడపా ఈ యాంత్రిక సమస్యవాటిల్లుతూనే ఉంది. తాజాగా ఈ నెల 26న మంగళవారం రాత్రి బసవ ఎక్స్‌ప్రెస్ అనంతపురం రైల్వే స్టేషన్‌లో మొరాయించడంతో రెండు గంటలపాటు అనంతపురంలోనే నిలిచిపోయింది. బసవ ఎక్స్‌ప్రెస్ 22బోగీలతో తిరుగుతుంది. ప్రాథమిక నిర్వహణ(ప్రైమరీ మెయింటైనెన్స్) మైసూరు కోచింగ్ డిపో,కాగా సెకండరీ మెయింటైనెన్స్‌ను బాగల్‌కోట్ సి అండ్‌డబ్ల్యూ డిపోలు నిర్వహిస్తున్నాయి. ఈ రైలుకు రెండు ఫార్మేషన్ రేక్స్ వినియోగిస్తున్నారు. ఒక రేక్‌ను ఐసిఎఫ్‌కు చెందిన బోగీలు సర్దుబాటు చేసి నడిపేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కానీ ప్రయాణీకులకు, రైల్వే సిబ్బందికి అంతుబట్టని సమస్యగా మారిన బసవ ఎక్స్‌ప్రెస్ ఫార్మేషన్ రేక్‌ను లక్నోలోని రైల్వే జాతీయ పరిశోధన సంస్థ అయిన ఆర్‌డిఎస్‌ఓ హుబ్లీ కోచింగ్ డిపోలో అనువణువునా క్షుణ్ణంగా పరిశీలించి రెండో బోగీలలో సమస్యను గుర్తించి మరమత్తుల నిర్వహణ నిమిత్తం హుబ్లీ కోచింగ్ డిపోలోనే ఉంచి,మిగిలిన బోగీలతో కూడిన రేక్‌ను నడిపేందుకు అనుమతించినట్లు రైల్వే వర్గాలు చెబుతున్నాయి. అయినా బసవ ఎక్స్‌ప్రెస్‌ను బ్రేకింగ్ సిస్టమ్ సమస్యలు పునరావృతం అవుతున్నాయి. యాంత్రిక విభాగంలో నిష్ణాతులైన ఆర్‌డిఎస్ ఓ మెకానికల్ ఇంజనీయర్ల నిపుణుల బృందం ఏం గుర్తించింది, ఏం నిర్ధారించింది, సమస్య పరిష్కారానికి ఏం సలహా సూచనలు చేసిందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. యాంత్రిక సమస్యతో రైలు గంటల కొద్ది ఆలస్యంగా నిలిపోవడం, అదృష్టవశాత్తు ప్రయాణికుల ప్రాణాలకు ఎలాంటి సమస్య ఏర్పడకుండా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా లోకోపైలట్లు,గార్డులు,సిఅండ్‌డబ్ల్యూ సిబ్బంది ఎప్పటికప్పుడు సకాలంలో స్పందించి సమయస్ఫూర్తితో వ్యవహరించి రైలును ఎలాగోలా నెట్టుకొస్తున్నారు.

# సిఎం చేస్తున్న అభివృద్ధి కృషికి దేవుని ఆశీస్సులు కోరాను :మంత్రి కొల్లురవీంద్ర



**తిరుమల,ఆగస్టు 28 ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేసే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రమ,చేస్తున్న కృషికి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సు లు ఉండాలని వేడుకున్నట్లు రాష్ట్రమంత్రి కొల్లురవీంద్ర తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చామని, ,ఇంకా పేదప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెంద డానికి అవసరమైన మౌళిక సదు పాయాల కల్పనపై సిఎం పట్టుదలతో అమలుచేసేందుకు చూస్తున్నారన్నారు. గురువారం ఉదయం రవీంద్ర విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# రాష్ట్రంలో వాడ,వాడల గణపతి ఉత్సవాలు



:వినాయక ఉత్సవ పందిరిలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టరు లక్ష్మీశ

**విజయవాడ,ఆగస్టు27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా ఊరూరా, వాడవాడలా గణనాథులు అందంగా విభిన్న రూపాల్లో కొలువుదీరారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజాప్రతినిధులు వినాయకుని సేవలో తరించారు. గుంటూరు, విజయవాడలో భారీ వినాయక ప్రతిమలను ఏర్పాటు చేశారు. 16 టన్నుల మట్టితో: విజయవాడ ఇంద్రకీలాద్రిపై శ్రీనటరాజస్వామి ఆలయం, చిన్న రాజగోపురం ముందు కొలువైన గణపతి స్వామి వార్లకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. డూండీ గణేష్ సేవ సమితీ ఆధ్వర్యంలో 72 అడుగుల భారీ గణనాథుడిని విజయవాడ సితార సెంటర్‌లో ఏర్పాటు చేశారు. ఎంపీ కేశినేని చిన్ని కుటుంబసభ్యులతో కలిసి ప్రత్యేక పూజను నిర్వహించారు. వినాయకుని అనుగ్రహంతో మంచి కార్యక్రమాలన్నీ విజయవంతం కావాలని మైసూర్ దత్త పీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామి అన్నారు. విజయవాడ పటమట దత్తపీఠంలో సామూహిక వినాయక వ్రతాలు నిర్వహించారు. గుంటూరులో 99 అడుగుల మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. గంగా నది తీరం నుంచి తెచ్చిన 16 టన్నుల మట్టితో ఈ విగ్రహాన్ని రూపొందించారు. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పట్టు వస్త్రాలను సమర్పించారు. తర్వాత వినాయక స్వామి వ్రతకల్పంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ వినాయకుడిని కర్నూలులో వేడుకున్నారు. అనంతపురం జిల్లా రాయదుర్గంలో సుప్రసిద్ధ శ్రీ దశభుజ గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. 14 వ శతాబ్దంలో నిర్మించిన ఈ ఆలయంలో వినాయకుడు 15 అడుగుల ఎత్తు, 12 అడుగుల వెడల్పు, 10 చేతులు కలిగిన ఒకే రాతిలో చెక్కబడి ఉంటది. 1100 ఏళ్ల చరిత కలిగిన స్వామివారు: విశాఖ ఎంవీ సిటీ అతి పెద్ద గేటెడ్ కమ్యూనిటీలో ఏర్పాటు చేసిన వినాయకుడిని దర్శించుకున్న స్థానికులు ప్రత్యేక పూజలు చేశారు. శ్రీకాకుళం విజయగణపతి ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు పోటెత్తారు. దేవాలయంలో రంగు రంగుల పూలతో అందంగా అలంకరించారు. తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు శ్రీలక్ష్మీ గణపతి స్వామివారి ఆలయంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి.

# రాజ్యాంగంలో మీడియా స్వేచ్ఛ అనేది ఎక్కడా లేదు

## - రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్



**విజయవాడ,ఆగస్టు28,ప్రభాతవార్తప్రతినిధి:** భారత రాజ్యాంగంలో మీడియా స్వేచ్ఛ అనేది ఎక్కడా లేదని.. భావప్రకటన స్వేచ్ఛ పేరుతో ఇష్టం వచ్చినట్లుగా అబద్దాలు ప్రచారం చేయడం సరికాదని ఏపీ మీడియా( ప్రెస్) అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ వ్యాఖ్యానించారు. సీఆర్ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో అమరావతిపై అబద్దపు ప్రచారం, భావ ప్రకటన స్వేచ్ఛ అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో ఎంతోమంది కన్నీరు పెట్టారన్నారు. ఆంధ్ర ప్రాంత ప్రజల కోసం ఒక రాజధానిగా అమరావతిని ఆనాటి ప్రభుత్వం ప్రకటించిందని, రాజకీయంగా అప్పుడు అందరూ ఆమోదం తెలిపారని గుర్తు చేశారు. ప్రజల సహకారంతో వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టారని చెప్పారు. అయితే ప్రభుత్వం మారగానే అమరావతికి గ్రహణం పట్టిందన్నారు. రాజధానిని పూర్తిగా చంపేలా కుట్రలు చేశారని తెలిపారు. రాజధాని కోసం త్యాగాలు చేసిన రైతులను అవమానించారని, అమరావతిపై బురద జల్లడమే కాకుండా కుట్రలు చేశారని మండిపడ్డారు. మూడు రాజధానుల పేరుతో పక్కా ప్లాన్‌తో అమరావతి లేకుండా చేయాలని చూశారన్నారు. ఈ క్రమంలోనే అమరావతి ముంపు ప్రాంతం అని ప్రచారం చేయించారని చెప్పారు. ఇన్ సైడ్ ట్రేడింగ్ అని ప్రచారం చేయగా.. అదేం లేదని హైకోర్టు తీర్పు ఇచ్చిందని ఆలపాటి సురేష్ అన్నారు. హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు కూడా సమర్థించిందని గుర్తు చేశారు. అయితే మళ్లీ ఇప్పుడు అమరావతి మునిగిపోతుందంటూ అసత్య ప్రచారం మొదలైందన్నారు. సోషల్ మీడియాతో పాటూ ఒకవింగ్ ప్రధాన మీడియాలో అమరావతి చెరువు అంటూ కథనాలు రాశారన్నారు. రాజధాని ప్రాంతంలో వందల ఏళ్లుగా ప్రజలు నివాసాలు ఉంటున్నారని తెలిపారు. మొన్న వచ్చిన వరదలకే మునిగిపోయిందని రాశారని.. దీనిపై ప్రశ్నిస్తే.. భావ ప్రకటన స్వేచ్ఛ మాకు లేదా అని అంటున్నారని చెప్పారు. నిజాన్ని వక్రీకరించి.. దుర్మార్గంతో అబద్దాలు ప్రచారం చేయడం.. భావ ప్రకటన స్వేచ్ఛ కిందకు వస్తుందా.. అంటూ నిలదీశారు. నిజాన్ని కాదని అబద్దాలు చెప్పే హక్కు ఎవరికీ ఉండదని పేర్కొన్నారు. హక్కుల గురించి మాట్లాడేవారికి నిజాలు చూపే ధైర్యం ఉండాలంటూ ఆలపాటి సురేష్ అన్నారు. రాజ్యాంగం పేరుతో భావ ప్రకటనా స్వేచ్ఛను దుర్వినియోగం చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. కొన్ని భావస్వేచ్ఛ హక్కుల ద్వారా వచ్చిన హక్కులే మీడియాకు కూడా వర్తిస్తున్నాయని, ఎవరైనా రాజ్యాంగ వ్యవస్థ లకు కట్టుబడే పని చేయాలని గుర్తు చేశారు. మీడియా సమాజ శ్రేయస్సు, సమాజ హితం కోసం పని చేయాలని హితవుపలికారు. అమరావతిని ఎదగకుండా చేసే కుట్ర జరుగుతుందన్నారు. అందుకే పదే పదే అబద్దాలు ప్రచారం చేస్తూ అమరావతిపై విషం చిమ్ముతున్నారని చెప్పారు.ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ టీ. సునీల్ చౌదరి మాట్లాడుతూభారత రాజ్యాంగం ఇచ్చిన భావప్రకటన స్వేచ్ఛతో పాటు దానికి సంబంధించిన బాధ్యతలను కూడా పాటించాల్సిన అవసరం ఉందన్నారు.

# పోలీస్ కస్టడీకి నిడిగుంట అరుణ



**కోవూరు (నెల్లూరు), ఆగస్టు 28 ప్రభాతవార్త :** ఒంగోలు జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న లేడీ డాన్ నిడిగుంట అరుణను కోర్టు ఉత్తర్వుల మేరకు గురువారం కోవూరు పోలీసులు తమ కస్టడీలోకి తీసుకున్నారు. ఈ మేరకు మూడు రోజుల పాటు అరుణను కోవూరు పోలీస్‌స్టేషన్‌లో పోలీసు అధికారులు కీలక సమాచారం చేపట్టేలా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ముఖ్యంగా రౌడీ షీటర్ జీవిత ఖైదు అనుభవిస్తున్న శ్రీకాంత్ పెరోల్ ఘటనలో అరుణ కీలకంగా పనిచేయడం విధితమే. ఈ మేరకు పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అరుణ దగ్గర పూర్తిస్థాయిలో సమాచారం రాబట్టేందుకు కోవూరు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ మూడు రోజుల పాటు శ్రీకాంత్ పెరోల్‌కు సంబంధించిన కీలక సాక్ష్యాన్ని సేకరించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు.

# కాణిపాకంలో త్వరలో వేదపాఠశాల ప్రారంభం

## - రాష్ట్రంలో 300 ఆలయాలకు పాలక మండలి ఏర్పాటు : మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**కాణిపాకం, ఆగస్టు 28 ప్రభాతవార్త:** రాషంలోని వైధిక యూనిర్సిటీ అనుమతులు తీసుకుని కాణిపాకం దేవస్థానంలో వేదపాఠశాలను ప్రారంభిస్తామని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం వినాయకచవితి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి స్వామివారి పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం భక్తుల సౌకర్యార్థం సుమారు 4 కోట్లు రూపాయలతో అధునాతనంగా నిర్మించిన అన్నప్రసాద వితరణ భవన్‌ను మంత్రి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం సనాతన ఆచారాలకు, సనాతన ధర్మానికి ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. ఈమేరకు వైదిక యూనివర్సిటీ అనుమతులు తీసుకుని కాణిపాకంలో త్వరలో వేదపాఠశాల ప్రారంభించనున్నట్లు తెలిపారు. అలాగే రాష్ట్రంలో 600 ఆలయాలకు పాలకమండళ్ళను నియమించడం జరిగిందన్నారు. మిగిలిన మరో 300 ఆలయాలకు కూడా పాలక మండలిల ఏర్పాటు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని ప్రధాన ఆలయాలైన కాణిపాకం,శ్రీకాళహస్తి, శ్రీశైలం, అన్నవరం, దుర్గగుడి, ద్వారకా తిరుమల, సింహాచలం ఆలయాలకు పాలకమండలిల ఏర్పాటుకు సీఎం ఆదేశాల మేరకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. త్వరలో ఈఆలయాలకు పాలకమండలిలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే దేవాదాయశాఖలో ఖాళీగా వున్న 500 పోస్టులను త్వరలో భర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం రాష్ట్రంలోని 5,250 ఆలయాలకు ధూపదీప వైవేద్యం కోసం ప్రతి నెలా 10 వేల రూపాయలు వంతును నిధులను ఆలయాలకు చెల్లిస్తున్నట్లు మంత్రి రామనారాయణరెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ఆలయాల్లో జరిగే నిత్యకైంకర్యాలు, పూజాధి కార్యక్రమాలు ఆగమ శాస్త్రం ప్రకారమే జరగాలని, ఇందులో పాలకమండలిలు, అధికార యంత్రాంగం, ప్రభుత ం కాని జోక్యం చేసుకోకూడదని ప్రభుత్వం జీఓ విడుదల చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా రాష్ట్రంలో ఎటువంటి ఆటంకాలు లేకుండా రాష్ట్రం సర్వతోముఖాభివృది సాధించే విధంగా ఆశీర్వాదం అందించాలని స్వామివారికి తాము వేడుకున్నట్లు మంత్రి ఆనం తెలిపారు. ఈవిలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, దేవాదాయశాఖ కమీషనర్ రామచంద్రమోహన్, పూతలపట్టు, చిత్తూరు ఎమ్మెల్యేలు కలికిరి మురళీమోహన్, గురుజాల

# దుర్గమ్మ ఆలయంలో వేడుకగా వినాయక చవితి ఉత్సవాలు



**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 28, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో బుధవారం వినాయకచవితి ఉత్సవాలను వేడుకగా నిర్వహించారు. శ్రీ నటరాజస్వామి వారి ఆలయ ప్రాంగణంలో వున్న శ్రీ గణపతి స్వామి వారి ఆలయం నందు, కొండపైన చిన్న రాజగోపురం వద్ద వేంచేసియున్న శ్రీ మహాగణపతి స్వామివారికి (మృత్తికా గణపతిని ఇక్కడ ఏర్పాటు), చేసి ఉత్సవాలు ప్రారంభించారు. 27న ఉదయం 8 గంటలకు విఘ్నేశ్వర పూజ, కలశస్థాపన, శ్రీ గణపతి హోమం, కథా శ్రవణం కార్యక్రమాలను చిన్నరాజగోపురం వద్ద నిర్వహించారు. సాయంత్రం 4 గంటలకు ఆవాహన దేవతా హోమాలు, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగం జరపగా ఇఓ వికె శీనానాయక్ పాల్గొన్నారు. 28 ఉదయం 8 గంటలకు శ్రీ గణపతి హోమం సాయంత్రం 4 గంటలకు ఆవాహన దేవతా హోమాలు, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగం జరిపించారు. 29 ఉదయం 9.30 గంటలకు పూర్ణాహుతి, సాయంత్రం 5 గంటలకు మృత్తిగా గణపతి స్వామివార్లను నిమజ్జనం నిర్వహిస్తామని భక్తులు పాల్గొని శ్రీ స్వామివార్ల కృపకు పాత్రులవ్వాలన్నారు. దుర్గమ్మ ఆలయంలో నిర్వహించబోయే దసరా ఉత్సవాలకుసంబంధించిన పనులను గురువారం ఇఓ వికె శీనానాయక్ ప్రారంభించారు. దుర్గాఘాట్ వద్ద నుండి అండర్‌గ్రౌండ్ బ్రిడ్జివద్ద నూతన వాటర్ ప్రూఫ్ రేకుల షెడ్డును నిర్మించారు. దీంతో భక్తులు దుర్గాఘాట్ నుండి కేశఖండనశాలకు సులువుగా చేరుకొనే వసతి కలిగింది.

# రూ.4 కోట్లు నూతన అన్నదాన భవన్ ప్రారంభం

**కాణిపాకం, ఆగస్టు 28 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం నూతనంగా అధునాతనంగా నిర్మించిన అన్నదాన భవన్‌ను మంత్రి ఆనం రామరామనారాయణ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం వినాయకచవితి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి స్వామివారి పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం భక్తుల సౌకర్యార్థం సుమారు 4 కోట్లు రూపాయలతో అధునాతనంగా నిర్మించిన అన్నప్రసాద వితరణ భవనాన్ని రాష్ట్ర దేవాదాయ,ధర్మాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, దేవాదాయశాఖ కమీషనర్ రామచంద్రమోహన్, పూతలపట్టు, చిత్తూరు ఎమ్మెల్యేలు కలికిరి మురళీమోహన్, గురుజాల జగన్‌మోహన్‌లతో కలసి ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి నూతన అన్నదాన భవన్‌లోనే అధికారులు, ఎమ్మెల్యేలతో కలసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని అలయాల్లో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు.

# కాణిపాకంలో వైభవంగా ధ్వజారోహణం

**కాణిపాకం, ఆగస్టు 28 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం ధ్వజారోహణం కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. ఆలయంలో 21 రోజులుపాటు స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఇందులో భాగంగా తొమ్మిది రోజులు పాటు జరిగే నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ధ్వజారోహణం, అంకురార్పణ జరిగింది. ఈమేరకు ఉదయం స్వాతినక్షత్రం, శుభ తులాలగ్నం నందు ఉదయం 9.30 గంటల నుండి 10.10 గంటల మధ్య ధ్వజారోహణం కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్రహ్మోత్సవాలకు బ్రహ్మాదిదేవతలను ఆహ్వానించేందుకు ధ్వజారోహణం చేయడం ఆనవాయితీ. దుష్ట శకునాలు తగలకుండా బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడానికి అంకురార్పణ చేస్తారు. ఉదయం ధ్వజపటాన్ని ఊరేగింపుగా తీసుకువచ్చి అర్చకస్వాములు ముందుగా స్వామివారి మూలవిరాట్‌కు ప్రత్యేక అభిషేకాలను నిర్వహించి ధూపదీప నైవేద్యాలను సమర్పించారు. అనంతరం ప్రధాన ఆలయంలలోని నూతన బంగారు ధ్వజస్థంభం వద్ద విఘ్నేశ్వరపూజ, అనుజ్ఞ, స్థలశుద్ధి, పుణ్యాహావాచనం, వాస్తుశాంతి, నవసంధిబలి, కలశపూజ, మూషికయాగం, ధ్వజపటపూజ, న్యాయాభిషేకం, భావనాభిషేకం నిర్వహించారు. అనంతరం బ్రహ్మోత్సవాలను దిగ్విజయంగా జరగడానికి, ఉత్సవాలకు బ్రహ్మాది దేవతలను ఆహ్వానిస్తూ బంగారు ధ్వజస్థంభంపై మూషికపటాన్ని ఎగురవేశారు. అనంతరం బంగారు ధ్వజస్థంభానికి పాలు, పెరుగు వంటి పలు రకాల సుగంధ ద్రవ్యాలతో పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం వేదపండితులు చతుర్వేద పారాయణం చేసి మరోమారు ధూపదీపనైవేద్యాలను సమర్పించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయంలో అంకురార్పణ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈమేరకు అర్చకులు గ్రామ సమీపంలో పుట్ట మన్ను సేకరించి మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకువచ్చి ప్రధాన ఆలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యాగశాలలో అంకురార్పణ గావించారు. ఈ యాగశాలలో నవరాత్రి దీక్షాహోమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈసందర్భంగా అర్చక స్వాములు అష్టోత్తర కలశాలను (108) ఏర్పాటు చేసి పూజలు చేసి కలశస్థాపన, అగ్నిప్రతిష్టహోమం నిర్వహించారు.

అనంతరం బ్రహ్మోత్సవాలను దిగ్విజయంగా నిర్వహించడానికి కంకణబద్ధులై ఆలయ ఈఓ పెంచల కిషోర్, అర్చకులు ఆచార్య రక్షాబంధనాన్ని ధరించారు.

# భారీ వర్షాలపై తెలంగాణ మాజీ సిఎం కెసిఆర్ ఆందోళన

## సహాయకచర్యలు చేపట్టాలని కెటిఆర్‌కు ఆదేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 28:** రాష్ట్రంలో అతి భారీ వర్ష సూచన తెలంగాణలో కురుస్తున్న కుండపోత వర్షాలు, వరదల కారణంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులపై బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని పార్టీ శ్రేణులను ఆదేశిస్తూ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కీలక సూచనలు చేశారు. వరద తీవ్రత ఎక్కువగా ఉన్న పలు జిల్లాల పార్టీ నేతలతో ఆయన స్వయంగా ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అండగా నిలిచి, అవసరమైన సహాయాన్ని అందించేందుకు పార్టీ శ్రేణులను వెంటనే రంగంలోకి దించాలని కేటీఆర్‌కు స్పష్టం చేశారు. ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, వరంగల్, ఖమ్మం సహా అనేక జిల్లాల్లో వరదల కారణంగా నివాస ప్రాంతాలు నీట మునగడం, రహదారులు తెగిపోయి రవాణా వ్యవస్థ స్తంభించడంపై ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రాజెక్టులు, చెరువుల నుంచి నీరు పోటెత్తడంతో వందలాది ఎకరాల్లో పంటలు నాశనమై ఇసుక మేటలు వేశాయని, ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మరోవైపు, రాష్ట్రంలో నేడు కూడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

# ఎపి - ఒరిస్సామధ్య స్తంభించిన రవాణా

## చింతూరు ఏజెన్సీలో అధికారుల హై అలర్ట్ - భద్రాచలం వద్ద మళ్లీ పెరుగుతున్న గోదావరి



చింతూరు వద్ద శబరి నది ఉగ్రరూపం

**చింతూరు ఆగష్టు 27 ప్రభాతవార్త** గత మూడురోజులుగా ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న కుంభ వృష్టితో చింతూరు వద్ద శబరి నది ఉగ్రరైపం భయపెడుతుంది.గురువారం ఉదయం ఆరుగంటల చింతూరు వద్ద 38.5అడుగులు ఉన్న శబరి నది నీటి మట్టం సాయంత్రానికి కాస్త తగ్గి 36.5అడుగులకు చేరింది.భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం క్రమ క్రమంగా పెరుగుతుంది.గురువారం సాయంత్రం భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం 38.3అడుగులు ఉండగా తెల్లవారే కల్ల భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం 48 అడుగులు దాటవచ్చని ప్రచారం జరుగుతుంది. శబరి నది వరద స్దాయి భయపెడుతుంటంతో [illegible] అప్రమత్తమయ్యారు.ఎపి-ఒరిస్సాలను కలిపే జాతీయ రహదారి యన్.హెచ్.326 వరద నీటిలో మునిగిపోయింది.రెండు రాష్ట్రాల మధ్య రాకపోకలు [illegible] నిలిచిపోయాయి.చింతూరు [illegible] నిమ్మలగూడెం-కుయుగూరు గ్రామాల మధ్య జాతీయ రహదారి ఎన్.హెచ్.326పై లారీ [illegible] మునిగిపోయింది.శబరి ఎగువ ప్రాంతాల్లో మంగళవారం తెల్లవారుజాము నుండి రాత్రి 8గంటల వరకు,గురువారం కూడా ఎడతెరిపి లేకుండా కుంభ వృష్టి కురిసింది.ఇప్పటికే శబరి నది ఎగువ ప్రాంతాల్లో ఉన్న ఒరిస్సా తీరానికి ఆనుకోని వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఎర్పడింది.దాంతో ఒరిస్సా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి.తెలంగాణాలోని దాదాపు అన్ని జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీచేసింది.భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం కేవలం పెరుగుతుండటంతో శబరి పరివాహ ప్రాంతాలకు వరద ముప్పు పొంచి ఉంది.శబరినదిలో ప్రమాదకరస్దాయిలో వరదనీరు వచ్చిచేరుతుండటంతో అదే స్దాయిలో గోదావరిలో వరదనీరు పెరుగుతుండటంతో ప్రమాదకర పరిస్దితి నెలకొంది.అయితె మహారాష్ట్రతో పాటు గోదావరి ఎగువ ప్రాంతాల్లో కుంభ వృష్టి కారణంగా గోదావరి ఉపనదులు పొంగి ప్రవహిస్తున్నాయి.ఛత్తీస్‌ఘఢ్‌లో ఇంద్రావది నది ప్రమాదకర స్దాయిలో జగ్దల్‌పూర్ వద్ద 5.40మీటర్లు కాగా ప్రస్తుతం 5.20 నుంచి కాస్త తగ్గుముఖం పట్టినట్టు స్దానికులు తెలిపారు.అయితె శబరి నది ఉగ్రరూపంతో చింతూరు నుంచి వి.ఆర్.పురం మండలాన్ని కలిపే రహదారి మొత్తం నీటమునిగిపోయింది.దాదాపు వంద గ్రామాలకు రహదారి సౌకర్యం లేకుండా పోయింది.శబరి నదికి ఉపనది అయిన సీలేరు నదిపై ఉన్న దాదాపు ఆరు భారీ ప్రాజెక్టుల్లో పెద్దగా నీటి నిలువలు లేవని,ప్రస్తుతానికి ప్రమాదం ఏమి లేదని అధికారులు సూచిస్తున్నారు.అయినా గురువారం శబరి నది వరద స్దాయిని పరిశీలిస్తున్న అధికారులు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,అవసరమైతె సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్ళలని ఉదయం నుంచి మైకుల ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నారు.2006లో కూడా ఇదే స్దాయిలో శబరి నదికి వరదపోటు రావటంతో ప్రజలు సామాన్లు తరలించే అవకాశం లేకుండా పోవటంతో అప్పట్లో ప్రజలు తీవ్ర నష్టాన్ని చవిచూశారు.అలాంటి పరిస్దితి పునఃరావృతం అవుతుందేమో అనే భయం ఈ ప్రాంత ప్రజలను భయపెడుతుంది.అయితె 5రోజుల పాటు దాదాపు తెలంగాణా,మహారాష్ట్రా, ఛత్తీస్‌ఘఢ్,ఒరిస్సా,ఎ పిలకు భారీ వర్ష సూచనను వాతావరణ శాఖ ఇప్పటికే జారీ చేసింది.గోదావరి ఎగువ ప్రాంతాల నుంచి దిగువ ప్రాంతానిక వరద చేరటానికి రెండు మూడు రోజులు పట్టే అవకాశం ఉండటంతో వరద ప్రమాదం ప్రస్తుతానికి ఉండక పోవచ్చని ముంపు ప్రాంతాల ప్రజలు అంచనా వేస్తున్నారు.

# తగ్గిన విద్యుత్.. గరిష్ట అంచనా 277 గిగావాట్లు

## సీజనులో 242 గిగావాట్ల డిమాండ్

## గత యేడాది కంటే తగ్గిన 8 గిగావాట్లు

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా విద్యుత్ డిమాండ్ భారీగా తగ్గిపోయింది. ప్రస్తుత 2025-26 సంవత్సరానికి అంచనా వేసిన డిమాండ్ కంటే తక్కువగా రికార్డు అయింది. ప్రస్తుత సీజనులో 277 గిగావాట్ల గరిష్ట స్థాయికి విద్యుత్ డిమాండ్ చేరుకుంటుందని కేంద్ర ఇంధన మంత్రిత్వ శాఖ అంచనా వేసింది. అయితే అడపాదడపా వర్షాలు కురుస్తుండటంతో విద్యుత్ వినియోగంలో తగ్గుదల చోటు చేసుకుంది. వచ్చే నెల సెప్టెంబర్ నాటికి గరిష్టంగా 277 గిగావాట్ల మేర విద్యుత్ వినియోగం జరుగుతుందని అంచనా వేసిన మంత్రిత్వ శాఖ అందుకు అనుగుణంగా స్వల్పకాలిక, దృక్పథ ప్రణాళికలను రూపొందించింది. అయితే ఈ అంచనా కంటే తక్కువగా 242 గిగావాట్ల మేర విద్యుత్ డిమాండ్ రికార్డయింది. గత ఏడాది ఇదే కాలానికి 250 గిగావాట్ల చొప్పున విద్యుత్ వినియోగం జరిగి. అది ఆల్ టైమ్ హైగా కేంద్రం గుర్తించింది. ఈ లెక్కన ప్రస్తుత సంవత్సరం అంచనా వేసిన విద్యుత్ కాదుకదా, గత ఏడాది డిమాండ్ కంటే 8 గిగావాట్ల విద్యుత్ తక్కువగా నమోదు కావడం విశేషం. అంతకు ముందు ఏడాది 2023 సెప్టెంబర్ వరకూ 243.27 గిగావాట్ల విద్యుత్ వినియోగం జరిగింది. ఈ ఏడాది ఏప్రిల్, మే, జూన్, జూలైతో పాటు, ఈ నెలలో ప్రస్తుతం వివిధ రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. కాగా ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 427 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే సామర్థ్యం కలిగిన కేంద్రాలు ఉండగా, దాన్ని 2030 నాటికి 900 గిగావాట్ల ఉత్పత్తి సామర్థ్యానికి పెంచేందుకు ప్రతిపాదనలు చేస్తోంది. వీటితో పాటు, 500 గిగావాట్ల నాన్ ఫాసిల్ విద్యుత్ సామర్థ్యాన్ని వ్యవస్థాపించే దిశగా చర్యలు చేపట్టింది. ఇప్పటికే గత నెలాఖరు నాటికి 187.5 గిగావాట్ల మేర నాన్ ఫాసిల్ ఇంధన వనరుల నుండి విద్యుత్ ఉత్పత్తి సాధించింది. ఇదే సమయంలో విద్యుత్ రంగాన్ని సంస్కరించే లక్ష్యంతో గ్రీన్ హైడ్రోజన్ తయారీ వంటి ఇటెన్సివ్ పరిశ్రమలకు ఇంధన భద్రతను పెంచే లక్ష్యంతో కొత్త నిబంధనలు అమల్లోకి తెస్తోంది. అలాగే విద్యుత్ మెరుగుదలను పెంపొందించే విస్తృత వ్యూహంలో భాగంగా విద్యుత్ పంపిణీ సంస్థల నష్టాలను తగ్గించేందుకు ప్రయత్నాలు చేస్తోంది.



గురువారం మూసీ రివర్ డెవలప్‌మెంట్‌పై జూబ్లీహిల్స్ నివాసంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి

# వందేళ్ల అవసరాల దృష్ట్యా మూసీ పరీవాహక అభివృద్ధి

## గాంధీసరోవర్ అభివృద్ధిపై పలు డిజైన్లను పరిశీలించిన సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 28:** గేట్ వే ఆఫ్ హైదరాబాద్, గాంధీ సరోవర్ అభివృద్ధితోపాటు జంక్షన్ల ఏర్పాటు, రోడ్ల అభివృద్ధిపై అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పలుసూచనలు చేశారు. సిగ్నల్‌రహిత జంక్షన్లను ఏర్పాటు చేయాలని వచ్చే వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మూసీనదీ పరీవాహక అభివృద్ధి జరగాలని చెప్పారు. మూసీరివర్ డెవలప్‌మెంట్‌పై జూబ్లీహిల్స్ నివాసంలో ఉన్నతా ధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష చేశారు. ఈ సందర్భంగా గాంధీ సరోవర్ అభివృద్ధికి సంబంధించి పలు డిజైన్లను సిఎం పరిశీలించారు. అభివృద్ధి పర్యావరణ హితంగా ఉండేలా ప్రణాళికలు ఉండాలని సూచించారు. మీరాలం చెరువు అభివృద్ధి, ఐకానిక్ బ్రిడ్జ్ నిర్మాణ ప్రణాళికలను ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. వీలైనంత త్వరగా డీపీఆర్ సిద్ధంచేసి పనులు మొదలు పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షకు సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేశ్‌రంజన్, సిఎం సెక్రటరీ మాణిక్‌రాజ్, సెక్రటరీ (హెచ్ఎండీఏ ఏరియా) ఇలంబర్తి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ఎఫ్‌సిడిఎ కమిషనర్ కె. శశాంక, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బి ఎండి అశోక్‌రెడ్డి, ఎంఆర్‌డిసిఎల్ ఎండీ ఈవీ నర్సింహారెడ్డి, జెఎండి పి.గౌతమి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# వ్యవసాయ అధికారుల పొలం బాట

## డిజిటల్ సర్వే ప్రారంభం, అక్టోబరుకల్లా పూర్తి

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** వ్యవసాయ శాఖాధికారులు పొలం బాట పట్టనున్నారు. వానాకాలం సీజన్‌లో రైతులు ఎంత విస్తీర్ణంలో ఏఏ పంటలు సాగు చేశారనే విషయమై డిజిటల్ సర్వే చేయనున్నారు. దీనికి సంబంధించి ఈ నెల గురువారం నుంచి సర్వే ఆరంభించారు.ప్రస్తుత వానాకాలం సీజనుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే సర్వేతోపాటు కేంద్ర ప్రభుత్వం కూడా డిజిటల్ క్రాప్ సర్వే చేయిస్తున్నది. డిజిటల్ క్రాప్ సర్వే చేయాలంటే తప్పనిసరిగా క్షేత్రస్థాయికి వెళ్లాల్సిందే. పొలాల వద్దకు వెళ్లి పంటలను రైతుతో కలిసి ఫొటోలు తీసి రైతు వివరాలు, సర్వే నంబర్, పట్టాదారు పాసు పుస్తకం నంబర్, సాగు చేస్తున్న పంట, విస్తీర్ణం వివరాలు నమోదు చేసి అప్‌లోడ్ చేయాలి. ఆ తర్వాత సర్వే వివరాలన్నింటినీ ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి. పంటల సాగు వివరాలు నమోదు చేయడం వల్ల రైతులకు ప్రభుత్వం అందించే వ్యవసాయ పథకాలు, పంట ఉత్పత్తుల విక్రయాల వివరాలతో పాటు, కేంద్రం అమలు చేసే రైతు పథకాలు దుర్వినియోగం కాకుండా అర్హులైన వారికి అందించే వీలుంటుంది. డిజిటల్ క్రాప్ సర్వేలో ఒక రైతు తాను పండించిన పంటల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. ఎంత విస్తీర్ణంలో సన్నరకం వరి పంట వేశారో, తద్వారా ఎంత దిగుబడి వస్తుందో, అంతకు మాత్రమే బోనస్ చెల్లిస్తారు. అలాగే పంటల సాగు విస్తీర్ణాన్ని బట్టి పంట ఉత్పత్తుల కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, విత్తనాలు, ఎరువులను సిద్ధం చేసుకునేందుకు దోహద పడనున్నది. అక్టోబర్ నెలాఖరు వరకు సర్వేను పూర్తి చేయనున్నారు.

# వర్ధమాన్ మహిళ కోఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్‌గా మహేందర్‌కుమార్‌జైన్ గోలేచా ఏకగ్రీవం



మహేందర్ కుమార్‌జైన్ గోలేచా

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** వర్ధమాన్ మహిళ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ ఛైర్మన్‌గా మహేందర్ కుమార్‌జైన్ గోలేచా నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లో జరిగిన బోర్డు సమావేశంలో ఆయననకు ఏకగ్రీవంగా ఎనుకున్నారు. 1987 నుంచి చార్టర్డ్ అకౌంటెట్‌లో ఉన్న అనుభవం ఉన్న ఆయన 2015 నుంచి బోర్డులో డైరెక్టర్‌గా సేవ లందించినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. అదేవిధంగా బోర్డు ఆఫ్ మేనేజ్ మెంట్ ఛైర్మన్‌గా కూడా పనిచేశారు.

## భారీ వర్షాలు, వరదల నష్టాలపై

# ప్రాథమిక నివేదికను సమర్పించండి

## వివిధ శాఖల కార్యదర్శులతో సిఎస్ రామకృష్ణారావు సిఎస్ టెలీకాన్ఫరెన్స్

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రాథమిక నివేదికను వెంటనే సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు సంబంధిత శాఖల కార్యదర్శులను ఆదేశించారు. రాష్ట్రంలో గత కొద్దీ రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలవలన జరిగిన నష్టాలపై వివిధ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో నేడు సాయంత్రం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, వికాస్ రాజ్, సబ్యసాచి ఘోష్, ముఖ్య కార్యదర్శులు రాహుల్ బొజ్జ, రఘునందన్ రావు, శ్రీధర్ , పోలీస్ శాఖ డిజిపి అడిషనల్ డిజి మహేష్ భగవత్ తదితర ఉన్నతాధికారులు ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రధానంగా నిర్మల్, కామారెడ్డి, మెదక్, సిరిసిల్ల జిల్లాలు అధికంగా నష్టాన్ని చవి చూశాయని, వీటితో పాటు ఇతర జిల్లాల్లో కూడా గణనీయమైన నష్టం వాటిల్లిందని అన్నారు.

ఈ నష్టాలకు సంబంధించి ప్రాథమిక నివేదికను వెంటనే సమర్పించాలన్నారు. ఈ ప్రాథమిక నివేదికలతో పాటు జరిగిన నష్టాలను తెలియచేసే ఫోటోలు,వీడియో క్లిప్పింగులు, పత్రిక క్లిప్పింగులు కూడా జతపర్చాలని సిఎస్ పేర్కొన్నారు. వివిధ శాఖల కార్యదర్శులు, సంబంధిత జిల్లా కలెక్టర్లు నష్టాలపై పంపిన ఈ ప్రాథమిక నివేదికలను సంకలనం చేయాలని విపత్తుల నిర్వహణ శాఖకు తెలిపారు. ఇప్పటికే పలు జిల్లాల్లో భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, చెరువులు, విద్యుత్ లైన్లను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలని రామకృష్ణారావు ఆదేశించారు. వర్షాలు మరికొన్ని రోజులు వచ్చే అవకాశం ఉన్నందున మరింత అప్రమత్తతతో ఉండాలని స్పష్టం చేశారు. దురదృష్టవశాత్తు మరణించిన వారి కుటుంబాలకు నిబంధనలను అనుసరించి ఎక్స్‌గ్రేషియాను అందచేయాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పూర్తి స్థాయిలో సమీక్షి ంచనున్నందున సంబంధిత శాఖలన్ని వివరాలతో, తీసుకున్న చర్యల నివేదికలతో సిద్ధంగా ఉండాలని కోరారు.

# భారీ వర్షాల వల్ల ప్రజారోగ్యానికి ఇబ్బందులు రాకుండా చర్యలు

## నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

## మంత్రి రాజనర్సింహ ఆదేశం

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజారో గ్యానికి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రభావిత జిల్లాల వైద్యాధికారులతో మంత్రి దామోదర్ రాజనర్సింహ గురువారం హైదరాబాద్‌లోని తన క్యాంపు కార్యాలయంలో టెలిఫోన్‌లో సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాలలో వర్షాలు అధికంగా కురుస్తున్న మెదక్, కామారెడ్డి, సంగారెడ్డి, సిరిసిల్లా, సిద్దిపేటలతో పాటు ఇతర జిల్లాలలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి అధికారులను అదేశించారు. లోతట్టు ప్రాంతాలలో నివసించే ప్రజలను సురక్షి త ప్రాంతాలకు తరలించేందుకు అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచాలన్నారు. స్నేక్ బైట్‌లు, సీజనల్ వ్యాధులు విస్తరించకుండా అవసరమైన మందులు అందుబాటులో ఉంచు కోవాలని మంత్రి అధికారులను అదేశించారు. వచ్చే రెండు, మూడు రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మంత్రి అదేశించారు. డాక్టర్లు, నర్సింగ్ స్టాఫ్, ఫార్మా సిస్టలు, అసుపత్రి సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని మంత్రి అదేశించారు. జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో జన జీవనం అస్తవ్యస్తంగా మారిన నేథ్యంలో ప్రజలకు తక్షణ వైద్య సాయం అందించటంపై వైద్య, ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు నిరంతరం జిల్లాల వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను అదేశించారు. లోతట్టు ప్రాంతాలు, వర్ష ప్రభావానికి గురైన ప్రాంతాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని, అంటు వ్యాధులు ప్రభలకుండా మెరుగైన పారిశుధ్య చర్యలు తీసుకోవటానికి పురపాలక, పంచాయితీరాజ్ శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని మంత్రి రాజనర్సింహ అధికారులను అదేశించారు. రెవిన్యూ, పోలీసు, మున్సిపల్, పంచాయితీ, డిజాస్టర్ మెనేజ్మెంట్ అధికారులతో సమన్వయం చేసుకొని అధిక వర్షా ప్రభావిత ప్రాంతాలలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని

## రాష్ట్రంలో భారీ వర్షాలపై

# అప్రమత్తంగా ఉండాలి

## పోలీసులు సహకరించాలి

## 2,000 మందిని రక్షించాం: డిజిపి జితేందర్



**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కురుస్తున్న భారీ కుండపోత వర్షాలపై పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉన్నట్లు డిజిపి జితేందర్ అన్నారు.వరదల సహయక చర్యలకై డయల్ 100కు ఫోన్ చేయాలన్నారు. సుమారు 10మంది మృతి చెందినట్లు భావిస్తున్నాం. అయితే ఇంకా పక్కా సమాచారం లేదు. ప్రజందరూ సురక్షితంగా ఉండాలని పేర్కొన్నారు. అయితే ఇండియన్ ఎయిర్‌ఫోర్స్, ఆర్మీసాయంతో ఇప్పటికి రెండు వేలమందిని కాపాడామని పేర్కొన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రెండు వేలమంది సిబ్బందితో ఎస్డిఆర్‌ఎఫ్ ఏర్పాటు చేసి రెస్క్యూ ఆపరేషన్ చేపట్టిన్నట్లు వివరించారు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి చర్యలు తీసుకుంటుందన్నారు. ఓవైపు గణేష్ ఉత్సవాలు ఉన్నప్పటికీ వరదలపై పోలీస్ శాఖ పోరాటం సాగిస్తుందని చెప్పారు. సహాయక చర్యలకై డిజిపి కార్యాలయంలో అత్యవసర బృందా లను సిద్ధంగా ఉన్నట్లు, ఎలాంటి విపత్తు వచ్చిన ఎదుర్కొంటాం. ఎక్కడ కూడా ప్రజల ప్రాణాలు పోకుండా రెస్క్యూ చేస్తున్నామని వెల్లడించారు. గత ఏడాది నుంచి ఎస్డీఆర్‌ఎఫ్ మంచి ఫలితాలు ఇచ్చిందని, అన్ని జిల్లాల ఎస్పీలకు ఆదేశాలిస్తూ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పర్యవేక్షి స్తున్నామని జితేందర్ తెలిపారు.

# వరద బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటాం

## జిల్లాకు రూ. కోటి వరద సహాయం

## మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 28 ప్రభాతవార్త :** వరద బాధితులను అన్ని విధాల ఆదుకుం టామని వరద సహాయక చర్యలపై ఇప్పటికే కోటి రూపాయలు మంజూరు చేశామని అత్యధిక నిధుల మంజూరుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, ప్రత్యేక అధికారి డాక్టర్ హరీష్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, ఇతర శాఖల జిల్లా అధికారులతో మెదక్ జిల్లా భారీ వర్షాలు వరదలు సహాయక చర్యలపై సమీక్షి ంచారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఒడిశాలో ఏర్పడిన ఉపరితల ద్రోని వలన మెదక్ జిల్లా వ్యాప్తంగా అధిక వర్షాలు కురుస్తున్నాయన్నారు. 40 యేళ్లలో మెదక్ జిల్లాలో ఇంత మేరకు అత్యధిక భారీ వర్షపాతం చూడలేదన్నారు.

పునరావాస కేంద్రాల్లో వరద బాధి తులకు జిల్లా యంత్రాంగం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. వరద నీరుచేరి బిల్డింగ్‌పైకి చేరుకున్న ప్రజలను హెలికాప్టర్ ద్వారా తరలించాలని మెదక్ నియోజకవర్గ శాసనసభ్యుడు మైనపల్లి రోహిత్‌రావు విజ్ఞప్తి చేసినప్పటికీ వాతావరణ ప్రతికూల ప్రభావంతో హెలికాప్టర్ వెళ్లలేని పరిస్థితి నెలకొందని చెప్పారు. విపత్తు నిర్వహణ బృందం సహా యక చర్యలు నిమగ్నమై వారిని పునరావస కేంద్రాలకు తరలిం చామన్నారు. అనంతరం ఇరిగేషన్ వ్యవసాయ శాఖ, పంచాయతీరాజ్, ఆర్ అండ్‌బి శాఖలవారీగా వరద నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రకృతి విపత్కర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి జిల్లా పాలన యంత్రాంగం అప్రమత్తంగా ఉంద న్నారు. మెదక్ జిల్లా భారీ వర్షాలు వరద ఉధృతిపై హవేలి ఘనపూర్ మండ లం జలదిగ్బంధంలో చిక్కుకుందని అత్యధికంగా 300 మిల్లీమీటర్లు మీటర్స్ వర్షపాతం నమో దయిందని తెలిపారు. రామాయం పేటలో వరద ఉధృతి వలన మిషన్ భగీరథ పైప్‌లైన్ ధ్వంసం కాగా వెంటనే పునరుద్ధరిం చామన్నారు. అనంతరం మంత్రి పునరావాస కేంద్రాలలో ప్రజల సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు, హెల్త్ క్యాంపును సందర్శించి ఎటు వంటి అనారోగ్య పరిస్థితి తలెత్తకుండా చికిత్సలు అందించా లన్నారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు



వరదప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్న మంత్రి వివేక్ వెంకటస్వామి

# సెప్టెంబరు 1న పెన్షన్ విద్రోహదినంగా నిరసన

## తెలంగాణ ఎంప్లాయీస్ జెఏసి

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** ఉద్యోగ, ఉపాధ్యాయ, గెజిటెడ్ అధికారులు, కార్మిక పెన్షనర్స్ అందరూ కలిసి సెప్టెంబరు 1న పెన్షన్ విద్రోహ దినం నిర్వహించాలని నిర్ణయించారు. సెప్టెంబరు 1న పాత పెన్షన్ సాధన సభను నిర్వహించాలని తెలంగాణ ఎంప్లాయీస్ జెఏసి నిర్ణయించింది.

గత 20 సంవత్సరాలుగా ఉద్యోగ వర్గాన్ని నాశనం చేస్తూ వారిని పారిశ్రామికవేత్తలకు పెట్టుబడిదారులుగా మార్చి ఉద్యోగుల భవిష్యత్తును దళారీ మార్కెట్‌కి తాకట్టు పెట్టిన సిపిఎస్,యుపిఎస్ స్కీములను అంతమొందించి, పాత పెన్షన్ పునరుద్ధరణపై ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయుటకు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడంలో భాగంగా 15 లక్షల ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, గెజిటెడ్ అధికారుల పెన్షనర్ల సంఘాల ఐక్య కార్యాచరణ సమితి నేతృత్వంలో సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా ప్రకటిస్తూ, 'పాత పెన్షన్ సాధన సభ' నిర్వహించనున్నారు. పాత పెన్షన్ సాధన కోసం నల్లబ్యాడ్జీలు ధరించి హైదరాబాదులోని ఆర్‌టిసి కళాభవనంలో సభను నిర్వహించనున్నారు.

# రాజ్యాంగ రక్షణ కోసమే ఉపరాష్ట్రపతి ఎన్నికలు

## జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ప్రజాస్వామ్య పరిరక్షకుడు

## సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** ఉపరాష్ట్రపతి ఎన్నికలు రాజ్యాంగ పరిరక్షకులకు, రాజ్యాంగ వ్యతి రేకులకు మధ్య జరుగుతున్న పోరు అని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి ప్రజాస్వామ్య పరిరక్షకుడని కొనియాడారు. ఢిల్లీలోని ఏపీ భవన్ వద్ద నారాయణ మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రతిపక్ష పార్టీల కూటమి నుంచి ఉపరాష్ట్ర పతి అభ్యర్థిగా ఎంపిక చేసిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి కింది స్థాయి నుండి సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా, అభ్యుదయ వాదిగా, రాజ్యాంగ ప్రజాస్వామ్య పరిరక్షకుడిగా పేరు గడించిన వ్యక్తి అని పేర్కొన్నారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరును ప్రతిపాదించిన వెంటనే ఎన్డీఏ కూటమిలో తీవ్రమైనటువంటి భయం, వణుకు నెలకొందన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా.. జస్టిస్ సుదర్శన్ రెడ్డిని మావోయిస్టు అంటూ వ్యాఖ్యానించడాన్ని నారాయణ తప్పు పట్టారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి పట్ల బిజెపిలోని భయాన్ని వ్యక్తం చేస్తున్నదని చెప్పారు. ఆపరేషన్ కగార్ పేరుతో సుదర్శన్ రెడ్డిని అంతమొందిస్తారా అంటూ అమిత్ షా వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. ఇప్పటిదాకా ఉపరాష్ట్ర పతిగా ఉన్న జగదీప్ ధనకర్ ఏమైపోయారో, అసలు ఉన్నారో లేరో కూడా అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

బిజెపికి వ్యతిరేకంగా ఉన్నందునే జగదీప్ ధన్కర్‌ను అర్థాంతరంగా ఆ పదవి నుండి వైదొలిగేలా చేశారని విమర్శించారు. ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికలు వచ్చిన నేపథ్యంలో విపక్ష పార్టీలన్నీ కలిసి జస్టిస్ సుదర్శన్ రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించామని, ఆయన అభ్యర్థిత్వానికి భారత కమ్యూనిస్టు పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని స్పష్టం చేశారు. సుదర్శన్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని ఇండియా కూటమికి దూరంగా ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ కూడా స్వాగతించిందన్నారు. రాజ్యాంగ రక్షణ కోసం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పనిచేసే ఆయన్ని గెలిపించుకోవడం చాలా అవసరమన్నారు. ఏపీలో అధికారంలో ఉన్న చంద్రబాబు నాయుడు ప్రతిపక్షనేత జగన్ ఈ విషయంలో ఆలోచించాలని, తెలుగువాడైన సుదర్శన రెడ్డికి మద్దతు ఇవ్వాలని కోరారు.

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలిపిన అభ్యర్థి అంటూ చేసిన వ్యాఖ్యలు సరికాదన్నారు. తెలుగువాడైన జస్టిస్ సుదర్శనరెడ్డికి తెలుగు రాష్ట్రాల్లోని అన్నీ పార్టీలు తమ రాజకీయాలను పక్కన పెట్టి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ ఎన్నికల్లో బిజెపిని ఓడించడం ద్వారానే దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవల్సిన అవసరం ఉందన్నారు.

# వినాయకసాగర్‌లోనే 6న గణేశ విగ్రహాల నిమజ్జనం

**హైదరాబాద్ (గోషామహల్), ఆగస్టు 28, ప్రభాతవార్త:** వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని బుధవార ం భాగ్యనగర్ గణేశఉత్సవ సమితి ఆధ్వ ర్యంలో సిద్ధియంబర్‌బజార్‌లోని బహెతిభవన్‌లో వినాయకపూజ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో హర్యానా మాజీ గవర్నర్ దత్తాత్రేయ, ఉత్సవ సమితి అధ్యక్షుడు జి.రాఘవరెడ్డి, ప్రధానకార్యదర్శి డాక్టర్ రవినూత శశిధర్, సలహాదారులు నర్సింగ్ పూరియా, మాజీ కార్పొరేటర్, ఉపాధ్యక్షులు మెట్టు వైకుంఠం, రామరాజు, కె.మహేందర్, గోవింద్‌రాఠి, శ్రీరామ్‌వ్యాస్, ఉత్సవ సమితి ప్రతినిధులతో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీగవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ హిందువులలో వస్తున్న ఐక్యత, ధర్మరక్షణ కోసం ఉపయోగపడాలని అందుకోసం ప్రతి హిందువు కంకణబద్ధులై పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రధానకార్యదర్శి డాక్టర్ రవి నూతల శశిధర్ మాట్లాడుతూ వచ్చే నెల 6న వినాయకసాగర్‌లోనే నిమజ్జన కొనసాగుతుందన్నారు. ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పూర్తి ఏర్పాట్లు చేయాలన్నారు. స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయాలన్నారు. విదేశీ వస్తువులను బహిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో 24 నియో జకవర్గాల గణేశ ఉత్సవ సమితి ప్రతినిధులు తదితరులు విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ పాల్గొన్నారు.



బస్తీబాటలో పాల్గొన్న తెలంగాణ సదరన్ డిస్కం సిఎండి ముషార్రఫ్ ఫరూఖీ

# విద్యుత్ సమస్యల పరిష్కారంతోపాటు ప్రమాదాల నివారణకు చర్యలు

## సదరన్ డిస్కం సిఎండి ముషారఫ్ ఫరూఖీ

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** తెలంగాణ సదరన్ డిస్కం సిఎండి ముషర్రఫ్ ఫరూకీ బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా వైట్‌ఫీల్డ్ సెక్షన్ పరిధి లోని రాజీవ్‌గాంధీనగర్ వడ్డేర బస్తీని సందర్శించారు. స్థానిక ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి విద్యుత్ సంబంధిత సమస్యలను ఆరాతీశారు. విద్యుత్ ప్రమాదాల నివారణకుగాను అనేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి వారికి మెరుగైన సౌకర్యాలను కల్పిస్తున్నట్లు సీఎండీ తెలిపారు. విద్యుత్ సమస్యల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యం వహించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. వర్షాకాలంలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అవాంతరాలు ఏర్పడకుండా పలు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆపరేషన్స్ నర్సింలు, సిఇ పాండ్యా నాయక్, ఎస్ఇ చంద్రశేఖర్, డిఇ శ్యాంకుమార్, ఎడిఇ కమలాకర్, ఏఈ కిషోర్ పాల్గొన్నారు.

# భారీ వర్షాలపై కేంద్రం ఆరా



## కాంగ్రెస్‌కు రాష్ట్రంలో దిక్కూ, మొక్కూ లేని పరిస్థితి

## అప్రమత్తంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చిన బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో దిక్కూ, మొక్కూ లేని పరిస్థితి కనిపిస్తుందని మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్ అన్నారు. గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో భారీ వర్షాలతో ఒకవైపున ప్రకృతి వైపరీత్యం కారణంగా కాలువలు పొంగిపోతున్నాయి, వాగులు నిండిపోతున్నాయి, చెరువులు పూర్తి స్థాయికి చేరుకున్నాయి. మరొకవైపు అనేక నగరాల్లో మోకాళ్ల లోతు నీళ్ల నిల్వ ఉండటం వల్ల సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు కార్యకర్తలను, ప్రజా ప్రతినిధులను అప్ర మత్తం చేశారు. సహాయక చర్యల్లో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు. ఎప్పటి కప్పుడు రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితులపై బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ రాష్ట్ర మంత్రులతో, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడితో చర్చలు జరిపారు. బిజెపి కార్యకర్తల యంత్రాంగాన్ని కూడా అప్రమత్తం చేసి సహాయక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. కాంగ్రెస్ అధిష్టానం హైదరాబాద్ - ఢిల్లీ మధ్య ముఖ్యమంత్రిని ఫుట్‌బాల్‌లా తిప్పుతుందన్నారు. ఇది కొత్త విషయం కాదు. గతంలో ఆంధ్రప్రదేశ్, ఇప్పుడు తెలంగాణ - రెండింటిలోనూ ముఖ్యమంత్రులను ఫుట్‌బాల్‌లా ఆడుకోవడం తరచుగా చూసిన సంగతే.ప్రస్తుతం ఈ ముఖ్యమంత్రి కూడా అదే పరిస్థితికిలోనై హైదరాబాద్ - ఢిల్లీకి చక్కర్లు కొడుతూ, రాజకీయంగా నలిగిపోతున్నారు. ఇది కాంగ్రెస్‌లోని అంతర్గత విభజనకు, రేవంత్ రెడ్డి పరిస్థితికి నిదర్శనం. కాంగ్రెస్ అధిష్టానం రేవంత్ రెడ్డిని బీహార్ ఎన్నికల్లో ఉపయోగించుకోవాలని, తెలంగాణ నుంచి బీహార్ ట్యాక్స్ వసూలు చేయాలని చూస్తుందన్నారు. ఆయనను ఒక పావులా తిప్పుతూ వ్యవహరిస్తున్నారు.ఒకవైపున ప్రకృతి వైపరీత్యం కారణంగా ఆస్తి, ప్రాణ నష్టాలు ఎదురవుతున్న సమయంలో కాంగ్రెస్ నేతలు మాత్రం ఓటు చోరీ గురించి కొత్తగా మాట్లాడుతున్నారు. కానీ అసలు ఓటు చోరీ ఎవరు చేస్తున్నారో ప్రజలకు బాగా తెలుసు.కొత్తగా పిసిసి అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన మహేష్ కుమార్ గౌడ్ ఎప్పుడూ ప్రత్యక్ష ఎన్నికల్లో గెలవలేని నాయకుడు. ఒకసారి కూడా ధైర్యంగా పోటీ చేయని ఆయనను కేవలం అధిష్ఠానం నిర్ణయంతో పదవిలోకి తీసుకురావడం జరిగిందన్నారు.

29-08pg10exHMNWJQEB 12 GNT_29-08pg10exHMNWJQEB.qxd 8/28/2025 11:31 PM Page 1



## బాక్సింగ్ టోర్నమెంట్‌లో.. మెరిసిన భారత్ బాక్సర్లు

# ధృవ్, ఉదయ్

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ యూత్ బాక్సింగ్ టోర్నమెంట్‌లో భారత జూనియర్ బాలురు తమ సత్తాను చాటారు. చైనాలోని జిన్జియాంగ్‌లో జరుగుతున్న 3వ "బెల్ట్ అండ్ రోడ్" ఇంటర్నేషనల్ యూత్ బాక్సింగ్ గాలా-అండర్



17/19/23 టోర్నమెంట్‌లో రెండో రోజు గురువారం జరిగిన నాలుగు బౌట్లలో భారత యువ బౌలర్లు క్లీన్ స్వీప్ చేయడం ఈ రోజు హైలైట్. ఉజ్బెకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ మరియు అజర్‌బైజాన్ నుండి వచ్చిన ప్రత్యర్థులను భారత యువ బౌలర్లు ఓడించారు. ధ్రువ్ ఖర్బ్ ఉజ్బెకిస్తాన్‌కు చెందిన యార్కింజోనోవ్ అబ్దుగానిపై 5:0 తేడాతో ఆధిపత్య విజయం సాధించాడు. ఉదయ్ సింగ్ కూడా అదే బాటలో నడిచాడు, ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన హబీబీ మొహమ్మద్ జాకిపై మరో క్లినికల్ 5:0 తేడాతో గెలుపొందాడు. అజర్‌బైజాన్‌కు చెందిన మెహతీవ్ తునార్‌పై నాకౌట్ విజయంతో ఉధమ్ సింగ్ రాఘవ్ అద్భుతమైన ప్రదర్శన ఇచ్చాడు. ఆశిష్ ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన సలాంగి ఫర్హాద్‌పై 5:0 తేడాతో ఆధిక్యం సంపాదించాడు. ఈ ఎడిషన్‌లో భారత్ 59 మంది సభ్యుల బృందాన్ని రంగంలోకి దించింది. ఇందులో 20 మంది బాలురు మరియు 20 మంది బాలికలు ఉన్నారు.

# ఆసియా కప్‌లో బ్యాట్స్‌మెన్ దండయాత్ర



## రికార్డులు బద్దలు కొట్టిన టీమ్స్

**న్యూఢిల్లీ:** టీ20 క్రికెట్‌లో పరుగుల వర్షం కురుస్తుండటం సర్వసాధారణం. ఏసియా కప్ టీ20 టోర్నీలోనూ బ్యాట్స్‌మెన్ తమ సత్తా చాటుతూ తమ టీమ్‌లకు భారీ స్కోర్‌లు అందిస్తున్నారు. ఏసియా కప్ టీ20 చరిత్రలో 2022లో నమోదైన టాప్5 భారీ స్కోర్లలో భారత్ రికార్డు సృష్టించింది. ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ సాధించిన స్కోరు ఏసియా కప్ టీ20 చరిత్రలో అత్యధిక స్కోరుగా నిలిచింది. కేవలం రెండు వికెట్లు కోల్పోయి 20 ఓవర్లలో 212 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ అద్భుతమైన సెంచరీ సాధించి భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ భారీ లక్ష్యం ముందు ఆఫ్ఘనిస్తాన్ జట్టు పూర్తిగా చేతులెత్తేసింది. అలాగే షార్జాలో పాకిస్తాన్ కూడా హాంకాంగ్‌పై భారీ స్కోరు సాధించింది. ఈ పోరులో పాకిస్తాన్ కేవలం 2 వికెట్లు నష్టపోయి 193 పరుగులు చేసింది. కెప్టెన్ బాబర్ ఆజమ్, మహ్మద్ రిజ్వాన్ భాగస్వామ్యంతో పాకిస్తాన్ 193 పరుగుల భారీ లక్ష్యం నిర్మించింది. ఈ స్కోరు హాంకాంగ్‌కు చాలా కష్టమైంది. పాకిస్తాన్ సునాయాసంగా గెలిచి తమ బలాన్ని నిరూపించుకుంది. ఇది పాకిస్తాన్ జట్టుకు ఏసియా కప్ టీ20 చరిత్రలో అత్యధిక స్కోరుగా నమోదైంది. ఇక భారత్, హాంకాంగ్ మధ్య 2022లో దుబాయ్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో అత్యధిక స్కోరు 192/2. ఆసియా కప్‌లో అత్యధిక స్కోరు చేసిన ఈ జాబితాలో భారత జట్టు మరోసారి చేరింది. 2022లో హాంకాంగ్‌పై భారత జట్టు మరోసారి అద్భుత ప్రదర్శన చేసింది. సూర్యకుమార్ యాదవ్, విరాట్ కోహ్లీ విధ్వంసకర బ్యాటింగ్‌తో భారత్ 20 ఓవర్లలో 192 పరుగులు చేసింది. ఇది ఏసియా కప్ టీ20 చరిత్రలో మూడవ అత్యధిక స్కోరుగా రికార్డయింది. ఇక అదే ఏడాది దుబాయ్ వేదికగా శ్రీలంక, బంగ్లాదేశ్ జరిగిన మ్యాచ్ చాలా ఉత్కంఠగా సాగింది. రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేసిన శ్రీలంక కేవలం 19.2 ఓవర్లలోనే 8 వికెట్లు కోల్పోయి 184 పరుగుల లక్ష్యాన్ని చేధించింది. శ్రీలంక బ్యాట్స్‌మెన్ ఓపికతో ఆడుతూనే దూకుడు ప్రదర్శించి ఈ విజయం సాధించారు. అత్యధిక స్కోరు సాధించిన జట్లలో టాప్ 5లో బంగ్లాదేశ్-శ్రీలంక ఉంది. అదే ఏడాది దుబాయ్ వేదికగా జరిగిన అదే మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ కూడా అద్భుతంగా ఆడింది. వారు 20 ఓవర్లలో 183 పరుగులు చేశారు. కానీ, శ్రీలంక చివరి ఓవర్లలో విజృంభించి లక్ష్యాన్ని ఛేదించింది. ఈ మ్యాచ్ ఏసియా కప్‌లో అత్యంత ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లలో ఒకటిగా నిలిచింది.

## ఉమెన్ ఛాంపియన్‌షిప్‌లో..

# టీమిండియా డబుల్ గోల్ఫ్

### 5-0తో భూటాన్ చిత్తు




**న్యూఢిల్లీ:** శాఫ్ అండర్17 మహిళల ఛాంపియన్‌షిప్-2025లో తమ నాలుగో మ్యాచ్‌లో టీమిండియా భూటాన్‌ను 5-0 తేడాతో ఓడించింది. థింపులోని చాంగ్లిమితాంగ్ స్టేడియంలో గురువారం ఆట ప్రారంభమయ్యే సమయానికి యంగ్ టైగ్రెస్సెస్ 3-0 ఆధిక్యంలో ఉంది. నాలుగు రోజుల వ్యవధిలో ఇరు జట్ల మధ్య ఇది రెండవ మ్యాచ్.

మొదటిది భారత్ 8-0 తేడాతో విజయం సాధించింది. గత ఆటలో హ్యాట్రిక్ సాధించిన అనుష్క కుమారి రెండుసార్లు గోల్స్ చేసి, ఐదవ గోల్స్‌కు సహాయం చేసింది. టోర్నమెంట్ లో ఇప్పటివరకు ఆమె వ్యక్తిగత గోల్స్ సంఖ్యను ఏడుకు చేర్చి గోల్డెన్ బూట్ రేసులో అగ్రస్థానంలో నిలిచింది. ఇతర గోల్స్‌ను శ్వేతా రాణి (24 నిముషం), జులన్ నోంగ్మైథెమ్ (77 నిముషం), నీరా చాను లాంగ్జామ్ (90+5 నిముషం) సాధించారు. ఈ అద్భుతమైన విజయంతో భారత్ ఆడిన నాలుగు మ్యాచ్‌లలో నాలుగింటిలోనూ విజయాలు సాధించింది, 22 గోల్స్ మాత్రమే వదులుకోకుండా గోల్స్ చేసింది.

దీంతో తొమ్మిది పాయింట్లతో రెండవ స్థానంలో ఉన్న బంగ్లాదేశ్ కంటే 12 పాయింట్లతో భారత్ ఇప్పుడు గ్రూప్‌లో అగ్రస్థానంలో ఉంది. నేపాల్ మూడు పాయింట్లతో రెండవ స్థానంలో ఉండగా, భూటాన్ ఇంకా ఒక్క పాయింట్ కూడా సాధించలేదు. మూడు మ్యాచ్‌ల్లో 13 గోల్స్ చేసిన తర్వాత భూటాన్ లోపాలను పూడ్చుకోవాలని తీవ్రంగా ప్రయత్నించింది. కానీ 16వ నిమిషంలో అనుష్క ఫ్రీకిక్‌తో తప్పును సరిదిద్దుకుంది. చివరికి 77వ నిమిషంలో నాల్గవ గోల్ వచ్చింది.

## ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్..

# అనిష్‌కు రజతం



**న్యూఢిల్లీ:** ఆసియా షూటింగ్ ఛాంపియన్ షిప్‌లో భారత్ జట్టు రజతం గెలుచు కుంది. కజకిస్తాన్‌లోని షిమ్‌కెంట్‌లో గురువారం జరిగిన 16వ ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో పురుషుల 25 మీటర్ల రాపిడ్ ఫైర్ పిస్టల్ ఈవెంట్‌లో అనిష్ భన్వాలా రజతంతో సరిపెట్టుకున్నాడు. ఫైనల్‌లో ఎక్కువ భాగం ఫీల్డ్‌ను నడిపించి ఆరుగురు ఫైనలిస్టులలో అగ్రస్థానంలో నిలిచి 35 హిట్‌లతో రజతం గెలుచుకున్నాడు. ఫైనల్‌లో మరో భారతీయుడు ఆదర్శ్ సింగ్, కొరియాకు చెందిన సియోయాంగ్ యూన్‌పై షూట్‌ఆఫ్ తర్వాత 15 హిట్‌లు సాధించి మొత్తం మీద ఐదవ స్థానంలో నిలిచాడు. చైనాకు చెందిన లియాన్‌బోఫాన్ సు (36 హిట్స్) స్వర్ణం గెలుచుకోగా, కొరియాకు చెందిన జేక్యూన్ లీ (23 హిట్స్) కాంస్యంతో సరిపెట్టుకున్నాడు. 2023లో అనిష్ ఇదే ఈవెంట్‌లో కాంస్య పతకం గెలుచుకున్నాడు. ఫైనల్స్ సగం దశలో, అనిష్ 18 హిట్‌లతో అగ్రస్థానంలో ఉండగా, ఆదర్శ్ సింగ్ 13 హిట్‌లతో నాల్గవ స్థానంలో ఉన్నాడు. ఆదర్శ్ సింగ్ (585), అనిష్ (583), నీరజ్ కుమార్ (570)లతో కూడిన భారత త్రయం 1738 పాయింట్లతో జట్టు విభాగంలో రజతం గెలుచుకుంది. కొరియా 1748 పాయింట్లతో స్వర్ణం గెలుచుకోగా, చైనా 1733 పాయింట్లతో కాంస్యం గెలుచుకుంది.

## షియోమికి యాపిల్ శాంసంగ్ నోటీసులు!

**శాన్‌ఫ్రాన్సిస్కో, ఆగస్టు 28:** చైనా స్మార్ట్‌ఫోన్ల తయారీ సంస్థ షియోమీకి టెక్ దిగ్గజాలైన యాపిల్, శాంసంగ్ గట్టి షాక్ ఇచ్చాయి. తమ ప్రీమియం ఫోన్లను లక్ష్యంగా చేసుకుని, వాటిని పోలుస్తూ షియోమీ ప్రకటనలపై ఈ రెండు కంపెనీలు వేర్వేరుగా లీగల్ నోటీసులు జారీ చేశాయి. తమ బ్రాండ్ ప్రతిష్ఠకు నష్టం కలిగించేలా ఉన్న ఈ చర్యలు వెంటనే నిలిపి వేయాలని ఆ నోటీసుల్లో స్పష్టం చేశాయి. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ నెలల్లో షియోమీ తన ఫ్లాగ్‌షిప్ మోడల్ షియోమీ 15 అల్ట్రాను ప్రమోట్ చేస్తూ కొన్ని వాణిజ్య ప్రకటనలు చేసింది. ముఖ్యంగా ఏప్రిల్ ఫూల్స్ డే రోజున వార్తాపత్రికల్లో పూర్తి పేజీ యాడ్స్ ఇచ్చి, యాపిల్ ఐఫోన్ 16 ప్రో మాక్స్ కెమెరా తమ ఫోన్ ముందు సరిపోదంటూ ఎగతాళి చేసింది. అంతకుముందు మార్చిలో జరిగిన ఇండియా లాంచ్‌లో కూడా ఐఫోన్ కెమెరాను "క్యూట్" అంటూ వ్యాఖ్యానించింది. శాంసంగ్ ప్రీమియం ఫోన్లను ఉద్దేశించి కూడా ఇలాంటి ప్రచారమే చేసింది. ఈ తరహా ప్రకటనలు వ్యాపార పోటీ పరిధిని దాటి, తమ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేలా ఉన్నాయని యాపిల్, శాంసంగ్ ఆరోపిస్తున్నాయి. పోటీదారుల పేర్లను నేరుగా ప్రస్తావిస్తూ, వారి ఉత్పత్తులను కించపరిచేలా ప్రచారం చేయడాన్ని 'యాంబుష్ మార్కెటింగ్' అంటారు. ఈ విధానంపైనే ఆ రెండు కంపెనీలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. "సాధారణంగా స్పెసిఫికేషన్లను పోల్చుకోవచ్చు. కానీ, ప్రత్యర్థి కంపెనీ పేరును నేరుగా వాడకూడదు. దానికి బదులుగా పోటీదారుల ఫోన్లు అని చెప్పాలి" అని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న ఒక వ్యక్తి తెలిపారు. భారత స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లో బడ్జెట్ బ్రాండ్‌గా పేరున్న షియోమీ, ఇటీవలి కాలంలో ప్రీమియం సెగ్మెంట్‌లో పట్టు సాధించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఐడీసీ నివేదిక ప్రకారం, 2025 రెండో త్రైమాసికంలో భారత మార్కెట్లో శాంసంగ్ 14.5 వాటాతో అగ్రస్థానంలో ఉండగా, షియోమీ 9.6, యాపిల్ 7.5%తో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఈనేపథ్యంలో ప్రీమియం మార్కెట్లో తన వాటాను పెంచుకోవడానికే షియోమీ ఈ దూకుడు ప్రచార వ్యూహాన్ని ఎంచుకున్నట్లు తెలుస్తోంది.







## జన్‌ధన్ డిపాజిట్లు రూ.2.68 లక్షలకోట్లు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రధాన మంత్రి జన్‌ధన్ యోజన (పీఎంజేడీవై) సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. గత 11 ఏళ్లలో ఈ పథకం కింద దేశవ్యాప్తంగా 56 కోట్లకు పైగా బ్యాంకు ఖాతాలు తెరిచినట్లు, వాటిలో జమ అయిన మొత్తం డిపాజిట్లు రూ.2.68 లక్షల కోట్లకు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ పథకం ద్వారా తెరిచిన ఖాతాల్లో 67 శాతానికి పైగా గ్రామీణ, పాక్షిక పట్టణ ప్రాంతాల్లోనే ఉండటం విశేషం. అంతేకాకుండా మొత్తం ఖాతాదారుల్లో 56 శాతం మహిళలే ఉండటం ఈ పథకం విజయానికి నిదర్శనంగా నిలుస్తోంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన ప్రయోజనాలను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడానికి (డీబీటీ), రుణ సౌకర్యాలు, సామాజిక భద్రత కల్పించడానికి జన్‌ధన్ యోజన ఒక ప్రధాన మాధ్యమంగా మారిందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పథకం కింద ఇప్పటివరకు 38 కోట్ల రూపే కార్డులను జారీ చేశారని, ఇవి దేశంలో డిజిటల్ లావాదేవీల పెరుగుదలకు కీలక పాత్ర పోషించాయని ప్రభుత్వం పేర్కొంది. 201718 ఆర్థిక సంవత్సరంలో పీఓఎస్, ఈకామర్స్ ద్వారా 67 కోట్ల రూపే కార్డు లావాదేవీలు జరగగా, 2024-25 నాటికి ఆ సంఖ్య 93.85 కోట్లకు పెరిగినట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ప్రతి కుటుంబానికి బ్యాంకు ఖాతా, ప్రతి వయోజనుడికి బీమా, పింఛను సౌకర్యం ఉండాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికతకు అనుగుణంగా దేశవ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. జన్‌ధన్ పథకం పరిధిని మరింత విస్తరించేందుకు సెప్టెంబర్ 30 వరకు ఈకార్యక్రమాలు కొనసాగుతాయని ఆయన వివరించారు. దేశంలోని 2.7 లక్షల గ్రామ పంచాయతీల్లో కనీసం ఒక క్యాంపు అయినా ఏర్పాటు చేస్తాం. అర్హులైన వారు జన్‌ధన్ ఖాతాలు తెరవడం, జన్ సురక్ష పథకాల్లో చేరడం, కేవైసీ అప్‌డేట్ చేసుకోవడం వంటివి ఈ క్యాంపుల్లో పూర్తి చేయవచ్చని మంత్రి తెలిపారు. ఇప్పటికే బ్యాంకు ఖాతాల విషయంలో దాదాపు సంతృప్త స్థాయికి చేరుకున్నామని, బీమా, పింఛను కవరేజీ కూడా నిరంతరం పెరుగుతోందని ఆయన అన్నారు. గడచిన 11 ఏళ్లలో జన్‌ధన్ ఖాతాల సంఖ్య మూడు రెట్లు పెరగగా, డిపాజిట్లు సుమారు 12 రెట్లు పెరగడం గమనార్హం.

## ట్యారిఫ్ అమలుతో మళ్లీ నష్టాల్లోకి సూచీలు!




**ముంబయి, ఆగస్టు 28:** భారత ఉత్పత్తులపై 50 శాతం సుంకాలు అమల్లోకి రావడంతో మంగళవారం భారీ నష్టాలను చవిచూసిన దేశీయ సూచీలు గురువారం కూడా అదే తరహాలో పయనించాయి. వరుసగా రెండో రోజూ కూడా నష్టాలను మూటగట్టుకున్నాయి. విదేశీ సంస్థాగత మదుపర్లు కూడా అమ్మకాలకు దిగుతుండడం మదుపర్లను మరింత కలవరపెడుతోంది. మంగళవారం విదేశీ మదుపర్లు 6, 516 కోట్లు విలువైన షేర్లను విక్రయించారు. గత మూడుసెషన్లలోకూడా ఇన్వెస్టర్లు అమ్మకాలకే మొగ్గుచూపించారు. ఆ ప్రభావంతో గురువారంకూడా సెన్సెక్స్, నిఫ్టీ భారీ నష్టాలను చవిచూశాయి మంగళవారం ముగింపు 80,786 పాయింట్లతో పోల్చుకుంటే గురువారం ఉదయం దాదాపు ఫ్లాట్‌గా మొదలైన సెన్సెక్స్ రోజంతా నష్టాల్లోనే కదలాడింది. మధ్యాహ్నం తర్వాత ఆ నష్టాలు మరింత పెరిగాయి. గురువారం సెన్సెక్స్ 80, 013-80,775 శ్రేణి మధ్యలో కదలాడింది. చివరకు సెన్సెక్స్ 705 పాయింట్ల నష్టంతో 80, 080 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 211 పాయింట్ల నష్టంతో 24, 500 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లో కల్యాణ్ జువెల్లర్స్, యూనో మిండా, జిందాల్ స్టెయిన్‌లెస్, టైటాన్ కంపెనీ, పెట్రోనాట్ ఎల్‌ఎన్‌జీ షేర్లు లాభాలను ఆర్జించాయి. అదానీ టోటల్ గ్యాస్, ఆదిత్య బిర్లా ఫ్యాషన్స్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్స్, పూనావాలా ఫిన్‌కార్ప్, సీఈఎస్‌సీ షేర్లు నష్టాల బాటలో నడిచాయి.

# 50% ట్యారిఫ్‌లు భారత్‌కు మేలుకొలుపు!

### ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్‌రాజన్



**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్, అమెరికా ప్రభుత్వం భారత్‌పై విధించిన 50 శాతం టారిఫ్‌లపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ చర్య భారత్‌కు ఒక మేల్కొలుపు లాంటిదని, ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయనడానికి ఇదే నిదర్శనమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పరిణామం మన కళ్లు తెరిపించాలి. మనం ఏ ఒక్క దేశంపై అతిగా ఆధారపడకూడదు. తూర్పు దేశాలు, ఐరోపా, ఆఫ్రికా వైపు కూడా దృష్టి సారించాలి. అమెరికాతో వాణిజ్యం కొనసాగిస్తూనే, మన యువతకు ఉద్యోగాలు కల్పించడానికి అవసరమైన 8 నుండి 8.5 శాతం వృద్ధిని సాధించేందుకు సంస్కరణలను వేగవంతం చేయాలని రఘురామ్ రాజన్ సూచించారు. ఇతర ఆసియా దేశాలతో పోలిస్తే భారత్ ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటోందని ఆయన వివరించారు. ఇతర ఆసియా దేశాలకు చాలా తక్కువ బేస్ టారిఫ్‌లు ఉండగా, భారత్‌కు మాత్రం 25 శాతం బేస్ టారిఫ్ నిర్ణయించారు. ఇది మనకు నష్టదాయకమైన అంశం. దీనిని బట్టే ఇరు దేశాల మధ్య సంబంధాలు ఎంతగా క్షీణించాయో అర్థం చేసుకోవచ్చని రాజన్ పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆలోచనా విధానాన్ని విశ్లేషిస్తూ, వాణిజ్య లోటు ఉంటే, ఇతర దేశాలు అమెరికాను మోసం చేస్తున్నాయని ఆయన భావిస్తారు. తక్కువ ధరలకు వస్తువులు పంపడం వల్ల అమెరికా వినియోగదారులకు మేలు జరుగుతుందనే విషయాన్ని ఆయన పరిగణనలోకి తీసుకోరని అన్నారు. టారిఫ్‌ల విషయంలో ట్రంప్ ప్రభుత్వం ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌ను ప్రత్యేకంగా లక్ష్యంగా చేసుకుందని ఇందులో ఎలాంటి సందేహం లేదని ఆయన స్పష్టం చేశారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న చైనా, యూరప్ దేశాలపై ఎలాంటి చర్యలు తీసుకోని అమెరికా, కేవలం భారత్‌ను లక్ష్యంగా చేసుకోవడంపై రాజన్ ప్రశ్నలు లేవనెత్తారు. రష్యా నుంచి ముడి చమురు కొనుగోళ్లను కొనసాగించడం వల్ల ఎవరికి లాభం, ఎవరికి నష్టం అనేది మనం ఆలోచించుకోవాలి. రిఫైనరీలు లాభాలు గడిస్తున్నా, ఎగుమతిదారులు మాత్రం ఈ టారిఫ్‌లతో తీవ్రంగా దెబ్బతింటున్నారు. ప్రయోజనం కంటే నష్టమే ఎక్కువగా ఉంటే, ఈ కొనుగోళ్లపై పునరాలోచించాలని ఆయన సూచించారు. ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల్లో ఏ ఒక్క దేశంపైనా అతిగా ఆధారపడటం ప్రమాదకరమని రాజన్ హితవు పలికారు. అమెరికా, చైనా, జపాన్ లేదా యూరప్.. ఇలా అన్ని దేశాలతోనూ సమానంగా వాణిజ్య సంబంధాలు నెరపడం ద్వారా మన ఆర్థిక వ్యవస్థను కాపాడుకోవాలని తెలిపారు. రష్యా నుంచి చమురు కొనడం ద్వారా భారత్ యుద్ధానికి ఆజ్యం పోస్తోందంటూ వైట్‌హౌస్ సలహాదారు పీటర్ నవర్రో చేసిన ఆరోపణలను కూడా ఆయన తోసిపుచ్చారు. ఈ టారిఫ్‌ల వల్ల దేశంలోని చిన్న ఎగుమతిదారుల జీవితాలు అతలాకుతలమవుతాయని రాజన్ హెచ్చరించారు. ముఖ్యంగా రొయ్యల రైతులు, టెక్స్‌టైల్ పరిశ్రమపై దీని ప్రభావం తీవ్రంగా ఉంటుందన్నారు. దీనివల్ల కేవలం మన ఎగుమతిదారులే కాకుండా, 50 శాతం అధిక ధరలు చెల్లించాల్సి రావడంతో అమెరికన్ వినియోగదారులు కూడా నష్టపోతారని విశ్లేషించారు. వాణిజ్య లోటును దోపిడీగా భావించడం, విదేశీ విధానంలో కక్ష సాధింపులకు పాల్పడటం వంటి కారణాలతోనే అమెరికా ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటోందని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే, అమెరికా ఒత్తిళ్లకు తలొగ్గేది లేదని, దేశ ప్రజల ప్రయోజనాల కోసం రష్యా నుంచి చమురు కొనుగోళ్లు కొనసాగిస్తామని భారత ప్రభుత్వం ఇప్పటికే స్పష్టం చేసింది. తమ విషయంలో కఠినంగా వ్యవహరిస్తూ, ఇతర దేశాల విషయంలో ఉదాసీనంగా ఉండటాన్ని వివక్షగా పేర్కొంది.




# పింఛన్‌దార్ల కోసం మరింత మెరుగైన సేవలు

### ఇపిఎఫ్‌ఒ 3.0 వెర్షన్‌ను అప్‌గ్రేడ్ చేసిన ఇపిఎఫ్‌ఒ

**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** పెన్షనర్లు తమ పింఛన్ ఖాతాలను మరింత సులువు గాయాక్సెస్‌చేసుకునేందుకు పిఎఫ్ విభాగం మార్పులుచేస్తోంది. కొత్తగా ఇపిఎఫ్‌ఒ 3.0ను తీసుకువస్తోంది.దీనిని మరికొన్ని రోజుల్లో విడుదల చేయనున్నారు. ముందుగా ఇపిఎఫ్‌ఒ 2.0 వర్షన్ వస్తుంది. దానికి మోడర్న్ టచ్ ఇస్తూ, మరింత వేగవంతంగా, పారదర్శకంగా సేవలు అందించేందుకు టెక్నాలజీ అప్‌గ్రేడ్ చేస్తున్నారు. ఈ ఏడాదిలోనే ఇది కూడా రానుంది. ఇన్ఫోసిస్, విప్రో, టిసిఎస్ లాంటి ప్రముఖ ఐటీ సంస్థలు దీన్ని అభివృద్ధి చేస్తున్నాయి. కొత్త పిఎఫ్ 3.0లో సులువుగా విత్‌డ్రా చేసుకునే సౌకర్యం లభిస్తుంది. ఇపిఎఫ్‌ఒ 3.0తో మీరు మీ పిఎఫ్ డబ్బు పేమెంట్ గేట్‌వే ద్వారా కూడా విత్‌డ్రా చేసుకోవచ్చు. అందుకోసం మీరు యుఎఎన్ (యూనివర్సల్ అకౌంట్ నెంబర్) యాక్టివేట్ చేసుకొని, మీ ఆధార్, బ్యాంక్ ఖాతాతో లింక్ చేసుకుని ఉండాలి. ఆ తర్వాత మీ కార్డుతో యుపిఐకి వెళ్లి, అవసరమైన మేరకు డబ్బు తీసుకోవచ్చు. ఇది ప్రత్యేకంగా అత్యవసర సమయాల్లో చాలా ఉపయోగపడుతుంది.ఇపిఎఫ్‌ఒ 3.0ద్వారా కూడా విత్‌డ్రా చేసుకోవచ్చు. డిజిటల్ యుగానికి తగ్గట్లు యుపిఐ పేమెంట్ గేట్‌వే ద్వారా కూడా పిఎఫ్ మనీ తీసుకోవచ్చు. ఇకపై మీ ఫోన్‌పే, గూగుల్‌పే,పేటిఎం లాంటి యాప్స్ ద్వారా కూడా మీ పిఎఫ్‌ను యాక్సెస్ చేసుకోవచ్చు. దీంతోపాటు మీ పేరు, డేట్ ఆఫ్ బర్త్ మార్చుకోవాలని చూసినా, బ్యాంక్ డీటెయిల్స్ అప్‌డేట్ చేసుకోవాలన్నా ఈజీ అవుతుంది. ఇకపై ఇలాంటి మార్పులకోసం పింఛను ఆఫీసుకు వెళ్లాల్సిన పని లేదు. ఇపిఎఫ్‌ఒ3.0తో వెరిఫై చేసి ఆన్లైన్లోనే మార్చుకోవచ్చు. ఒక వ్యక్తి మృతి చెందినప్పుడు, కుటుంబ సభ్యులు ఆర్థికంగా ఇబ్బంది పడతారు. కానీ, కొత్త పిఎఫ్ 3.0లో ఈ క్లెయిమ్స్ ప్రాసెస్ విధానాన్ని చాలా ఈజీగా మార్చారు. మైనర్ల కోసం గార్డియన్‌షిప్ సర్టిఫికెట్ అవసరం లేదు. అవసరమైన డాక్యుమెంట్స్ మాత్రమే ఉంటే చాలు. క్లెయిమ్ త్వరగా సెటిల్ అయిపోతుంది. ఇది వారి కుటుంబాలకు ఆర్థికంగా ఉపయోగపడుతుంది. ఇపిఎఫ్‌ఒ 3.0లో కొత్తగా డిజైన్ చేసిన మొబైల్ ఫ్రెండ్లీ ప్లాట్‌ఫామ్ ఉంటుంది. మీరు ఎప్పుడైనా మీ పిఎఫ్ స్టేటస్, కాంట్రిబ్యూషన్స్, క్లెయిమ్స్ ట్రాక్ చేసుకోవచ్చు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14